APTEL 2009/31957

# నీలగిరి వార్త

మన కోసం మన వార్త తెలుగు దినపత్రిక
neelagirivartha@gmail.com

ఆంధ్రప్రదేశ్ & తెలంగాణ | శుక్రవారం | 19 డిసెంబర్ 2025 | సంపుటి : 17 | సంచిక : 103 | పేజీలు : 12 | వెల : 5/-



**తెలంగాణ సర్కార్‌కు భారీ ఊరట**

2లో..



**హీరా గ్రూప్‌నకు భారీ జరిమానా**

- 5కోట్ల జరిమానా విధించిన హైకోర్టు
- కోర్టును తప్పుదోవ పట్టించారని ఫైన్

2లో..

# పార్లమెంట్‌లో రామాయణం!



- జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం స్థానంలో వీబీ జీ రామ్ జీ' బిల్లుకు లోక్‌సభ ఆమోదం
- లోక్‌సభలో ప్రతులు చించి నిరసన తెలిపిన విపక్షం
- వెల్‌లోకి దూసుకెళ్లి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన
- మహాత్ముడి పేరు మార్పు దుర్మార్గమని విమర్శలు
- గాంధీ ఆశయాలను ముందుకు తీసుకు వెలుతున్నమన్న శివరాజ్‌సింగ్

**న్యూఢిల్లీ- నీలగిరివార్త:** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం స్థానంలో 'వీబీ జీ రామ్ జీ' పేరుతో తీసుకువచ్చిన బిల్లుకు లోక్‌సభ ఆమోదం తెలిపింది. ప్రతిపక్ష ఎంపీల ఆందోళనలు, నిరసనల మధ్య ఈ బిల్లును ఆమోదించారు. అయితే, బిల్లును స్టాండింగ్ కమిటీకి పంపించాలని డిమాండ్ చేస్తూ ప్రతిపక్ష సభ్యులు వెల్‌లోకి దూసుకొచ్చి నిరసన వ్యక్తం చేశారు. విపక్ష సభ్యుల నిరసనలపై స్పందించిన స్పీకర్.. ఓం బిర్లా బిల్లుపై సుదీర్ఘంగా చర్చించారని చెప్పారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం'ఎంజీనరేగాను రద్దు చేసి దాని స్థానంలో కొత్త చట్టం తీసుకొచ్చేందుకు ఉద్దేశించిన 'వికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ ఆజీవికా మిషన్–గ్రామీణ్' (వీబీ జీ రామ్ జీ) బిల్లుకు లోక్‌సభ ఆమోదం తెలిపింది. ఈ బిల్లుపై చర్చ సందర్భంగా విపక్షాలు పెద్దఎత్తున నిరసన వ్యక్తంచేశాయి. వారి ఆందోళన నడుమ స్పీకర్ ఓటింగ్ నిర్వహించగా.. బిల్లు కు ఆమోదం లభించింది. ఈ సమయంలో విపక్ష ఎంపీలు

మిగతా 2వ పేజీలో..



**మహాత్ముడిని అవమానించారు**

- రాష్ట్రాలపై భారం మోపేలా బిల్లు: ప్రియాంక

మహాత్మాగాంధీని అవమానించేందుకే కొత్తగా జి రామ్ జీ బిల్లును తీసుకుని వచ్చారని కాంగ్రెస్ ఎంపి ప్రియాంక గాంధీ ఆరోపించారు.

2లో..



**కాంగ్రెస్ పార్టీ..**

# లంగ మాటలు.. దొంగ చేతలు!



- భువనగిరి కోటపై గులాబీ జెండా ఎగరాలి
- సర్పంచ్ ఎన్నిక లఫలితాలతో వెయ్యి ఏనుగుల బలం
- ఇదే స్ఫూర్తితో ముందుకు సాగితే మనదే విజయం
- యాదాద్రి జిల్లాలో గెలిచిన సర్పంచ్‌ల అభినందనలో కెటిఆర్

**యాదాద్రి భువనగరి- నీలగిరివార్త:** జిల్లా పరిషత్ ఎన్నికలకు సిద్ధం కావాలని బీఆర్ఎస్ పార్టీ శ్రేణులకు ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ పార్టీకి పూర్వ వైభవం ప్రారంభమైందని, భవిష్యత్తులో సాధించబోయే అఖండ విజయాలకు యాదాద్రి భువనగిరి జిల్లా గడ్డ పునాది వేసిందని కేటీఆర్ స్పష్టం చేశారు. యాదాద్రి భువనగిరి జిల్లా బీఆర్ఎస్ కార్యాలయంలో నూతనంగా ఎన్నికైన సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యులతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ కార్యకర్తల్లో నూతనోత్సాహాన్ని నింపారు. తులం బంగారం ఇస్తామని, పింఛన్లు పెంచుతామని లంగ మాటలు చెప్పి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని, ఇప్పుడు రైతుబంధు రాక రైతులు అల్లాడుతున్నారని పేర్కొన్నారు. తినే ప్లేట్‌లో మన్ను పోసుకున్నామని, పాలిచ్చే బర్రెను వదిలి తన్నే దున్నపోతును తెచ్చుకున్నామని ప్రజలు బాధపడుతున్నారని వ్యాఖ్యానించారు. వచ్చే జిల్లా పరిషత్ ఎన్నికల్లో బీఆర్ఎస్ సత్తా చాటాలని, భువనగిరి కోటపై గులాబీ జెండా ఎగరాలని పిలుపునిచ్చారు. పెద్దలు చెప్పినట్లు ఎక్కడైతే అధికారం పోగొట్టుకున్నామో, అక్కడే వెతుక్కోవాలని, ఈరోజు సర్పంచ్ ఎన్నికల ఫలితాలు ఆ ఉత్సాహాన్ని ఇస్తున్నాయని కేటీఆర్ పేర్కొన్నారు. రెండేళ్ల కిందట అసెంబ్లీ ఎన్నికల్లో కొద్దిపాటి ఓట్ల తేడాతో నిరాశ ఎదురైనా, నేడు భువనగిరిలో 56 మంది, ఆలేరులో 74 మంది, మునుగోడులో 15 మంది, తుంగతుర్తిలో 9 మంది, నకిరేకల్‌లో 7 మంది.. ఇలా జిల్లావ్యాప్తంగా

మిగతా 2వ పేజీలో..

**ప్రధాని మోడీకి**

# మరో అరుదైన గౌరవం

**ఆర్డర్ ఆఫ్ ఒమన్' పురస్కారం ప్రదానం**



**న్యూఢిల్లీ- నీలగిరివార్త:** భారత ప్రధాని నరేంద్ర మోదీకి అంతర్జాతీయ స్థాయిలో మరో అరుదైన గౌరవం దక్కింది. బుధవారం ఇథియోపియా అత్యున్నత పురస్కారాన్ని అందుకున్న ప్రధాని మోదీ.. మరుసటి రోజే మరో అరుదైన ఘనతను దక్కించుకున్నారు. ఒమన్ దేశం కూడా తన అత్యున్నత పౌర పురస్కారంతో ప్రధాని మోదీని గౌరవించడం విశేషం.మోదీ తన మూడు దేశాల పర్యటనలో భాగంగా చివరిగా ఒమన్‌లో పర్యటిస్తున్నారు.ఈ సందర్భంగా ఇరు దేశాల మధ్య పలు ఒప్పందాలు ఖరారయ్యాయి. భారత్, ఒమన్ దేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలను బలోపేతం చేయడంలో చేసిన కృషికి గుర్తింపుగా ఒమన్ సుల్తాన్ హైతం బిన్ తారిక్.. మోదీకి 'ఆర్డర్ ఆఫ్ ఒమన్' పురస్కారాన్ని ప్రదానం

మిగతా 2వ పేజీలో..



2లో..

**గ్రూప్-3 ఫలితాలు విడుదల**

**పంచాయితీ ఫలితాలు**

# మా పాలనకు గీటురాయి

- రెండేళ్ల మా పాలన పట్ల ప్రజల్లో సానుకూలత
- కంటోన్మెంట్, జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో సైతం ఆదరించారు
- వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో ఇవే ఫలితాలు రిపీట్ అవుతాయి
- బిఆర్ఎస్, బిజెపి కూటమికి 3-శాతం కూడా సీట్లు దక్కలేదు
- ఇప్పటికైనా బిఆర్ఎస్ బుద్దిగా మసలుకోవాలి
- మీడియా సమావేశంలో సిఎం రేవంత్ రెడ్డి



**హైదరాబాద్- నీలగిరివార్త :** మూడు దశల్లో జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ అద్భుతమైన ఫలితాలను సాధించిందని.. 2029 అసెంబ్లీ ఎన్నికల్లోనూ ఇవే ఫలితాలు పునరావృత మవుతాయని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. మా రెండేళ్ల పాలనకు ప్రజలు ఇచ్చిన తీర్పు ఈ ఫలితాలని ఆయన అభివర్ణించారు. కంటోన్మెంట్, జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో సైతం కాంగ్రెస్ పార్టీని ప్రజలు ఆశీర్వదించారని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. పార్టీ విజయం కోసం కష్టపడిన కాంగ్రెస్ కార్యకర్తలందరి కీ ధన్యవాదాలు తెలిపారు. జూబ్లీహిల్స్‌లోని ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు సీతక్క, ఉత్తమ్ కుమార్ రెడ్డిచ దామోదర్ రాజనర్సింహలతో కలిసి సీఎం మాట్లాడారు. మూడు విడతల్లో జరిగిన పంచాయతీ

మిగతా 2వ పేజీలో..

**రెండుసార్లు రైతుభరోసాకు**

# కాంగ్రెస్ ఎగనామం

- సిఎం రేవంత్ రెడ్డి నిర్వాకం
- రైతుల సంక్షేమంపై నిర్లక్ష్యం
- మాజీ మంత్రి హరీష్‌రావు విమర్శలు



**మెదక్-నీలగిరివార్త :** రేవంత్ రెడ్డి వచ్చాక రెండు సార్లు రైతు భరోసా ఎగ్గొట్టారని మాజీ మంత్రి హరీష్‌రావు అన్నారు. వ్యవసాయానికి కరెంట్, నీళ్లు అవసరం అయితే కాంగ్రెస్ మాత్రం యాప్‌లు, మ్యాప్‌లు కావాలి అంటుందన్నారు. తాజాగా మెదక్‌లో ఆయన మాట్లాడారు. రేవంత్ రెడ్డి వచ్చాక బస్ ఛార్జీలు రెండేళ్లలో రెండింతలు పెరిగాయి.. కాంగ్రెస్, బీజేపీ పార్టీలు రైతు వ్యతిరేక ప్రభుత్వాలని ఆరోపించారు. రైతులకు యూరియా సరిపడ రెండు ప్రభుత్వాలు ఇవ్వట్లేదు.. కాంగ్రెస్ చేసే తుగ్లక్ పనులతో కౌలు రైతులు, రైతుల మధ్య పంచాయితీ జరుగుతుందని విమర్శించారు. ఎరువుల కోసం యాప్ తెచ్చి రైతులను కాంగ్రెస్ పార్టీ మోసం చేస్తుంది.. సింగూరు ప్రాజెక్టుపై ఆధారపడ్డ రైతులకు క్లారిటీ ఇవ్వాలన్నారు. ఒక వేళ నీళ్లు ఇవ్వకుంటే ప్రకటన విడుదల చేసి నష్ట పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పాలనలో రైతులకు అడుగడుగునా

మిగతా 2వ పేజీలో..

# స్థానిక ఎన్నికల్లో బలపడ్డాం

**బిజెపి అధ్యక్షుడు రామచంద్రరావు**



**యాదాద్రిభువనగిరి - నీలగిరివార్త :** స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజా ప్రతినిధులుగా ఎన్నికైన బీజేపీ సర్పంచ్, ఉపసర్పంచ్‌లకు జరిగిన సన్మాన కార్యక్రమంలో ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు పాల్గొన్నారు. దీనిలో భాగంగా ఆయన మాట్లాడుతూ యాదాద్రి భువనగిరి జిల్లాలో 4 సర్పంచులు 20 మంది ఉప సర్పంచ్లు 1000 వార్డులు గెలిచాం.రాష్ట్రంలో 900 సర్పంచులు 1200 ఉపసర్పంచ్లు 10,000 మంది వార్డులను గెలిచాం. గతంలో 162 సర్పంచ్ స్థానాలను ఉండేది.గ్రామీణ ప్రాంతాలలో కూడా బీజేపీ బలం పెరుగుతుంది. కాంగ్రెస్ పార్టీ అధికార బలంతో, అవినీతి, అరాచకంతో గెలిచింది. గత బీఆర్ఎస్ ప్రభుత్వం బీజేపీ పథకాల పేరు మార్చి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టింది. బీఆర్ఎస్ పార్టీ పని అయిపోయింది వారి అవినీతి గురించి వారి కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రజాపాలనలో మినిస్టర్ పీఏలు తుపాకులు పెట్టి బెదిరిస్తున్నారు, రాజ్యాంగం మీద

మిగతా 2వ పేజీలో..



**నేడు నగరానికి సీఈసీ రాక**

2లో..



**ఫోన్ ట్యాపింగ్‌పై మరో సిట్**

2లో..

# 22ఎ భూ వివాదాల పరిష్కారానికి ప్రాధాన్యత

- కావాలనే కొందరు భూ వివాదాలు సృష్టించే యత్నం
- విశాఖ, అనకాపల్లి తదితర జిల్లాల్లో భూ కబ్జాలపై చర్యలు
- భూ వ్యవహారాల్లో రాజకీయ నేతల జోక్యం సహించం
- కలెక్టర్ల సదస్సుల్లో సిఎం చంద్రబాబు స్పష్టమైన ఆదేశాలు



**అమరావతి- నీలగిరివార్త :** 22ఎ భూముల వివాదాల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులకు సీఎం చంద్రబాబు సూచించారు.వచ్చే కలెక్టర్ల భేటీలో 22ఎ భూముల వివాదాల పరిష్కారంపై తొలి ఎజెండాగా చేపడతామని ఆయన తెలిపారు.ఇదే సమయంలో రెవెన్యూ శాఖపై సీఎం చంద్రబాబు సీరియస్ అయ్యారు. కొందరు ప్రొఫెషనల్స్ కావాలనే భూవివాదాలు సృష్టించే యత్నం చేస్తున్నారని సీఎం ఆగ్రహం వ్యక్తం చేశారు. అలాంటి వారిపై అవసరమైతే పీడీ యాక్ట్ పెట్టి కఠినంగా వ్యవహరించండని అధికారులకు సీఎం చంద్రబాబు సూచించారు. అలానే రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్లు నేరుగా

మిగతా 2వ పేజీలో..

నీలగిరి వార్త

శుక్రవారం
13- 12- 2025

# నేడు నగరానికి సీఈసీ రాక



**హైదరాబాద్- నీలగిరివార్త :** భారత ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ శుక్రవారం హైదరా బాద్‌కు చేరుకోనున్నారు. శుక్రవారం మధ్యాహ్నం 12 గంటల సమయంలో హైదరాబాద్ విమానాశ్రయానికి వస్తారు. ఆ తర్వాత.. సాయంత్రం ప్రసిద్ధ ఆధ్యాత్మిక కేంద్రమైన శ్రీశైలానికి బయలుదేరి వెళతారు. శనివారం ఉదయం శ్రీ మల్లికార్జున స్వామి ఆలయంలోమహా హారతి కార్యక్రమంలో పాల్గొని, స్వామివారిని దర్శించుకోనున్నారు. ఈ సందర్శనలో హైదరాబాద్‌లోని చారిత్రక ప్రదేశాలైన గోల్కొండ కోట, చార్మినార్, సాలార్ జంగ్ మ్యూజియం వంటి వాటినీ సందర్శించే అవకాశం ఉంది. అనంతరం.. డిసెంబర్ 21న హైదరాబాద్‌లోని రవీంద్రభారతి ఆడిటోరియంలో తెలంగాణకు చెందిన బూత్ లెవల్ ఆఫీసర్ల తో జ్ఞానేష్ కుమార్ సమావేశమై.. ఎన్నికల ప్రక్రియపై మార్గదర్శకాలు, దిశానిర్దేశం చేయనున్నారు. ఈ సమావేశం ఎన్నికల విధానాలను మరింత బలోపేతం చేయడంలో కీలకపాత్ర పోషించే అవకాశముందని తెలుస్తోంది. సీఈసీ జ్ఞానేష్ కుమార్ సందర్శన రాష్ట్ర ఎన్నికల యంత్రాంగానికి మరింత ఊతమివ్వనుందని అధికారులు భావిస్తున్నారు. అదేరోజు రాత్రి తిరిగి ఢిల్లీ వెళతారు.

# ఫోన్ ట్యాపింగ్ దర్యాప్తునకు మరో సిట్

**నగర పోలీస్ కమిషనర్ సజ్జనార్ నాయకత్వం**



**హైదరాబాద్- నీలగిరివార్త :** ఫోన్ ట్యాపింగ్ కేసు దర్యాప్తులో మరో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఇప్పటికే ఈ కేసులో సిట్ విచారణ చేస్తుండగా, హైదరాబాద్ సీపీ సజ్జనార్ ఆధ్వర్యంలో సీనియర్ ఐపీఎస్ అధికారులతో మరో సిట్‌ను ఏర్పాటు చేస్తూ తెలంగాణ డీజీపీ శివధర్‌రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. సిట్‌లో రామగుండం కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ, సిద్దిపేట కమిషనర్ ఎస్.ఎం.విజయ్ కుమార్, మాదాపూర్ డీసీపీ రితురాజ్, మహేశ్వరం డీసీపీ నారాయణ్‌రెడ్డి, గ్రేహౌండ్స్ గ్రూప్ కమాండర్ రవీందర్‌రెడ్డి, రాజేంద్రనగర్ అదనపు డీసీపీ కేఎస్ రావు, జూబ్లీహిల్స్ ఏసీపీ వెంకటగిరి, టీజీ న్యాబ్ డీఎస్పీ శ్రీధర్, హైదరాబాద్ మెట్రోలో పనిచేస్తున్న నాగేందర్ సభ్యులుగా ఉన్నారు. వీరు ఏంచేస్తారన్నది విధి విధానాలు రాలవాల్సి ఉంది.

# మహాత్ముడిని అవమానించారు

**రాష్ట్రాలపై భారం మోపేలా బిల్లు: ప్రియాంక**



**న్యూఢిల్లీ- నీలగిరివార్త :** మహాత్మాగాంధీని అవమానించేందుకే కొత్తగా జి రామ్ జీ బిల్లును తీసుకుని వచ్చారని కాంగ్రెస్ ఎంపి ప్రియాంక గాంధీ ఆరోపించారు. సభ వాయిదా పడిన తరువాత పార్లమెంట్ వెలుపల ప్రియాంక గాంధీ వాద్రా మీడియాతో మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం తీసుకు వచ్చిన జీ రామ్‌జీ బిల్లును ప్రతిపక్షాలు తీవ్రంగా వ్యతిరేకించాయన్నారు. 'బిల్లు లోని వివరాలను చదివిన ఎవరికైనా గ్రామీణ ఉపాధి హామీ పథకం ఎలా పూర్తి కాబోతోందో అర్థమవుతుంది. ఈ బిల్లు వలన రాష్ట్రాలపై మరింత ఆర్థిక భారం పడనుంది. రాష్ట్రాలు ఆర్థికంగా ఇబ్బంది పడే అవకాశం ఉంది. నరేగా పథకం పేదలకు అండగా ఉండేది. కానీ, ఇప్పుడు కేంద్ర ప్రభుత్వం తీసుకు వచ్చిన బిల్లు పేదలకు పూర్తి వ్యతిరేకంగా ఉంది.' అంటూ కేంద్ర ప్రభుత్వం తీరుపై ప్రియాంక తీవ్ర విమర్శలు చేశారు.

# హీరా గ్రూప్‌నకు భారీ జరిమానా

**5కోట్ల జరిమానా విధించిన హైకోర్టు**

**హైదరాబాద్- నీలగిరివార్త :** నౌహీరా షేక్‌కు చెందిన హీరా గ్రూప్ నకు హైకోర్టు భారీ జరిమానా విధించింది. రూ.5 కోట్ల జరిమానా విధించిన న్యాయమూర్తి జస్టిస్ నగేశ్ భీమపాక... ఆ మొత్తాన్ని 8 వారాల్లో పీఎం సహాయ నిధికి జమ చేయాలని హీరా గ్రూప్‌ను ఆదే శించారు. కోర్టును తప్పుదోవ పట్టించేలా పిటిషన్ దాఖలు చేశారని ఆగ్రహం వ్యక్తం చేసిన న్యాయమూర్తి.. భారీ జరిమానా విధిస్తూ ఉత్తర్వు లు జారీ చేశారు. పేదల నుంచి పెట్టుబడి పేరుతో డబ్బులు వసూలు చేసి తిరిగి చెల్లించలేదని హీరా గ్రూప్‌తో పాటు.. నౌహీరా షేక్ పైనా ఈడీ అధికారులు పీఎంఎల్‌ఏ కింద కేసు నమోదు చేశారు. దర్యాప్తులో భాగంగా ఈడీ అధికారులు హీరా గ్రూప్‌నకు చెందిన 59 ఆస్తులను అటాచ్ చేశారు. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు ఈ ఆస్తులను వేలం వేసేందుకు ఈడీ అధికారులు వెబ్ సైట్‌లో వివరాలు ఉంచారు. ఈనెల 26న వేలం వేయనున్నట్లు పేర్కొన్నారు. ఈడీ అధికారులు సరిగా వేలం నిర్వహించడం లేదని, ఆస్తుల విలువ తక్కువగా చూపించారని నౌహీరా షేక్ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ వేలాన్ని రద్దు చేయాలని కోరారు. అప్పటివరకు వేలం వేయకుండా మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వాలని కోరారు.ఇరువైపులా వాదనలు విన్న జస్టిస్ నగేశ్ భీమపాక.. పిటిషనర్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. తప్పుడు పిటిషన్లు వేసి కోర్టు సమయ వృథా చేస్తున్నారన్న న్యాయమూర్తి.. ఈ మేరకు హీరాగ్రూప్‌నకు రూ.5కోట్ల జరిమానా విధిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.




# గ్రూప్-3 ఫలితాలు విడుదల

**హైదరాబాద్- నీలగిరివార్త :** తెలంగాణ గ్రూప్-3 అభ్యర్థుల ఫలి తాలు గురువారం విడుదలయ్యాయి. సెలక్షన్ లిస్ట్‌ను తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ విడుదల చేసింది. గ్రూప్-3కి 1,370 మంది అభ్య ర్థులు ఎంపికయ్యారు. గతేడాది నవంబర్ 17, 18 తేదీల్లో జరిగిన గ్రూప్-3 పరీక్ష జరిగింది. జూనియర్ అసిస్టెంట్, ఎల్‌డి స్టెనో, టైపిస్ట్, జూనియర్ స్టెనోగ్రాఫర్ తదితర పోస్టులను భర్తీ చేసేందుకు నిర్వహిం చిన పరీక్షకు సుమారు 2.5 లక్షల మంది హాజరయ్యారు. గ్రూప్ 3 పోస్టులకు ఎంపికైన అభ్యర్థుల హాల్ టికెట్ నంబర్లు అధికారిక వెబ్‌సైట్ లో అందుబాటులో ఉంచింది. కోర్టులో ఉన్న పెండింగ్ కేసుల తుది తీర్పుకు లోబడి ఈ ఫలితాల ఎంపిక ఉంటుందని టీజీపీఎస్సీ స్పష్టం చేసింది. ఒక్క ఖాళీని ప్రస్తుతం విత్‌హెల్డ్‌లో ఉంచింది కమిషన్. తప్పుడు వివరాలు సమర్పించినట్లు తేలితే ఎంపికను రద్దు చేస్తామని కమిషన్ హెచ్చరించింది.

# తెలంగాణ సర్కార్‌కు భారీ ఊరట

- 102 ఎకరాల భూమి అటవీశాఖదే అని తేల్చిన సుప్రీం
- స్వాధీనం చేసుకుని నోటిఫై చేయాలని సిఎస్‌కు ఆదేశం



**న్యూఢిల్లీ- నీలగిరివార్త :** సుప్రీంకోర్టులో తెలంగాణ ప్రభుత్వానికి భారీ ఊరట లభించింది. రూ.15 వేల కోట్ల విలువైన భూములపై సుప్రీంకోర్టు తీర్పు వెలువరించింది. వనస్థలిపురం దగ్గర ఉన్న 102 ఎకరాల భూమి తెలంగాణ రాష్ట్ర పరిధిలోని అటవీ శాఖదేనని సుప్రీం కోర్టు స్పష్టం చేసింది. దాదాపు 20 ఏళ్లుగా ఈ భూమిపై వివాదం కొనసాగుతోంది. హైదరాబాద్ వనస్థలిపురం సమీపంలోని సాహెబ్‌నగర్ వద్ద ఉన్న 102 ఎకరాల భూమి తెలంగాణ అటవీశాఖదేనని తేల్చింది. ఈ భూమిపై యాజమాన్య హక్కులు కోరుతూ నిజాం, సాలార్ జంగ్, మీరాలం వారసులమంటూ పలువురు న్యాయస్థానంలో పిటిషన్లు దాఖలు చేశారు. గతంలో పిటిషన్లు వేసిన 260 మందికి అనుకూలంగా హైకోర్టు తీర్పు ఇచ్చింది. హైకోర్టు తీర్పుపై రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టులో అప్పీలు చేసింది. సుదీర్ఘ విచారణ అనంతరం జస్టిస్ పంకజ్ మిత్తల్, జస్టిస్ ఎస్‌వీఎన్ భట్టిల ధర్మాసనం.. ఇది పూర్తిగా అటవీ భూమి అని రాష్ట్ర ప్రభుత్వానికి పూర్తి హక్కులు కల్పిస్తూ తీర్పు ఇచ్చింది. తీర్పు వెలువడిన 8 వారాల్లో రిజర్వ్ ఫారెస్ట్‌గా నోటిఫై చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని సుప్రీంకోర్టు ఆదేశించింది. నోటిఫికేషన్ ప్రతిని సుప్రీంకోర్టు రిజిస్ట్రీకి పంపాలని ధర్మాసనం ఆదేశించింది.సుదీర్ఘ విచారణ తర్వాత ద్విసభ్య ధర్మాసనం తాజాగా తీర్పు వెలువరించింది. అది పూర్తిగా అటవీ భూమి అని.. దానిపై రాష్ట్ర ప్రభుత్వానికి పూర్తి హక్కులు ఉన్నాయని తేల్చి చెప్పింది. భూమిపై రాష్ట్ర ప్రభుత్వానికి హక్కులు కల్పిస్తూ సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చింది. తీర్పు వెలువడిన 8 వారాల్లో ఆ 102 ఎకరాలను రిజర్వ్ ఫారెస్ట్‌గా నోట్గి÷ చేయాలని సీఎస్‌కు ఆదేశాలు జారీ చేసింది. నోటిఫికేషన్ కాపీని సుప్రీంకోర్టు రిజిస్ట్రీకి పంపాలని ధర్మాసనం సూచించింది. దీంతో 2 దశాబ్దాలుగా కొనసాగుతున్న భూ వివాదం ఓ కొలిక్కి వచ్చింది.

# లంగ మాటలు.. దొంగ చేతలు!

మొదటిపేజీ తరువాయి..



మొత్తం 161 మంది సర్పంచులను గెలిపించుకోవడం సామాన్య విషయం కాదని ఆయన కొనియాడారు. ఈ విజయం రాష్ట్రవ్యాప్తంగా పార్టీ శ్రేణులకు వెయ్యి ఏనుగుల బలాన్ని ఇచ్చిందని, లక్ష్మీ నరసింహస్వామి ఆశీస్సులతో గులాబీ జెండా మళ్లీ రెపరెపలాడుతుందని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత రాజకీయం అత్యంత గలీజుగా మారిందని కేటీఆర్ మండిపడ్డారు. ఉమ్మడి నల్గొండ జిల్లాలో బీఆర్‌ఎస్ కార్యకర్తలపై జరుగుతున్న దాడులను ఆయన తీవ్రంగా ఖండించారు. నూతన్‌కల్ మండలంలో మల్లయ్య యాదవ్‌ను కిరాతకంగా చంపడం, నల్గొండలో అభ్యర్థిపై దాడి చేసి అమానవీయంగా మూత్రం తాగించి అవమానించడం వంటి ఘటనలు కాంగ్రెస్ నాయకుల వికృత మనస్తత్వానికి నిదర్శనమని ధ్వజమెత్తారు. పదేళ్ల పాలనలో కేసీఆర్ ఎప్పుడూ ఇలాంటి చిల్లర రాజకీయాలకు తావివ్వలేదని గుర్తు చేశారు. అధికారులు కూడా అధికార పక్షానికి కొమ్ముకాస్తూ, గెలిచిన బీఆర్‌ఎస్ అభ్యర్థులను దొంగతనంగా ఓడించే ప్రయత్నం చేస్తున్నారని, 150కిపైగా గ్రామాల్లో జరుగుతున్న ఈ అన్యాయంపై కోర్టుల ద్వారా న్యాయపోరాటం చేస్తామని హెచ్చరించారు. పార్టీ మారిన 10 మంది ఎమ్మెల్యేలపై కేటీఆర్ నిప్పులు చెరిగారు. అభివృద్ధి కోసమే కాంగ్రెస్‌లోకి వెళ్లామని సిగ్గు లేకుండా మైకుల్లో చెబుతున్న కడియం శ్రీహరి వంటి నాయకులు, అసెంబ్లీలో ఏ పార్టీలో ఉన్నారో చెప్పుకోలేని హీనస్థితిలో ఉన్నారని ఎద్దేవా చేశారు. 70 ఏళ్ల వయసులో సంపాదించుకున్న గౌరవాన్ని రేవంత్ రెడ్డి సంకలో చేరి నాశనం చేసుకున్నారని, గబ్బిలాలు సూరు పట్టుకుని వేలాడినట్లు వీరి పరిస్థితి తయారైందని ఘాటుగా విమర్శించారు. స్పీకర్ కూడా ముఖ్యమంత్రి చెప్పినట్లు ఆడుతూ, ఫిరాయింపులు కనపడనట్లు నటిస్తున్నారని దుయ్యబట్టారు. రేవంత్ రెడ్డి మూడు ఫీట్లు ఉన్నా ముప్పై ఫీట్ల డైలాగులు కొడతారని, కానీ క్షేత్రస్థాయిలో ప్రజలు మోసపోయామని గ్రహిస్తున్నారని కేటీఆర్ అన్నారు. సర్పంచులు, ఎంపీటీసీలు సమన్వయంతో పనిచేయాలని, పార్టీ బీ-ఫామ్ మీద జరిగే ఈ ఎన్నికల్లో కారు గుర్తుకు తిరుగులేని విజయం అందించాలని కోరారు. ఇందిరమ్మ ఇళ్లు, పింఛన్లు ఎవరి అత్త సొమ్ము కాదని, అవి రాజ్యాంగబద్ధంగా ప్రజలకు అందాల్సిన హక్కులని, ఏ ఎమ్మెల్యే వాటిని ఆపలేడని భరోసా ఇచ్చారు. గత పదేళ్లలో కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ, ముఖ్యంగా ఉమ్మడి నల్గొండ జిల్లా సాధించిన అభివృద్ధిని కేటీఆర్ వివరించారు.

# పార్లమెంట్‌లో రామాయణం!

మొదటిపేజీ తరువాయి..

వెల్‌లోకి వచ్చి నిరసన చేపట్టాయి. కొందరు ప్రతిపక్ష నేతలు 'వీబీ జీ రామ్ జీ' బిల్లు ప్రతులను చించి విసిరేశారు. ఈ గందరగోళం నేపథ్యంలో లోక్‌సభ శుక్రవారానికి వాయిదా పడింది.అంతకుముందు బిల్లు తీరుపట్ల మరింత ఆగ్రహానికి గురైన విపక్ష సభ్యులు.. బిల్లు ప్రతులను చించి పడేశారు. వీరి ఆందోళనల మధ్యే బిల్లు ఆమోదం పొందినట్లు స్పీకర్ ప్రకటించారు. ఇక లోక్‌సభలో బిల్లు ఆమోదం పొందిన నేపథ్యంలో.. ఈ బిల్లును రాజ్యసభలో ప్రవేశపెట్టనున్నారు. కాంగ్రెస్ పార్టీ ఎంపీ ప్రియాంక గాంధీ వాద్రా, డీఎంకే నాయకులు టీఆర్ బాలు, సమాజ్‌వాదీ పార్టీ నాయకులు ధర్మేంద్ర యాదవ్ సహా పలువురు విపక్ష పార్టీల సభ్యులు.. జీ రామ్‌జీ బిల్లును తీవ్రంగా వ్యతిరేకించారు. బిల్లుకు వ్యతిరేకంగా సభలో ఆందోళన చేపట్టారు. ఈ పథకానికి మహాత్మాగాంధీ పేరును తొలగించడం అంటే జాతిపితను అవమానించడమేనని, కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన ఈ బిల్లుతో రాష్ట్రాలపై మరింత భారం పడుతుందని ఆరోపించారు. మరోవైపు జీ రామ్‌జీ బిల్లును కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ సమర్థించారు. బిల్లుపై లోక్‌సభలో మాట్లాడిన శివరాజ్ సింగ్.. కాంగ్రెస్ ప్రభుత్వం అనేక పథకాలకు నెహ్రూ పేరును పెట్టిందని గుర్తుచేశారు. ఇప్పుడు ఎన్డీయే ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తోందని విమర్శించారు. ప్రభుత్వానికి పేర్లు మార్చాలనే దురుద్దేశం ఉందంటూ ప్రియాంక గాంధీ చేసిన వ్యాఖ్యలను సైతం ఆయన ఖండించారు. పేర్లు మార్చాలనే ఉద్దేశం కేవలం ప్రతిపక్ష పార్టీలకు మాత్రమే ఉందన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని తమ ప్రభుత్వం కేవలం పనిపై మాత్రమే దృష్టి పెడుతోందని చెప్పుకొచ్చారు. అందరితో చర్చించిన తర్వాతే కొత్త చట్టాన్ని తీసుకువచ్చామని కేంద్రమంత్రి ఉద్ఘాటించారు. కేంద్రమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ కామెంట్స్‌పై ప్రతిపక్ష సభ్యులు మరింత ఆగ్రహం వ్యక్తం చేశారు. పలువురు ఎంపీలు సభ వెల్‌లోకి ప్రవేశించి.. బిల్లుకు వ్యతిరేకంగా నిరసన తెలిపారు. బిల్లు ప్రతులను చించేశారు. ఈ సందర్భంగా స్పీకర్ ఓం ప్రకాశ్ బిర్లా మాట్లాడుతూ.. 'కాగితాలను చించివేయడానికి ప్రజలు మిమ్మల్ని ఇక్కడికి పంపలేదు. దేశం మిమ్మల్ని చూస్తోంది.' అని విపక్ష సభ్యులను హెచ్చరించారు. అంతకుముందు బిల్లుపై చర్చ సందర్భంగా విపక్షాల ఆరోపణలకు కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ బదులిచ్చారు. మహాత్మాగాంధీ సిద్ధాంతాలకు అనుగుణంగానే మోదీ ప్రభుత్వం పలు సంక్షేమ కార్యక్రమాలు చేపడుతోందన్నారు. బాపూ సిద్ధాంతాలను కాంగ్రెస్ సర్కారు చంపేసింది. కానీ, ఎన్డీయే ప్రభుత్వం పేదల సంక్షేమం కోసం పనిచేస్తోంది. పీఎం ఆవాస్ యోజన, ఉజ్వల యోజన, స్వచ్ఛభారత్ మిషన్, ఆయుష్మాన్ భారత్ వంటి పథకాలతో గాంధీజీ కలలను మేం సాకారం చేస్తున్నాం అని తెలిపారు. ఈ సందర్భంగా గత కాంగ్రెస్ పాలనపై ఆయన విరుచుకుపడ్డారు. తొలుత ఉపాధి హామీ పథకానికిఎన్‌ఆర్‌జీఏ అనే పేరు ఉండేది. ఆ తర్వాత 2009లో లోక్‌సభ ఎన్నికల సమయంలో ఓటర్లను ఆకర్షించేందుకు నాటి కాంగ్రెస్ ప్రభుత్వం ఈ పథకానికి మహాత్మాగాంధీ పేరు చేర్చింది. అంతేకాదు.. వారి హయాంలో ఈ పథకం అమలులో అనేక లోటుపాట్లు చోటుచేసుకున్నాయి. కూలీలపై ఎక్కువ ఖర్చు చేసి.. మెటీరియల్ కొనుగోలుకు తక్కువ వెచ్చించారని చౌహాన్ మండిపడ్డారు. పేరు మార్పుపై కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ విమర్శలను ప్రస్తావిస్తూ.. గతంలోనే అనేక పథకాలకు కాంగ్రెస్ గాంధీ-నెహ్రూ పేర్లు పెట్టిన విషయాన్ని గుర్తుచేశారు. పల్లె ప్రాంత నిరుపేదలకు ఉపాధి కల్పించడం ద్వారా వారి జీవన ప్రమాణాలను మెరుగుపరచడం, గ్రామీణ ప్రాంతాల్లో సుస్థిర ఆస్తుల కల్పన, వనరుల ఉత్పాదకత, అభివృద్ధి లక్ష్యాలుగా దాదాపు రెండు దశాబ్దాల కిందట 'ఎన్‌ఆర్‌ఈజీఏ' చట్టాన్ని 2005లో అప్పటి యూపీఏ ప్రభుత్వం తీసుకొచ్చింది. తర్వాత 2009లో మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టంగా పేరు మార్చారు. అనంతరం సభను వాయిదా వేశారు.

# ..మా పాలనకు గీటురాయి

మొదటిపేజీ తరువాయి..

ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అద్భుత ఫలితాలు సాధించిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదించిన ప్రజలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ గెలుపునకు కష్టపడిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు శుభాకాంక్షలు చెప్పారు. ఈ పంచాయతీ ఎన్నికలను విజయవంతంగా నిర్వహించిన అధికారులకు సీఎం రేవంత్ రెడ్డి అభినందనలు తెలియజేశారు. 12,702 పంచాయతీలకు గాను 7,527 పంచాయతీల్లో కాంగ్రెస్ పార్టీ గెలిచిందన్నారు. 808 కాంగ్రెస్ రెబల్స్ నెగ్గారని వివరించారు. 66 శాతం ఫలితాలను కాంగ్రెస్ సాధించిందని తెలిపారు. 3,511 కాంగ్రెస్ , 710 బీజేపీ మొత్తంగా 33 శాతం గెలిచాయని పేర్కొన్నారు. 94 అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో ఎన్నికలు జరిగాయని.. 87 నియోజక వర్గాల పరిధిలో కాంగ్రెస్ మెజారిటీ సాధించిందని స్పష్టం చేశారు. పంచాయతీ ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయన్నారు. తమ ప్రభుత్వంపై ప్రజలు సంపూర్ణ విశ్వాసం కనబరిచారని ధీమా వ్యక్తం చేశారు. స్థానిక ఎన్నికల్లో బీఆర్‌ఎస్, బీజేపీ కూటమిగా పోటీ చేశాయని ఆరోపించారు. బిఆర్‌ఎస్, బీజేపీ కూటమికి 33శాతం విజయాలు మాత్రమే దక్కాయన్నారు. బీఆర్‌ఎస్‌కు 3,511 సర్పంచ్ స్థానాలు, బీజేపీ 710 చోట్ల గెలిచాయని చెప్పారు. బీఆర్‌ఎస్, బీజేపీ కూటమికి 4,221 స్థానాలు మాత్రమే దక్కాయని సీఎం రేవంత్ తెలిపారు. ఇటీవల ప్రజాపాలన రెండేళ్ల సంబురాలు నిర్వహించుకున్నామని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. రాష్ట్రంలోని 12వేలకు పైగా గ్రామపంచాయతీల్లో ఎన్నికలు ప్రశాంతంగా, ప్రజాస్వామ్య బద్ధంగా జరిగాయి. ఎన్నికలు సజావుగా నిర్వహించిన అధికారులకు అభినందనలు తెలిపారు. దాదాపు 146 గ్రామ పంచాయతీలు (ఒక శాతం) సీపీఐ, సీపీఎం, ఇతరులు గెల్చుకున్నారు. ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లయిన తర్వాత జరిగిన ఎన్నికల్లోనూ ప్రజలు కాంగ్రెస్‌ను ఆదరించారు. పంచాయతీ ఎన్నికల ఫలితాలు మా రెండేళ్ల పాలనపై తీర్పుగా భావిస్తున్నాం అని సిఎం అన్నారు. ఎంత ఎదిగినా ఒదిగి ఉండాలనే పెద్దల సూచనను పాటిస్తాం. కానీ, ప్రతిపక్షంలో ఉన్న వారికి ఇంకా అహంకారం తగ్గలేదు. ఇప్పటికైనా ప్రజా తీర్పును గౌరవించి.. ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలకు సహకరించాలని రేవంత్ రెడ్డి అన్నారు. పేదలకు మేం అందిస్తున్న సంక్షేమ పథకాలే మా విజయానికి కారణం. ఈ ఫలితాలను చూసి భారత రాష్ట్ర సమతి నేతలు అద్భుతం అంటున్నారు. సంతోషం.. మీరు కోరుకున్నట్టే ఈ అద్భుతం 2029లో కూడా జరుగుతుంది. 2/3 మెజార్టీతో 2029లో కాంగ్రెస్ తిరిగి అధికారంలోకి వస్తుంది. 1/3తో భారత రాష్ట్ర సమితి ఉంటే.. 2/3 మెజార్టీతో కాంగ్రెస్ ఉంటుంది. ఈ తీర్పు 2029లో కూడా పునరావృతం కాబోతోందని సీఎం అన్నారు.



# ప్రధాని మోడీకి మరో అరుదైన గౌరవం

మొదటిపేజీ తరువాయి..

చేశారు. 'ఆర్డర్ ఆఫ్ ఒమన్' అనేది ఒమన్, విదేశీయులకు ఇచ్చే అత్యంత విశిష్టమైన పౌర పురస్కారం.భారత్ - ఒమన్ దేశాల మధ్య దౌత్య సంబంధాలు ఏర్పడి 70 ఏళ్లు పూర్తయిన సందర్భంగా మోదీ ఒమన్‌లో పర్యటిస్తున్నారు. కాగా, ప్రధాని మోదీ ఇప్పటివరకు వివిధ దేశాల నుంచి 29 అత్యున్నత పౌర పురస్కారాలను అందుకున్నారు. ఇటీవల కువైట్ ప్రభుత్వం కూడా 'ఆర్డర్ ఆఫ్ ముబారక్ అల్-కబీర్'తో ఆయనను గౌరవించింది. బుధవారం ఇథియోపియా తన అత్యున్నత పురస్కారమైన 'నిషాన్ ఆఫ్ ఇథియోపియా'తో ప్రధాని మోదీని సత్కరించింది.

# కాంగ్రెస్ ఎగనామం

మొదటిపేజీ తరువాయి..

కష్టాలే.ఈ రోజువరకు కూడా 40శాతం రైతులకు మాత్రమే రుణమాఫీ జరిగిందని చెప్పారు.కాంగ్రెస్ ప్రభుత్వం రైతు అంశాల్లో ఫెయిల్ అయ్యిందని మాజీ మంత్రి హరీశ్‌రావు అన్నారు. 'యాసంగి 1200 కోట్ల బోనస్, వర్షాకాలం రూ. 600 కోట్ల బోనస్ నగదు ఇప్పటి వరకు ఇవ్వలేదు.. రైతు భరోసా ఇప్పటివరకు ఇవ్వలేదు.. మెదక్ రైతులు అగమ్య గోచరంగా ఉన్నారు. ఘనపురం అనకట్ట నుంచి యాసంగి పంటకు నీళ్లు ఇస్తారా లేదా క్లారిటీ లేదు.. సింగూరు ప్రాజెక్టు మరమ్మతుల పేరిట నీళ్ల ఖాళీ చేస్తున్నారు.. గత వేసవిలో ప్రాజెక్టు మరమ్మతులు చేసే అవకాశం ఉన్నా చేయలేదు.. ప్రభుత్వం నుంచి స్పష్టత కోసం రైతులు ఎదురు చూస్తున్నారు.. సింగూరు ప్రాజెక్టు ఉమ్మడి మెదక్, నిజామాబాద్ జిల్లాలో వ్యవసాయానికి జీవనాధారం.. పదేళ్ళ ఃఖా పాలనలో బోరు బండ్లు లేవు.. ఇప్పుడు మళ్ళీ బోరు బండ్లు వచ్చాయి..' అని వ్యాఖ్యానించారు.

# స్థానిక ఎన్నికల్లో బలపడ్డాం

మొదటిపేజీ తరువాయి..

గౌరవం లేని వ్యక్తి రాహుల్ గాంధీ. బీఆర్‌ఎస్ పార్టీనే ఫిరాయింపుల మొదటి ప్రోత్సహించింది. ప్రభుత్వం ఒత్తిడితో స్పీకర్ రాజ్యాంగం వ్యతిరేకంగా తీర్పు ఇచ్చారు. రాహుల్ గాంధీ సోనియాగాంధీ వారి వారి కేసులలో బెయిల్ పై ఉన్నారు. బీజేపీ వారిపై కేసు పెట్టలేదు దర్యాప్తు సంస్థలు కేసు పెట్టాయి. మా పార్టీ కార్యాలయంలపై దాడి చేస్తే లా అండ్ ఆర్డర్ ప్రాబ్లమ్ వస్తే కాంగ్రెస్ పార్టీదే పూర్తి బాధ్యత' అని రామచంద్రరావు పేర్కొన్నారు.

# 22ఎ భూ వివాదాల పరిష్కారానికి ప్రాధాన్యత

మొదటిపేజీ తరువాయి..

ఓనర్లకు చేర్చేలా చర్యలు తీసుకోవాలని చంద్రబాబు ఆదేశించారు. ఈ క్రమంలో రెవెన్యూ శాఖపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సీరియస్ అయ్యారు. గురువారం కలెక్టర్ల కాన్ఫరెన్స్‌లో భూ వివాదాలు, 22ఎ భూములపై సీఎం చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. హౌసింగ్‌లో పొజిషన్ సర్టిఫికెట్లు త్వరితగతిన క్లియర్ చేయాలని అధికారులకు తెలిపారు. 20-30 ఏళ్లుగా నివసిస్తున్న ఇళ్లకు పొజిషన్ సర్టిఫికేషన్ జారీ చేయాలని సీఎం తెలిపారు. విశాఖ, అనకాపల్లి సహా ఐదారు జిల్లాల్లో భూ కబ్జాలు నియంత్రించండని, భూకబ్జా ఫిర్యాదులపై తక్షణం కలెక్టర్లు, ఎస్పీలు చర్యలు తీసుకోవాలని సీఎం చంద్రబాబు తెలిపారు. నిందితుల్ని ఎట్టి పరిస్థితుల్లో వదిలిపెట్టకుండా చర్యలు తీసుకోండని ఎస్పీలకు చంద్రబాబు ఆదేశించారు. అలానే విశాఖలో భూ వివాదాల్లో నేతల జోక్యంపై డిప్యూటీ సీఎం పవన్ ప్రస్తావించారు. భూ వివాదాల్లో కొందరు రాజకీయ నేతల జోక్యం ఉంటోందని, ఆ అంశంలో తనకు ఫిర్యాదులు అందాయని సీఎం దృష్టికి పవన్ కల్యాణ్ తెచ్చారు. డిప్యూటీ సీఎం తెలిపిన అంశంపై సీఎం చంద్రబాబు స్పందిస్తూ.. భూ వివాదాల్లో రాజకీయ నేతల జోక్యాన్ని సహించొద్దని కలెక్టర్లు, ఎస్పీలను ఆదేశించారు.

printed, Published and Owned by GUNTOJU VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No : 08, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl), Rangareddy(dist). Telangana. Published at V.M.PUBLICATIONS Plot No : 108, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl),Telangana State. Pin : 501505, Editor : GUNTOJU VISHNU MURTHY, RNI No : APTEL/31957/2009. Cell No : 96765 49223.

# నీలగిరి వార్త

మన కోసం మన వార్త




శుక్రవారం
19.12.2025

## విద్యార్థులను వేదిస్తున్న ప్రైవేట్ పాఠశాలల పై చర్యలు తీసుకోవాలి

- వేములవాడ బిఆర్ఎస్వి నాయకులు పోతు అనిల్ కుమార్

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

ఈ సందర్బంగా బిఆర్ఎస్వి నియోజకవర్గ నాయకులు పోతు అనిల్ కుమార్ మాట్లడుతూ వేములవాడ పట్టణంలో వున్న ప్రైవేట్ పాఠశాలలో విద్యార్థులను వారికీ నచ్చినట్టు కొడుతూ వేధింపులకు గురి చేస్తున్నారుని గత 2 నెలలుగా వేములవాడ లో ప్రైవేట్ పఠశాలలో జరుగుతున్న వేధింపుల గురుంచి ఏంఈఓ కి వినతిపత్రం ఇవ్వడానికి వస్తే ఏంఈఓ ఆఫీస్ లో సమయానికి లేకపోవడం సోచనియం అన్నారు వెంటనే ఏంఈఓ ప్రతి పాఠశాలల నోటీసులు ఇచ్చి విద్యార్థుల పట్ల సరిగా నడుచుకోవాలిని ప్రభుత్వ నిబంధనల ప్రకారం విద్యాసంస్థలు నడపాలిని ఆదివారం స్పెషల్ క్లాస్ ల పేరుతో విద్యార్థులకు విద్యా ఒత్తిడి చేస్తున్నారుని మీడియా ముఖకంగా ఏంఈఓ ని కొరరు ఏం ఈఓ వెంటనే స్పందించని పక్షణ ఏంఈఓ పై కలెక్టర్ కి ఫిర్యాదు చేస్తాంని చెప్పరు. కార్యక్రమలో తుమ్మల దిలీప్ రాకేష్. శివ లు పాల్గొన్నారు.





## కాంగ్రెస్ పార్టీలో చేరిన బిఎస్పి కోనరావుపేట మండల అధ్యక్షుడు

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలంలో బహుజన్ సమాజ్ పార్టీ కి భారీ షాక్ తగిలింది. బిఎస్పి మండల అధ్యక్షుడు కుమ్మరి దేవదాస్ ఆ పార్టీకి రాజీనామా చేసి, కాంగ్రెస్ పార్టీలో చేరారు. గురువారం వేములవాడలో జరిగిన ఒక కార్యక్రమంలో వేములవాడ శాసనసభ్యులు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సమక్షంలో ఆయన కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు దేవదాస్‌కు రాష్ట్ర ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పార్టీ కండువా కప్పి ఘనంగా పార్టీలోకి ఆహ్వానించారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ చేస్తున్న అభివృద్ధి పనులకు ఆకర్షితుడనై పార్టీలో చేరినట్లు తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధిలో భాగస్వామిని అవుతానని ఆయన పేర్కొన్నారు. కష్టపడి పనిచేసే కార్యకర్తలకు కాంగ్రెస్ పార్టీలో ఎప్పుడూ సముచిత స్థానం ఉంటుందని ఆది శ్రీనివాస్ తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా అందరం కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.





## చింతల్ పద్మానగర్ లోని కల్యాణ తిరుపతి ఆలయంలోమూడవ రోజు పాశురం పూజలు

**నీలగిరి వార్త ప్రతినిధి (టి. రమేష్ )కుత్బుల్లాపూర్:**

చింతల్ పద్మానగర్ లోని కల్యాణ తిరుపతి ఆలయంలో ధనుర్మాసం పురస్కరించు కొని మూడవ రోజు గురువారం స్వామివారికి పాశురం పూజలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అభిషేకం, అలంకరణ అనంతరం తిరుప్పావై సేవా కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# రానున్నజిల్లాపరిషత్ ఎన్నికలకు సంసిద్ధంకావాలి

- బీఆర్ఎస్ శ్రేణులకువర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పిలుపు
- సాధించబోయేవిజయాలకు యాదాద్రిభువనగిరిజిల్లా గడ్డ పునాదివేసింది
- నూతనంగాఎన్నికైన సర్పంచులు,ఉపసర్పంచు లతో ఆత్మీయ సమావేశం
- బీఆర్ఎస్ పార్టీకి పూర్వ వైభవం రావటం ప్రారంభమైంది
- పెద్దలుచెప్పినట్లుఎక్కడైతే అధికారంపోయిందోఅక్కడేవెతుక్కోవాలి
- ఇటీవలిసర్పంచ్ ఎన్నికల ఫలితాలుఅదే ఉత్సాహాన్నిస్తున్నాయి

**చెన్నూరి అన్వేషి**

**(ప్రత్యేకప్రతినిధి నీలగిరివార్త)**



జిల్లా పరిషత్ ఎన్నికలకు సిద్ధం కావాలని బీఆర్ఎస్ పార్టీ శ్రేణులకు ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు పిలుపునిచ్చారు. యాదాద్రి భువనగిరి జిల్లా బీఆర్ఎస్ కార్యాలయంలో నూతనంగా ఎన్నికైన సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యులతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీకి పూర్వ వైభవం ప్రారంభమైందని, భవిష్యత్తులో సాధించబోయే అఖండ విజయాలకు యాదాద్రి భువనగిరి జిల్లా గడ్డ పునాది వేసిందని కేటీఆర్ స్పష్టం చేశారు. జిల్లా పార్టీ కార్యాలయంలో నూతనంగా ఎన్నికైన సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యుల అభినందన సభలో పాల్గొని, కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ కార్యకర్తల్లో నూతనోత్సాహాన్ని నింపారు. పెద్దలు చెప్పినట్లు ఎక్కడైతే అధికారం పోగొట్టుకున్నామో, అక్కడే వెతుక్కోవాలని, ఈరోజు సర్పంచ్ ఎన్నికల ఫలితాలు ఆ ఉత్సాహాన్ని ఇస్తున్నాయని కేటీఆర్ పేర్కొన్నారు. రెండేళ్ల కిందట అసెంబ్లీ ఎన్నికల్లో కొద్దిపాటి ఓట్ల తేడాతో నిరాశ ఎదురైనా, నేడు భువనగిరిలో 56 మంది, ఆలేరులో 74 మంది, మునుగోడులో 15 మంది, తుంగతుర్తిలో 9 మంది, నకిరేకల్‌లో 7 మంది.. ఇలా జిల్లావ్యాప్తంగా మొత్తం 161 మంది సర్పంచులను గెలిపించుకోవడం సామాన్య విషయం కాదని ఆయన కొనియాడారు.

## బీసీ ల వాటా తేల్చాకే ఎంపీటీసీ,జెడ్పీటీసీ ఎన్నికలకు వెళ్ళాలి

- సీఎం కు ఫుట్ బాల్ పైన ఉన్న శ్రద్ధ బీసీలపై లేదు.
- కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బీసీలపై వారి చిత్తశుద్ధిని నిరూపించుకోవాలి.
- నీల నాగరాజు ,- బిసి విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

జిల్లా కేంద్రంలో జరిగిన సమావేశంలో నీల నాగరాజు మాట్లాడుతూ సర్పంచ్ ఎన్నికలు ముగిసాయి. ఇప్పుడు ఎంపీటీసీ జడ్పిటిసి ఎన్నికలకు వెళ్లాలని చూస్తున్న ప్రభుత్వానికి హెచ్చరించేది ఒక్కటే బీసీలకు జనాభా దామాషా ప్రకారం వాటా దక్కిన తర్వాతనే ఎన్నికలకు వెళ్లాలి మొన్న జరిగిన సర్పంచ్ ఎన్నికల విషయంలో కేంద్ర ప్రభుత్వం 3వేల కోట్ల నిధులను సాకుగా చెప్పి ఎన్నికలకు వెళ్లడం జరిగింది. కానీ ఎంపీటీసీ జడ్పిటిసి ఎలక్షన్లో పార్టీల గుర్తుతో పోటీ ఉంటుంది కాబట్టి బీసీల వాటా బీసీలకు దక్కిన తర్వాతే ఎన్నికలకు వెళ్లాలి. స్థానికంగా అగ్రవర్ణాలను బలోపేతం చేసి బీసీ, ఎస్సీ,ఎస్టీ సామాజిక వర్గాలను అనచాలని చూస్తే తీవ్ర పరిణామాలు ఉంటాయి అని హేచ్చరించారు. క్షేత్రస్థాయిలో బీసీలకు రాజకీయ చైతన్యం పెరిగి స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయం సాధించారు. 50% సీలింగ్ ఉన్నటువంటి రిజర్వేషన్ల పరిమితిని ఎత్తివేసి బీసీల రిజర్వేషన్ లను తొమ్మిదవ షెడ్యూల్లో చేర్చిన తర్వాతే ఎన్నికలు జరపాలని లేని పక్షంలో రాష్ట్రవ్యాప్తంగా బీసీ సమాజం దృష్టిలో బీసీ ద్రోహులుగా మిగిలిపోతారు అని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ల కోసం రాజ్యాంగ సవరణ చేసి 5,6 శాతం వున్నా అగ్రవర్ణాలకు 10 శాతం రిజర్వేషన్లు కల్పించిన సందర్భంలో వున్న శ్రద్ధ 60 శాతం వున్న బీసీలపై ఎందుకు లేదు అని ప్రశ్నిస్తున్నాం. ఇప్పుడు జరుగుతున్న పార్లమెంటు సమావేశాల్లో బీసీలకు జనాభా దామాషా ప్రకారం విద్యా,ఉద్యోగ, రాజకీయ రంగాల్లో బీసీ రిజర్వేషన్ల బిల్లును ప్రవేశపెట్టి చట్టబద్ధంగా 9వ షెడ్యూల్లో చేర్చాలని కోరుకుంటున్నాం. బీసీ రిజర్వేషన్లు అమ్ములు కు అడ్డంకిగా ఉన్న పరిమితిని తొలగించడానికి రాజ్యాంగంలోని రాజ్యాంగంలోని 243-డీ 243-టీ ఆర్టికల్ లను సవరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు నీల నాగరాజ్ ప్రధాన కార్యదర్శి ఎస్ దయాకర్,మోహన్,ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.



## రాహుల్ ,సోనియా గాంధీలపై బీజేపీది కక్ష సాధింపు చర్య

- జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్





**ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి, డిసెంబర్ 18:**

కేంద్ర ప్రభుత్వం ఈడిని అడ్డుపెట్టుకొని సోనియాగాంధీ రాహుల్ గాంధీ పై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతుందని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ ఆవేదన వ్యక్తం చేశారు. సోనియా రాహుల్ గాంధీలపై వేధింపులకు పాల్పడడానికి నిరసిస్తూ ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ పిలుపు మేరకు టిపిసిసి ఆదేశానుసారం జిల్లా కాంగ్రెస్ కమిటీ, నగర కాంగ్రెస్ కమిటీల ఆధ్వర్యంలో గురువారం పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం నిర్వహించారు. జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్, నగర కాంగ్రెస్ కమిటి అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి ల ఆధ్వర్యంలో జరిగిన నిరసన కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు భారీగా తరలివచ్చి అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ మాట్లాడుతూ కేసుల పేరుతో కొన్ని సంవత్సరాల నుండి ఈడిని అడ్డుపెట్టుకొని కాంగ్రెస్ అగ్ర నేతలు సోనియా గాంధీ రాహుల్ గాంధీ పై వేధింపులకు పాల్పడి బీజేపీ రాక్షసానందం పొందిందని అన్నారు. డిల్లీ హైకోర్టు తీర్పు బీజేపీకి చెంపపెట్టు వంటిదని అన్నారు. కాంగ్రెస్ అగ్ర నేతలను రాజకీయంగా దెబ్బతీయలనే దురుద్దేశంతో బిజెపి అక్రమ కేసులు బనాయించి డిల్లీ హైకోర్టు సైతం దీన్ని రాజకీయ ప్రేరేపిత కేసులుగా పరిగణించి ఈడి చార్జిషీట్ ను తిరస్కరించిందని అన్నారు. దేశం కోసం ప్రాణాలు కోల్పోయిన కుటుంబం వారిది అని అలాంటి నాయకులపై బీజేపీ కుట్రకు పాల్పడం హేయమైన చర్య అని అన్నారు. యావత్తు దేశ ప్రజలు బిజెపి అరాచకాలను గమనిస్తున్నారని త్వరలోనే తగిన గుణపాఠం తప్పదని హెచ్చరించారు. రాజ్యంగ బద్ధ సంస్థలను బీజేపీ తన స్వంత ప్రయోజనాలకు వాడుకుంటూ పబ్బం గడుపుతుందని ఆరోపించారు. రెండు దఫాలుగా అధికారంలో ఉన్న బీజేపీ వల్ల దేశంలో జరిగిన అభివృద్ధి సంక్షేమం శూన్యమని అన్నారు. తమ ఆప్తుల ఆస్తులు కాపాడాలానే తపనలో ప్రజా సంక్షేమం గాలికి వదిలేసింది అని విమర్శించారు. అనంతరం శ్రేణులను 2టౌన్ పోలీస్ స్టేషన్ కు తరలించి, స్వంత పూచీకత్తుపై విడుదల చేయనైనది. ఈ కార్యక్రమంలో వీరితో పాటు సీనియర్ కాంగ్రెస్ నాయకులు పులిపాటి వెంకయ్య,రాష్ట్ర ఓ బి సి సెల్ ఉపాధ్యక్షులు వడ్డేబోయిన నరసింహారావు, జిల్లా అనుబంధ సంఘ అధ్యక్షులు దొబ్బల సౌజన్య, సయ్యద్ గౌస్ మొక్కా శేఖర్ గౌడ్, బొడ్డు బొందయ్య, కార్పొరేటర్లు రాపర్తి శరత్, మాజి కౌన్సిలర్ పాలకుర్తి నాగేశ్వరరావు, కాపా ఆదినారాయణ,శెట్టి రంగారావు, వైరా మార్కెట్ కమిటీ చైర్మన్ బోళ్ళ గంగారావు, నరాల నరేష్ నాయుడు, గజ్జి సూర్యనారాయణ,బమ్మిడిశ్రీనివాస్ యాదవ్,జెర్రిపోతుల అంజనీ కుమార్, కిలారి అనిల్, ఏలూరి రవికుమార్,ఫజల్, విప్లవ కుమార్, గడ్డం వెంకటయ్య, బీరెడ్డి రమేష్, జి వి వి ఎల్ నరసింహారావు, ఎదునూ సీతారాములు,ముళ్ళపూడి సీతారాములు, కోసూరి శ్రీనివాస్, బాలాజి నాయక్, లక్ష్మయ్య, లింగాల రవికుమార్,వేల్పుల మురళి,రత్నరాజు,రత్నాకర్,సంపటం నరసింహారావు , జాకీర్ హుస్సేన్,దామా స్వరూప, అన్నపూర్ణ, లక్ష్మీ,సుకన్య, పమ్మి అశోక్,వెన్నపూస సీతారాములు, వసీం, మహమూద్, రాజీవ్ గాంధీ, అన్వేష్ గౌడ్, రాకేష్, దొడ్డా ప్రవీణ్,పత్తికొండ శ్రీనివాస్, పర్వత శ్రీనివాస్,కొంగర సంగయ్య, ఫరీద్ ఖాద్రి సందీప్,నాగేశ్వరరావు,యశ్వంత్, కే నారాయణ,పుల్లారావు, మంగ, కుమారి తదితర నాయకులు పాల్గొన్నారు.

# శేరిలింగంపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే గాంధీ బి.ఆర్.ఎస్. పార్టీలో ఉన్నారా, కాంగ్రెస్ పార్టీలో ఉన్నారా

## - స్పష్టత ఇవ్వాలని కోరిన శేరిలింగంపల్లి నియోజకవర్గం బి ఆర్ ఎస్ పార్టీ శ్రేణులు





**శేరిలింగంపల్లి నీలగిరి వార్త**

స్పీకర్ నిర్ణయం ప్రకారం శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికేపూడి గాంధీ బీ.ఆర్.ఎస్ పార్టీ లోనే వున్నారు అని తెలుపడం పట్ల శేరిలింగంపల్లి నియోజక వర్గం కి చెందిన బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు చందానగర్ డివిజన్ విద్యానగర్ లోని మాజీ కార్పొరేటర్ బొబ్బ నవతారెడ్డి నివాసం లో ప్రెస్ మీట్ ను ఏర్పాటు చేసి అరికేపూడి గాంధీ ఏ గట్టుమీద ఉన్నాడో స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. అరికేపూడి గాంధీ ఎమ్మెల్యే బి ఆర్ ఎస్ పార్టీ లో ఉంటే 21 తేదీ నాడు కె.సి.ఆర్ అధ్యక్షతన బీ ఆర్ ఎస్ భవన్ లో జరిగే సమావేశానికి బి ఆర్ ఎస్ కండువా కప్పుకొని సమావేశానికి హాజరు కావాలి. బీ.ఆర్ ఎస్ పార్టీ సమావేశనికి మీరు హాజరు కానీ ఎడల శేరిలింగంపల్లి ప్రజలు బి.ఆర్ ఎస్ పార్టీ లో మీరు వున్నారు అని ఎలా నమ్ముతారు.ఇప్పటి నుండి శేరిలింగంపల్లి నియోజక వర్గంలో జరిగే బీ.ఆర్.ఎస్ పార్టీ కార్యక్రమాలకు బి.ఆర్. ఎస్. కండువా వేసుకొని పాల్గొనాలి..సర్వే నెంబర్ 307 గాజులరామరం, మీ కుటుంబ సభ్యుల పేరు మీద ఉన్న భూమిని కాపాడుకోవడానికి శంషి గూడ సర్వే నం 57 లోని వివాద ప్రభుత్వ భూమిని పరిష్కరించు కోవడానికి కాంగ్రెస్ పార్టీ లోకి పోయారు అని ప్రజలు అనుకుంటున్నారు.మీ సహచర కూకట్ పల్లి ఎమ్మెల్యే కృష్ణా రావు ఐ డి పి ఎల్ భూములను ఆక్రమించాడు అని ఆరోపణలు వస్తె ఆయన స్వయంగా కేంద్ర ప్రభుత్యానికి రాష్ట్ర ప్రభుత్యానికి విజిలన్స్ కు తన మీద విధారణ జరిపి నిజానిజాలను నిరూపించాలని తనపై తానే లిఖితపూర్వకంగా విచారణ కోరడం జరిగినది వెంటనే కాంగ్రెస్ ప్రభుత్వం విజిలెన్స్ విచారణకు ఆదేశాలు జారీ చేసింది.శేరిలింగంపల్లి ప్రజల ఓట్లతో గెలిచి ఎమ్మెల్యే అయిన మీరు మీ మీద వచ్చిన ఆరోపణలను తప్పుడు. సమాచారం అని నిరూపించుకొనుటకు ఎమ్మెల్యే కృష్ణారావు లాగా మీరు కూడా రాష్ట్ర ప్రభుత్వానికి కేంద్ర ప్రభుత్వానికి, విజిలెన్స్ కు నీ పై ఆరోపణలను విచారణ జరపాలని నిజానిజాలను నిరూపించాలని దర్యాప్తు సంస్థలను కోరి మీ చిత్తశుద్ధిని నిరూపించుకోండి మీ కాంగ్రెస్ ప్రభుత్వం మీ వివాదస్పద భూముల పై విజిలెన్స్ విచారణ ఎందుకు వేయడం లేదు అందుకే మీ పై వచ్చిన ఆరోపణలు నిజమే అని ప్రజలు నమ్మే అవకాశం ఉంది.నియోజవర్గం అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీ లో చేరాను అని ప్రింట్ అండ్ ఎలెక్ట్రానిక్ మీడియా లో మీరూ మాట్లాడిన మాటలను వార్తల రూపంలో ప్రజలు విన్నారు చూసారు.స్పీకర్ కోర్ట్ లో తీర్పు అనుకూలంగా వచ్చిన రాబోయే ఎన్నికలలో శేరిలింగంపల్లి ప్రజలు మీకు వ్యతిరేకంగా తీర్పు ఇచ్చి తగిన బుద్ధి చెబుతారు. బిఆర్ ఎస్ పార్టీ కారు గుర్తు మీద ఓటు వేసి ఎమ్మెల్యే గా గెలిపించిన ప్రజలను అవమానించకుండా, నియోజకవర్గం పరువు తీయకుండా, కాంగ్రెస్ పార్టీ లో చేరలేదని గుండె మీద చేయివేసికొని ప్రజలకు సమాధానం చెప్పాలని అది నిజమే అని ప్రజలు నమ్మాలంటే రేపటి నుండి బి.ఆర్.ఎస్ పార్టీ కండువా వేసుకొని తిరగాలి అని, లేని యెడల ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి తిరిగి శేరిలింగంపల్లి ప్రజల తీర్పు కోరాలని మేము శేరిలింగంపల్లి బి.ఆర్. ఎస్ పార్టీ నాయకులము, కార్యకర్తలము, అందరం ఈ సమావేశం ఏర్పాటు చేసి డిమాండ్ చేస్తున్నాం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు సామ వెంకట్ రెడ్డి, బొబ్బ నవతారెడ్డి , మిద్దెల మల్లారెడ్డి, సంగారెడ్డి, మారబోయిన రవియాదవ్, అల్లావుద్దీన్ పటేల్, వాలా హరీష్ రావు, శ్రీకాంత్ యాదవ్, కలిదండి రోజా, గోప రాజు శ్రీనివాసరావు, టి సంతోష్ రెడ్డి, సతీష్ రావు, పర్ణంది శ్రీకాంత్, శ్రీనివాస్ గౌడ్, సుబ్బరాజు, సలీం, ప్రకాశ్, ప్రమోద్, వంశీ, అనంత రెడ్డి, నరసింహ రెడ్డి, మల్లేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బిఆర్ఎస్ యువ నాయకులు బిల్డర్ దివాకర్ రెడ్డి జన్మదిన వేడుకలు

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త**

నిజాంపేట్ సర్కిల్ ప్రగతి నగర్ టిఆర్ఎస్ యువ నాయకులు బిల్డర్ దివాకర్ రెడ్డి జన్మదిన వేడుకలను మియాపూర్ మయూరి నగర్ కమిటీ హాల్లో ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు వారి జన్మదిన సందర్భంగా రక్తదాన శిబిరాన్ని, ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు . వారి జన్మదిన సందర్భంగా నిజాంపేట్ సర్కిల్ బిఆర్ఎస్ అధ్యక్షుడు రంగనాయప్రసాద్, మాజీ కార్పొరేటర్లు రవికిరణ్ , గాజుల సుజాత, బిఆర్ఎస్ ఆర్గనైజేషన్ సెక్రటరీ సాంబశివరెడ్డి, పాల్గొని వారిని శాలువాతో సత్కరించి పుష్ప గుచ్ఛం అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిల్డర్ దివాకర్ రెడ్డి భగవంతుని ఆశీస్సులతో వ్యాపార రంగంలోను ,రాజకీయ రంగంలోను మరింత అభివృద్ధి చెందాలన్నారు. వారి జన్మదిన సందర్భంగా ఇక్కడ బ్లడ్ క్యాంపు ,ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయడం చాలా సంతోషకరమని జన్మదినం సందర్భంగా అనవసరమైన ఖర్చులు పెట్టకుండా పది మందికి ఉపయోగపడే విధంగా కార్యక్రమాలు చేయడం వలన ప్రజలకు మంచి జరుగుతుందన్నారు. బిల్డర్ దివాకర్ రెడ్డి గతంలోనూ వారు ఎన్నో సేవా కార్యక్రమాలు చేశారని రాబోకాలంలో ఇలాంటి




సేవలు మరిన్ని చేయాలన్నారు. బిల్డర్ దివాకర్ రెడ్డి మాట్లాడుతూ నాకు ప్రత్యక్షంగా పరోక్షంగా జన్మదిన శుభాకాంక్షలు తెలిపి ఆశీర్వదించిన ప్రతి ఒక్కరికి పేరు పేరునా ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలోప్రదీప్, నిరుడు యాదగిరి ,జలగం చంద్రయ్య, నర్సింగరావు, శ్రీనివాస్, కురుమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# రిటైర్డ్ ఉద్యోగుల బకాయిలను వెంటనే ప్రకటించాలి

## - ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన మాజీ టీచర్ ఎమ్మెల్సీ నర్సిరెడ్డి

**ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి, డిసెంబర్ 18:**

తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ ఖమ్మం జిల్లా మహా సభలు గురువారం యుటిఎఫ్ మాజీ నేత జియావుద్దీన్ ప్రాంగణం ఖమ్మం లోని మంచి కంటి భవన్ నందు ఘనంగా నిర్వహించారు ముందుగా ఆహ్వాన సంఘం అధ్యక్షులు ఆర్ శ్రీరాములు ప్రారంభ ఉపన్యాసం చేస్తూ పెన్షనర్ల సమస్యలు గతంలో వారి హక్కులను రాజ్యాంగ పరిధిలో ఎలా సాధించుకున్నారో వివరించారు మాజీ టీచర్ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి మాట్లాడుతూ 2024 తర్వాత పదవీ విరమణ పొందిన ఉద్యోగుల బకాయిలు పెండింగ్లో ఉన్న ఐదు డిఏలు పిఆర్సీలను ప్రభుత్వం ఇంకెంత మాత్రం జాబ్ పెయిన్ చేయకుండా మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు ప్రజా ఉద్యమాలు బలంగా ఉంటేనే ఉద్యోగుల సమస్యలను కూడా ప్రభుత్వం పరిశీలన చేస్తుందని ఆ దిశలో సంఘం పనిచేయాలని కోరారు పిఏ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలకుర్తి కృష్ణమూర్తి కేంద్రం పార్లమెంటులో బిల్లును చేసిన వాలిడేషన్ యాక్ట్ ప్రమాదాన్ని పెన్షనర్లకు వివరించారు ఖమ్మం జిల్లా జేపీసీ అధ్యక్షులు గుంటుపల్లి శ్రీనివాసరావు రాష్ట్ర అధ్యాపక అధ్యక్షులు సిహెచ్ విద్యాసాగర్ రాష్ట్ర మహిళా నాయకురాలు అరుణ ఎస్ టి ఓ వేలాద్రి రాష్ట్ర నాయకులు మచ్చా రంగయ్య మాట్లాడుతూ ఉద్యోగ పెన్షనర్ల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కోరారు కాప్రా జిల్లా ప్రధాన




కార్యదర్శి కళ్యాణం నాగేశ్వరరావు కార్యదర్శి రిపోర్టులు సభలో ప్రవేశపెట్టారు పలు యూనిట్ల నుండి కార్యదర్శి రిపోర్టును చర్చల అనంతరం ఏకగ్రీవంగా ఆమోదించారు. కార్యక్రమంలో సత్తుపల్లి మధిర పాలేరు సారధి నగర్ విజయనగర్ కాలనీ డివిజన్ బాధ్యులు బాల నాగేశ్వరరావు మీరా ఖాన్ ఏటుకూరి రామారావు యు భాస్కరరావు రాజేంద్రప్రసాద్ మాట్లాడారు నాయకులు నెల్లూరి వీరబాబు వై రవి కుమార్ స్వామి గణపతి ఎస్ నాగేశ్వరరావు మధుసూదన్ రావు తదితరులు పాల్గొన్నారు.

# కొందరు తనని కావాలనే అప్రతిష్ట పాలు చేస్తున్నారు

## - 19వ డివిజన్ మాజీ కార్పొరేటర్ హెూని భాస్కర్

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

గురువారం కాశీబుగ్గ 19వ డివిజన్ లో వీకర్ సెక్షన్ కాలనీలో రోడ్డు గురించి మాజీ కార్పొరేటర్ వివరణ గతంలో 2010 సంవత్సరంలో మాజీ కార్పొరేట్ ఓని భాస్కర్ సొసైటీ కాలనీ కమిటీ ద్వారా వంద గజాల స్థలమును కొనుగోలు చేసినారు. అప్పుడు ప్రహరీ కూడా నిర్మించడం జరిగినది 2018 సంవత్సరంలో అంజమ్ పర్వీన్ కు అమ్మడం జరిగింది తదుపరి 2019 సంవత్సరంలో అంజమ్ పర్వీన్ గజాల తనను కు అమ్మడం జరిగినది ఇప్పుడు గత నెల రోజుల నుండి గజాల తనను ఇంటి నిర్మాణం చేపడుతుండాగా కొంతమంది కాలనీవాసులు ప్రహరీ గోడను కూల్చివేసినారు గజాల తనన్ ఇంత తార్గంజ్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగినది. కూల్చివేసి ఇది రోడ్డు అని నానా హంగామా చేస్తూ ఇబ్బంది పాలు చేస్తూ ఇంటి నిర్మాణం అడ్డుకుంటున్నారు. ఈ ప్లాటు సొసైటీ కాలనీలో "కూడా" లే అవుట్ ప్లాటు డిపి నెంబర్ 4/87 లో కలదు. ప్లాట్ యజమాని "కూడా" ఆఫీసుకు వెళ్లి అధికారులను అతని ప్లాటు గురించి వివరణ అడగగా "కూడా" అధికారులు ప్లాటు వద్దకు వచ్చి కొలతలు వేసి ఇది "కూడా" రికార్డు ప్రకారము రోడ్డు కాదు ప్లాట్ అని నిర్ధారణ చేసి చుట్టుపక్కల ఉన్న కాలనీవాసులకు తెలియజేసినారు. కాలనీ వాసులు ఇది రోడ్ అని అంటున్నారు. దీనిపై మాజీ కార్పొరేటర్ ఓని భాస్కర్ గత 25 సంవత్సరాల నుండి 19 డివిజన్లో కార్పొరేటర్ గా సేవలందిస్తూ ఉన్నాను. ఇప్పటివరకు మచ్చలేని నాయకునిగా పేరు ఉంది కానీ నన్ను కొంతమంది కావాలని నన్ను



అప్రతిష్ట పాలు చేస్తూ నానా హంగామా చేస్తూ "కూడా" అధికారులు వచ్చి ఇది రోడ్డు కాదు ప్లాట్ అని చెప్పి వివరణ ఇచ్చిన కూడా కొంతమంది నాయకులు మహిళలు దుష్ప్రచారం చేస్తున్నారు. అని ఆవేదన వ్యక్తం చేసినారు. నన్ను అప్రతిష్ట పాలు చేసిన వారిపై నేను కేసు పెడతాను అంటూ మాజీ కార్పొరేటర్ ఓని భాస్కర్ తెలియజేసినారు . ఈ సమావేశంలో సొసైటీ కాలనీ ప్రధాన కార్యదర్శి రాయపురి కృష్ణమూర్తి పాల్గొన్నారు.

# రామచంద్రపురం జీహెచ్ఎంసీ పరిధిలో అక్రమ షెడ్ల కూల్చివేత

**రామచంద్రపురం నీలగిరి వార్త..**

బి హెచ్ ఈ ఎల్ రామచంద్రపురం జీహెచ్ఎంసీ పరిధిలో అనుమతులు లేకుండా నిర్మించిన షెడ్లపై జీహెచ్ఎంసీ అధికారులు కూల్చివేత చర్యలు చేపట్టారు. పట్టణ ప్రణాళిక నిబంధనలను అతిక్రమిస్తూ ప్రజా స్థలాలు, ప్రధాన రహదారులకు అడ్డుగా ఏర్పాటు చేసిన షెడ్లను గుర్తించిన అధికారులు వాటిని తొలగించారు. అక్రమ నిర్మాణాల కారణంగా ప్రజలకు ఇబ్బందులు తలెత్తుతున్నాయని, రాకపోకలకు అంతరాయం కలుగుతోందని అధికారులు తెలిపారు. ముందస్తుగా నోటీసులు జారీ చేసినప్పటికీ యజమానులు స్పందించకపోవడంతో కూల్చివేతకు దిగాల్సి వచ్చిందన్నారు. జీహెచ్ఎంసీ పరిధిలో అనుమతులు లేకుండా చేపట్టే నిర్మాణాలపై ఇకపై కూడా కఠిన చర్యలు కొనసాగుతాయని అధికారులు స్పష్టం చేశారు.




# కార్మికుల షెడ్డులో అగ్నిప్రమాదం

## - సిలిండర్లు పేలడంతో భారీగా ఎగిసిపడ్డ మంటలు

## - కార్మికులు పనుల్లో ఉండడంతో తప్పిన ముప్పు

**హైదరాబాద్,డిసెంబర్18 నీలగిరి వార్త**

షార్ట్ సర్క్యూట్‌తో చెలరేగి మంటలు ప్రమాదకరంగా మారిన సంఘటన చందానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు, ఫైర్ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. లింగంపల్లిలో కొనసాగుతున్న క్యాండూర్ భారీ బహుళ అంతస్థుల నిర్మాణానికి పనులు చేసే కార్మికుల షెడ్లలో గురువారం ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. మంటలు ఒక్కసారిగా పెద్ద ఎత్తున ఎగిసిపడడంతో షెడ్లలో ఉండే కార్మికులు వంట గ్యాస్ భారీ శబ్దాలు చేస్తూ పేలిపోయాయి.ప్రమాదం జరిగిన సమయంలో అధిక సంఖ్యలో కార్మికులు విధుల్లో ఉండడంతో పెను ప్రమాదం తప్పింది. నిర్మాణ సంస్థ ఉద్యోగుల సమాచారంతో రంగంలోకి దిగిన మాదాపూర్, పటాన్‌చెరువు ఫైర్ అధికారులు 3 గంటలపాటు శ్రమించి మంటలను అదుపులోకి తీసుకువచ్చారు. అగ్నిప్రమాదంలో కార్మికులకు సంబంధించిన సామాగ్రి పూర్తిగా అగ్నికి ఆహుతయ్యాయి. శేరిలింగంపల్లిలో అత్యధిక అంతస్థులతో నిర్మాణాన్ని చేపట్టిన క్యాండూర్ నిర్మాణ సంస్థ, తమ వద్ద పని చేస్తున్న కార్మికుల జాగ్రత్తను గాలికొదిలేసిందని, ఒకే చోట రేకుల షెడ్లను నిర్మించి వందలాది మందిని ఇరుకు గదులలో ఉంచిందని కార్మిక సంఘాల నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇటీవలే చందానగర్‌లో నిర్మాణ కార్మికుల షెడ్లు అగ్నిప్రమాదంలో కాలిబూడిదైన సంఘటన మరువకముందే మరో ఘటన చోటు చేసుకోవడం బాధకరమని విచారం వ్యక్తం చేశారు. ప్రాణ నష్టం జరిగితే తప్ప అధికారులు నిర్మాణ సంస్థలపై చర్యలు తీసుకోరంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు.

# ఇద్దరు అవినీతి ఉద్యోగుల పట్టివేత

## లంచం తీసుకుంటూ ఎసిబికి చిక్కిన వైనం

**హైదరాబాద్,డిసెంబర్18 నీలగిరి వార్త**

అవినీతికి పాల్పడ్డ ఇద్దరు ఉద్యోగులు ఏసీబీకి చిక్కారు. నిర్మల్, ఖమ్మం జిల్లాలో జరిగిన ఘటన వివరాలు ఇలా ఉన్నాయి. నిర్మల్ జిల్లా భైంసా మండలంలో తానూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సీనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న జి భీమన్న గురువారం మధ్యాహ్నం బాధితుడి నుంచి రూ. 9వేలు ఫోన్ పే చేయించుకున్నందుకు ఆధారాలతో సహ ఏసీబీ అధికారులు పట్టుకున్నారు. భైంసా ఎన్‌బీ నగర్‌లో నివాసముండే ఒకరు మెడికల్ రీయింబర్స్‌మెంట్ బిల్లులు, సరెండర్ లీవ్, ఎఫ్‌టీఏ బిల్లు కోసం సీనియర్ అసిసెంట్‌ను సంప్రదించగా లంచం డిమాండ్ చేశారు. దీంతో బాధితుడు ఆదిలాబాద్ రేంజ్ ఏసీబీ అధికారులను ఆశ్రయించగా వ్యూహం ప్రకారం దాడులు చేసి భీమనన్ను పట్టుకున్నారు. ఖమ్మం జిల్లా కారేపల్లి తహసీల్దార్ కార్యాలయంలో రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ గా పనిచేస్తున్న ఉషా శుభ కామేశ్వరి రూ. 10 వేలు లంచం తీసుకుంటు పట్టుబడ్డారు. ల్యాండ్ మ్యుటేషన్ కోసం అవసరమైన ఫ్యామిలీ మెంబర్స్ సర్టిఫికేట్‌కు ఆర్‌ఐను సంప్రదించారు. దీంతో లంచం డిమాండ్ చేసిన ఆమెకు రూ.10 వేలు బాధితులు అందిస్తుండగా మాటు వేసిన ఏసీబీ అధికారులు పట్టుకున్నారు. ఆర్‌ఐపై కేసు నమోదు చేసుకుని ఏసీబీ కేసులను విచారిస్తున్న వరంగల్ జడ్జి ఎదుట ప్రవేశపెట్టారు.

# నదీ జలాలలపై బిఆర్ఎస్ ద్రోహం

## - దమ్ముంటే కెసిఆర్ చర్చకు రావాలి- అసెంబ్లీలో ఎప్పుడైనా చర్చిస్తాం

## - మీడియా ముందుకు వచ్చినా వివరిస్తాం

## - కెసిఆర్‌కు సిఎం రేవంత్ రెడ్డి సవాల్

**హైదరాబాద్,డిసెంబర్18 నీలగిరి వార్త**

నదీజలాల విషయంలో ద్రోహం చేసిందెవరో మీడియా ముందకు వస్తే నిజాలు వెల్లడిస్తానని సిఎం రేవంత్ సవాల్ చేశారు. ఈ మేరకు బీఆర్ఎస్ అధినేత, రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌కి సీఎం రేవంత్ రెడ్డి సవాల్ విసిరారు. నదీ జలాల విషయంలో మాట్లాడేందుకు కేసీఆర్ మీడియా ముందుకు రానున్నారని వార్తలు వస్తున్న నేపథ్యంలో.. సీఎం రేవంత్ రెడ్డి స్పందించారు. నదీ జలాలు, ప్రాజెక్టులపై చర్చిద్దాం రండి అంటూ కేసీఆర్‌కు ముఖ్యమంత్రి ఛాలెంజ్ విసిరారు. కేసీఆర్ ఎప్పుడు కోరితే అప్పుడు అసెంబ్లీ సమావేశాలు పెడతానని అన్నారు. బురదజల్లి పారిపోవడం కాదు.. నీటి వాటాల్లో ఎవరి హయాంలో అన్యాయం జరిగిందో చర్చిద్దాం రావాలంటూ కేసీఆర్‌కు సవాల్ విసిరారు. కృష్ణా జలాలపై ప్రతిపక్ష నేతగా లేఖ రాయండి. కృష్ణా జలాల్లో ఎవరు అన్యాయం చేశారో చర్చకు సిద్ధం. గోదావరి, కృష్ణా జలాలపై సభలో చర్చకు సిద్ధంగా ఉన్నాం. ఉమ్మడి రాష్ట్రంలో కంటే బీఆర్ఎస్ హయాంలోనే ఎక్కువ ద్రోహం చేశారు. మీరు చేసిన ద్రోహాన్ని ఆధారాలతో సహా నిరూపిస్తాం అని రేవంత్ అన్నారు. తెలంగాణలో పంచాయతీ ఎన్నిక పోరు ముగిసింది. ఈ ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ పార్టీ హవా చాటింది. పెద్ద సంఖ్యలో సర్పంచ్ స్థానాలను కైవసం చేసుకుంది. ఈ సందర్భంగా గురువారం నాడు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మీడియా ముందుకు వచ్చారు. కొత్తగా ఎన్నికైన సర్పంచ్‌లకు శుభాకాంక్షలు తెలియజేయడంతో పాటు.. రాష్ట్రంలో చోటు చేసుకుంటున్న రాజకీయ పరిణామాలపైనా కీలక కామెంట్స్ చేశారు. కేటీఆర్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా బాధ్యతలు చేపట్టిన తరువాత జరిగిన ఏ ఎన్నికల్లోనూ బీఆర్ఎస్ పార్టీ గెలవలేదని సీఎం రేవంత్ రెడ్డి ఎద్దేవా చేశారు.

# ఎన్ ఆర్ ఐ కాలనీ అభివృద్ధిపై హామీ ఇచ్చిన

## - కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి

**నీలగిరి వార్త ప్రతినిధి (టి. రమేష్ )కుత్బుల్లాపూర్:**

ఎన్ ఆర్ ఐ కాలనీ అభివృద్ధిపై సీనియర్ సిటిజన్స్ కల్చరల్ అసోసియేషన్ సభ్యులు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి కి వినతి పత్రం అందజేశారు.కుత్బుల్లాపూర్ నియోజకవర్గం ప్రగతి నగర్ ఎన్ ఆర్ ఐ కాలనీలో నివసిస్తున్న సుమారు 100 మంది సీనియర్ సిటిజన్స్ సభ్యులతో కూడిన సీనియర్ సిటిజన్స్ కల్చరల్ అసోసియేషన్ సభ్యులు, కాలనీలోని 200, 300 ఓపెన్ జిమ్, క్రికెట్ గ్రౌండ్, పిల్లల ఆట సామగ్రి అభివృద్ధి చేయవలసిందిగా కోరుతూ గురువారం బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కొలన్ హన్మంత్ రెడ్డి  సమస్యను సానుకూలంగా స్పందిస్తూ సంబంధిత అధికారులతో మాట్లాడి త్వరలోనే పూర్తి చేయిస్తానని  హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఆలేటి శ్రీనివాస్ రావు, సీనియర్ సిటిజన్స్ కల్చరల్ అసోసియేషన్ అధ్యక్షులు హెచ్. జగన్ మోహన్ రావు, జనరల్ సెక్రటరీ కాసర్ల శ్రీనివాసరావు, ఉపాధ్యక్షులు శేషు బాబు, కోశాధికారి ఎం. రామారావు, సభ్యులు బాలచంద్రుడు, ఎ. మాధవరావు, జి. దుర్గా ప్రసాద్ రెడ్డి, టి. సత్యనారాయణ, ఆర్. కోటేశ్వరరావు, ఎన్. నాగేశ్వరరావు, పి. ప్రసాద్, జె. రామ్ మోహన్ రావు, ఎం. పున్నా రావు, జి. శివ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



# రంగారెడ్డి బండ బృందావన్ కాలనీలో సమస్యలకు పరిష్కారం దిశగా అడుగు

**నీలగిరి వార్త ప్రతినిధి (టి. రమేష్ )కుత్బుల్లాపూర్:**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 132 జీడిమెట్ల డివిజన్ పరిధిలోని రంగారెడ్డి బండ, వుడ్స్ ఎంక్లేవ్ సమీపంలోని బృందావన్ కాలనీ లో రోడ్డు మరియు డ్రైనేజీ సమస్యలపై ప్రజలు వినతి చేయగా, స్పందించిన కార్పొరేటర్ తారాచంద్రారెడ్డి  కార్పొరేటర్ నిధుల నుంచి 20 లక్షలు కేటాయించారు.ఈ సందర్భంగా బస్తీ మరియు కాలనీలో స్వయంగా పర్యటించి, రోడ్డు%-%డ్రైనేజీ పనులను వేగంగా పూర్తిచేయాలని జి హెచ్ ఎం సి మరియు వాటర్ వర్క్స్ అధికారులను  బీజేపీ మేడ్చల్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహా రెడ్డికోరారు.ఈ కార్యక్రమం లో జి.నరేందర్ రెడ్డి,శ్రీధర్ రెడ్డి,సంపత్, రాజేందర్, రాజశేఖర్ రెడ్డి,లక్ష్మయ్య,శ్రీనివాస్ రావు,ప్రశాంత్, రంజిత్ రెడ్డి,సుధాకర్ రెడ్డి,ప్రణయ్,శ్రీనివాస్, యూసఫ్,ముంతాజ్, సుక్కమ్మ,సురేందర్ రావు,లక్ష్మణ్ రావు,లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణ క్రిస్టియన్ మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్  కుత్బుల్లాపూర్ నియోజకవర్గ - కోఆర్డినేటర్ గా కల్లోజి రవి కుమార్

**నీలగిరి వార్త ప్రతినిధి (టి. రమేష్ )కుత్బుల్లాపూర్:**

కుత్బుల్లాపూర్  నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి కి తెలంగాణ క్రిస్టియన్ మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్  కుత్బుల్లాపూర్ నియోజకవర్గ  పూర్తిస్థాయి అసెంబ్లీ కోఆర్డినేటర్ గా కల్లోజి రవి కుమార్ గారిని నియమించిన సందర్భంగా నియామక పత్రంతో వారికి ధన్యవాదాలు తెలియజేస్తూ గురువారం బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలవగా హన్మంతన్న శుభాకాంక్షలు తెలియజేశారు .గతంలో ఓన్లీ క్రిస్మస్ సెలబ్రేషన్స్ కి ఉన్న వారిని పూర్తిస్థాయి కోఆర్డినేటర్ గా నియమించడం జరిగింది . అనంతరం రవి  మాట్లాడుతూ నమ్మకంతో ఇంత మంచి బాధ్యత ఇచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, కార్పొరేషన్ చైర్మన్ దీపక్ జాన్ కి, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి కి  హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేసారు.ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు పెరిక శివ , లక్ష్మా రెడ్డి , రషీద్, గణేష్, జలీల్ ఖాన్,  కొలన్ జీవన్ రెడ్డి, పాస్టర్లు  గోడి శేఖర్, దయానిది పాల్గొన్నారు.



# భాగ్యారధి డిగ్రీ కళాశాలలో ఘనంగా పోషణ దినోత్సవం

**నీలగిరి వార్త ప్రతినిధి (టి. రమేష్ )కుత్బుల్లాపూర్:**

భాగ్యారధి డిగ్రీ కళాశాల, సైన్స్ విభాగం ఆధ్వర్యంలో పోషణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా న్యూట్రిషన్ విభాగం విద్యార్థులు వివిధ రకాల పోషకాహార పదార్థాలతో ప్రత్యేక ఫుడ్ స్టాల్స్ ఏర్పాటు చేసి, పోషకాహారం ప్రాముఖ్యతతో పాటు షుగర్, రక్తపోటు, స్థూలకాయం, రక్తహీనత వంటి జీవనశైలి వ్యాధులపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమాన్ని ముఖ్య అతిథులుగా ఆకుల సతీష్ , నేవాలి వెంకట్ రెడ్డి (చైర్మన్, భాగ్యారధి డిగ్రీ కళాశాల), నల్ల జయ శంకర్ గౌడ్ (డైరెక్టర్, భాగ్యారధి డిగ్రీ కళాశాల), ప్రిన్సిపల్ కె. నవీన్ రాజ్ అధికారికంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆకుల సతీష్ గారు మాట్లాడుతూ, నేటి సమాజంలో ఆరోగ్య సమస్యలు పెరుగుతున్న నేపథ్యంలో పోషణపై అవగాహన అత్యంత అవసరమని తెలిపారు. విద్యార్థులు ఇలాంటి కార్యక్రమాల ద్వారా సమాజానికి ఆరోగ్య సందేశం అందించడం అభినందనీయమన్నారు.కళాశాల చైర్మన్ నేవాలి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ, విద్యతో పాటు ఆరోగ్యంపై చైతన్యం కల్పించడమే భాగ్యారధి డిగ్రీ కళాశాల లక్ష్యమని చెప్పారు. న్యూట్రిషన్ విభాగం విద్యార్థులు ఏర్పాటు చేసిన ఫుడ్ స్టాల్స్ ద్వారా పోషకాహారం ప్రాముఖ్యతను స్పష్టంగా తెలియజేశారని, ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో సామాజిక బాధ్యతను పెంపొందిస్తాయని తెలిపారు.డైరెక్టర్ నల్ల జయ శంకర్ గౌడ్ మాట్లాడుతూ, పోషణ అనేది కేవలం ఆహారం మాత్రమే కాకుండా ఆరోగ్యకరమైన జీవనశైలికి పునాదిగా ఉంటుందని అన్నారు. చిన్న వయస్సు నుంచే సరైన ఆహార అలవాట్లు అలవరుచుకుంటే అనేక వ్యాధుల నుంచి రక్షణ పొందవచ్చని చెప్పారు. విద్యార్థులు చేసిన ప్రయత్నం ప్రశంసనీయమని తెలిపారు.ప్రిన్సిపల్ కె.



నవీన్ రాజ్ గారు మాట్లాడుతూ, ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులు పోషణపై శాస్త్రీయ అవగాహనను ప్రజలకు వివరించగలిగారని అన్నారు. అధ్యాపకులు, విద్యార్థుల సమన్వయంతో ఈ కార్యక్రమం విజయవంతమైందని తెలిపారు.ఈ పోషణ దినోత్సవ కార్యక్రమం ద్వారా విద్యార్థులు సమాజానికి ఆరోగ్యకరమైన జీవనశైలి పై చైతన్యం కల్పించారని అతిథులు అభిప్రాయపడ్డారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు కళాశాల యాజమాన్యం తెలిపింది.

# తూతూ మంత్రంగా అక్రమ కట్టడాలపై చర్యలు

## - అక్రమ కట్టడాలకు అధికారుల మరియు కొంతమంది ప్రజా ప్రతినిధుల అండ

## - అక్రమ కట్టడాల పైన లక్షల రూపాయల వ్యాపారం

**నీలగిరి వార్త ప్రతినిధి (టి. రమేష్ )కుత్బుల్లాపూర్:**

బాచుపల్లి మండలం జిహెచ్ఎంసి నిజాంపేట సర్కిల్ పరిధిలో ప్రభుత్వ భూములలో వెలుస్తున్న అక్రమ కట్టడాల పైన కఠిన చర్యలు తీసుకోవాలని నిజాంపేట బిజెపి అధ్యక్షులు బిక్షపతి యాదవ్ ఆధ్వర్యంలో బాచుపల్లి మండలం ఎమ్మార్వో వనితా రెడ్డిని కలిసి వినతిపత్రం సమర్పించడం జరిగింది.ఈ సందర్భంగా బిక్షపతి యాదవ్ మాట్లాడుతూ బాచుపల్లి మండల పరిధిలోని వివిధ సర్వే నెంబర్లలోని ప్రభుత్వ భూములలో అక్రమంగా వెళుతున్న కట్టడాల పైన తూతూ మంత్రంగా చర్యలు తీసుకుని వదిలేయడం ద్వారా రాత్రికి రాత్రి కాలనీలు వెలుస్తూ ఉన్నాయని కొంతమంది పేరు ఉన్న ప్రజాప్రతినిధులు మరి కొంతమందిని అడ్డుపెట్టుకొని అమాయకులైన ప్రజలకు గవర్నమెంట్ భూములలో వెలుస్తున్న ప్లాట్లను వారికి అంటగడుతున్నారని పూర్తిగా నిర్మాణాల అయిన తర్వాత కూల్చి వేయడం ద్వారా అమాయక ప్రజలు నష్టపోతున్నారని స్ప్రింగ్ వ్యాల్యూ, డబుల్ బెడ్ రూమ్, జర్నలిస్ట్ కాలనీ, వద్ద గల ప్రభుత్వములలో రాత్రికి రాత్రే అక్రమ నిర్మాణాలు జరగడమే కాకుండా వాటికి రోడ్లు ఎలక్ట్రిసిటీ మీటర్లు ఎవరి అండదండలతో వస్తు న్నాయో ఎంక్వయిరీ చేయాలని సర్వే నెంబర్ 191 లో ప్రభుత్వ భూమిని కాపాడాలని గతంలో పలుమార్లు హైడ్రా కమిషనర్ రంగనాథ్ గారిని కలిసి వినతి పత్రాల సమర్పిస్తే కొంతవరకు మాత్రమే కంచె వేయడం జరిగిందని అయ్యప్ప స్వామి టెంపుల్ ముందున్న కొండ వెనకాల జరుగుతున్న అక్రమ కట్టడాల పైన చర్యలు ఎందుకు తీసుకోవడం లేదని ప్రభుత్వ భూమిలో అడ్డదారిన బిల్డింగులు కడితే ఆ బిల్డింగ్



లో హైడ్రా ఎందుకు కూల్చి వేయడం లేదని తురకచెరువు రాజధాని సమీప ప్రాంతంలోని ప్రభుత్వ భూములలో , మల్లికార్జున స్వామి టెంపుల్ , గోకరాజు గంగరాజు కాలేజీ రోడ్డు, నిజాంపేట వైకుంఠధామం ఎదురుగా ఉన్న ప్రభుత్వ స్థలాలలో కమర్షియల్ షాపులకు అద్దెలకిచ్చి ప్రైవేటు వ్యక్తులు అద్యలను దండుకుంటున్నారని ఇందిరమ్మ కాలనీలలో బాహాటంగానే జెసిబి లతో చదును చేస్తూ కార్ల పార్కింగ్, కమర్షియల్ షాపులు వెలుస్తున్నాయని ప్రభుత్వ భూములలో షాపులు పెడుతూ డబ్బులను దండుకుంటున్న వారిని ఆపేందుకు ఇలాంటి చర్యలు తీసుకోకపోవడం సిగ్గుచేటని ఈ సందర్భంగా తెలియజేశారు బాచుపల్లి ఎమ్మార్వో వనిత రెడ్డి ప్రభుత్వ భూములను కాపాడడానికి హైడ్రా రంగనాథుని కలిసి కాపాడే విధంగా తగిన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో ఎస్సీ మోర్చా అధికార ప్రతినిధి దాసి నాగరాజు, నిజాంపేట ప్రధాన కార్యదర్శి సచిన్, శ్రీనివాస్ గుప్తా, బిల్డర్ సెల్ కన్వీనర్ పద్మ ప్రసాద్, కార్యదర్శి కౌశిక్ నాయుడు, ఐటీ సెల్ కన్వీనర్ కిషన్, తదితరులు పాల్గొన్నారు.

# టీపీసీసీ అధ్యక్షులు, ఏఐసీసీ ఇంచార్జ్ ల ఆధ్వర్యంలో చేపట్టిన నిరసన కార్యక్రమంలో - మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్

**నీలగిరి వార్త ప్రతినిధి (టి. రమేష్ )కుత్బుల్లాపూర్:**

టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేశ్ కుమార్ గౌడ్ మరియు ఏఐసీసీ ఇంచార్జ్ శ్రీమతి మీనాక్షి నటరాజన్ ల తో కలిసి నిరసన కార్యక్రమంలో  మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ పాల్గొన్నారు.నేషనల్ హెరాల్డ్ కేసు విషయంలో బిజెపి ప్రభుత్వం  సోనియా గాంధీ మరియు శ్రీ రాహుల్ గాంధీ పై మోపిన అపనిందనలకు వ్యతిరేకంగా గురువారం టీపీసీసీ అధ్యక్షులు, ఏఐసీసీ ఇంచార్జ్ ల ఆధ్వర్యంలో చేపట్టిన నిరసన కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్  కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, శ్రేణులతో కలిసి పాల్గొనడం జరిగింది.




# బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కెపి వివేకానంద్  చేతుల మీదుగా

## - "ఎస్.ఎస్.కె. పట్కర్ ఖత్రి సమాజ్ షాపూర్ నగర్"

## - నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ

**నీలగిరి వార్త ప్రతినిధి (టి. రమేష్ )కుత్బుల్లాపూర్:**

పేట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో షాపూర్ నగర్ కు చెందిన "ఎస్.ఎస్.కె పట్కర్ ఖత్రి సమాజ్ షాపూర్ నగర్" కు చెందిన నూతన సంవత్సర క్యాలెండర్ ను బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్  ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఫౌండర్ చైర్మన్ దగుడు ప్రశాంత్, ప్రెసిడెంట్ పవార్ సతీష్ కుమార్, ఉపాధ్యక్షులు గుజరాతి నర్సింగ్, ప్రధాన కార్యదర్శి పవర్ రాకేష్, జాయింట్ సెక్రెటరీ చవాన్ హౌసి విజయ్, కోశాధికారి కోనేరి సాయికిరణ్, ముఖ్య సలహాదారులు గోరక్ మధు, మెంజి అశోక్, బాసుదే కిషన్, ఆకునూరి శివకుమార్, ఎగ్జిక్యూటివ్ సభ్యులు సీతా వెంకటేష్, సీతా రాజేశ్వర్, కోనేరు కార్తీక్  తదితరులు పాల్గొన్నారు.



# ఫైటర్ శివ విడుదల సందర్భంగా హీరో మణి కాంత్ కు తెలుగు ప్రజా టాక్స్ టీం అభినందనలు

శుక్రవారం ప్రేక్షకుల ముందుకు రాబోతున్న ఫైటర్ శివ సినిమా విడుదల సందర్భంగా తెలుగు ప్రజా టాక్స్ టీం  హీరో మణికాంత్ ను ప్రత్యేకంగా కలసి హృదయపూర్వకంగా అభినందించడం జరిగింది. ఈ సందర్భంగా సినిమా ఘన విజయం సాధించాలని, హీరోగా మణికాంత్‌కు ఇది మంచి ఆరంభంగా నిలవాలని శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ అభినందన కార్యక్రమంలో తెలుగు  ప్రజా టాక్స్ టీం నుంచి కన్నికంటి ప్రభాకర్, నరేశ్,  కృష్ణ లు పాల్గొన్నారు. మాదకద్రవ్యాల వల్ల యువత జీవితం ఎలా నాశనం అవుతుందో చూపించే ఈ సినిమా సమాజానికి బలమైన సందేశం ఇవ్వాలని వారు ఆకాంక్షించారు.యూత్‌ఫుల్ కంటెంట్‌తో పాటు సోషల్ అవేర్‌నెస్‌ను ప్రతిబింబించే ఫైటర్ శివ చిత్రం ఇప్పటికే మంచి అంచనాలను ఏర్పరుచుకుంది. ఈ సినిమాతో హీరోగా పరిచయం అవుతున్న మణికాంత్ తన తొలి ప్రయత్నంలోనే ప్రేక్షకుల మనసులు గెలుచుకుంటారని పూర్తి విశ్వాసం వ్యక్తం చేశారు.అలాగే ఈ విలువైన కథను ప్రేక్షకుల ముందుకు తీసుకొచ్చిన నిర్మాతలు రమేష్ ఉన్నము, నర్సింగ్ గౌడ్ ల కు ప్రత్యేక అభినందనలు తెలిపారు. సమాజానికి ఉపయోగపడే కథలను ప్రోత్సహిస్తున్న వారి ప్రయత్నం ప్రశంసనీయం అని 'ఫైటర్ శివ  సినిమా బాక్సాఫీస్ వద్ద ఘన విజయం సాధించాలని, చిత్ర బృందం మొత్తం మరిన్ని విజయాలు అందుకోవాలని తెలుగు ప్రజా టాక్స్ టీం తరపున మనస్ఫూర్తిగా ఆల్ ది వెరీ బెస్ట్ అని తెలియజేశారు.



# ప్రజా సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ కృషి

## - ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు

**నీలగిరి వార్త ప్రతినిధి (టి. రమేష్ )కుత్బుల్లాపూర్:**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ శంభీపూర్ లోని కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన తాజా మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, వివిధ కాలనీల సభ్యులు, మరియు తదితరులు మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ని కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసారు ఈ సందర్భంగా పలు సమస్యలు పరిష్కరించాలని విన్నవించారు. వారు సానుకూలంగా స్పందించి ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని తెలియజేశారు.



# కాంగ్రెస్ పార్టీ అగ్రనేతలు సోనియాగాంధీ, రాహుల్ గాంధి లపై తప్పుడు కేసులు పెడుతున్న బిజెపి ప్రభుత్వం

## - జిల్లా బిజెపి కార్యాలయం వద్ద కాంగ్రెస్ పార్టీ ఆద్వర్యంలో ధర్నా

**నీలగిరి వార్త, సూర్యాపేట:-**

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగాన్ని మార్చడానికి కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు గుడిపాటి నరసయ్య అన్నారు. నేషనల్ హెరాల్డ్ పత్రిక విషయంలో కాంగ్రెస్ పార్టీ అగ్ర నేతలైన సోనియాగాంధీ, రాహుల్ గాంధీ లపై నరేంద్ర మోడి ప్రభుత్వం, ఇడి ద్వారా తప్పుడు కేసులు పెట్టడాన్ని నిరసిస్తూ గురువారం నాడు సూర్యాపేట జిల్లా బిజెపి కార్యాలయం ఎదుట కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు అంజద్ అలి ఆద్వర్యంలో పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షులు గుడిపాటి నర్సయ్య, టిపిసిసి ప్రధాన కార్యదర్శి చకిలం రాజేశ్వరరావు మాట్లాడుతూ నేషనల్ హెరాల్డ్ కేసులో రాహుల్ గాంధీ సోనియాగాంధీ ల ప్రమేయం పై ఎటువంటి ఆధారాలు లేవని గతంలోనే ఢిల్లీ హైకోర్టు స్పష్టంగా తీర్పు ఇచ్చినప్పటికీ మళ్ళీ కేసులు పెట్టడం ద్వారా కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతుందని అన్నారు. బిజెపికి రాజ్యాంగం అన్న, దేశం అన్న గౌరవం లేదని, గాంధీ పేరు వింటేనే బిజెపి భయపడుతుందని,, అందుకే ఉపాధి హామీ పథకానికి మహాత్మా గాంధి పేరు తొలగించారని అన్నారు. నేషనల్ హెరాల్డ్ ను 1938లో అప్పటి కాంగ్రెస్ అధ్యక్షులు జవహర్ లాల్ నెహ్రూ సర్దార్ వల్లభాయ్ పటేల్ ప్రారంభించారని, తర్వాత కాలంలో స్వతంత్రం వచ్చిన తరువాత నేషనల్ హెరాల్డ్ కు నెహ్రూ కుటుంబం నిధులు ఇచ్చి పత్రికలు నడిపించారని ఆయన చెప్పారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని రద్దు చేయడానికి బిజెపి కుట్రలు చేస్తుందని ఆయన చెప్పారు. బిజెపి కులాల మధ్య, మతాల చిచ్చు పెడుతుందని దేశ ప్రజలను




మతం పేరుతో విభజన చేయడానికి ప్రయత్నం చేస్తుందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎలిమినేటి అభినయ్, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు అనురాధ ప్రగడ కిషన్ రావు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ వీరన్న నాయక్, నాయకులు తంగెళ్ల కరుణాకర్ రెడ్డి, అబ్దుల్ రహీం, కుమ్మరికుంట్ల వేణుగోపాల్,, బైరు శైలేందర్, నాగుల వాసు, వేములకొండ పద్మ, అనంతుల యాదగిరి, జహీర్, చిలుముల సునీల్ రెడ్డి, రుద్రంగి రవి, గడ్డం వెంకన్న, అన్నమయ్య రాము, ఆలేటి మాణిక్యం, సాయి నేత, నాగునాయక్ ,రాంబాయమ్మ, దివ్య తదితరులు పాల్గొన్నారు.

# సోమ్లా తండాలో కాంగ్రెస్ పార్టి నాయకునిపై కర్రలతో దాడి

## - తల పలిగి తీవ్ర గాయాలవడంతో హైదరాబాదు కు తరలించిన గ్రామస్తులు

**నీలగిరి వార్త, సూర్యాపేట:-**

నూతన్ కల్ మండలం సోమ్లా తండా పరిధిలోని జాల్ తండాలో కాంగ్రెస్ పార్టీ బలపర్చిన అభ్యర్థి గుగులోతు దీప-శంకర్ నాయక్ అనుచరులపై ఓడిపోయిన అభ్యర్థి గుగులోతు రజిత దేశ్యానాయక్ అనుచరులు దాడి చేయడంతో గుగులోతు విజయ్ అనే వ్యక్తి తలకి తీవ్ర గాయాలైనాయి. భాదితుడిని సూర్యాపేట జనరల్ ఆసుపత్రికి తీసుకెళ్లగా, తలకు కుట్లువేశారు. పరిస్థితి విషమించడంతో హైదరాబాద్ తరలించారు. విజయ్ పై దాడికి కారణమైన తహశిల్దార్ దేశ్యా నాయక్ పై చట్టపరమైన చర్య తీసుకోవాలని గెలిచిన సర్పంచ్ భర్త శంకర్ నాయక్ డిమాండ్ చేశారు.



# తాటికోలు సర్పంచ్ శభాష్ .వి(జయ్)

## - తాటికోల్ సర్పంచ్ చమల విజయ్ 698 ఓట్ల మెజారిటీతో గెలుపు

## - స్థానిక సంస్థలఎన్నికల్లో అత్యధిక మెజారిటీ సాధించిన సర్పంచ్

**దేవరకొండ నీలగిరి వార్త**

ప్రజల కోసం పనిచేసే నాయకున్ని ప్రజలు తప్పక ఓటు వేసి ఆదరించి గుర్తిస్తారన డానికి ఉదాహరణనే తాటికోలు సర్పంచ్ యువకుడు విద్యావంతుడు మేధాసంపన్నుడు చమల విజయ్ గెలుపు. దేవరకొండ మండలంలోని తాటి కోలు గ్రామ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థిగా పోటీచేసి నిన్న జరిగిన ఎన్నికల్లో తన సమీప అభ్యర్థి పై 698 మెజారిటీ సాధించి విజయకేతనం ఎగురవేశారు. సాధారణంగా ఒక వ్యక్తిపై ఇంత ప్రజాభిమానాన్ని చూపించడం అరుదుగా కనిపిస్తుంది. ప్రత్యర్థులు ప్రలోభాలకు గురి చేస్తూ ఓటర్లను తమ వైపుకు తిప్పుకునే ప్రయత్నం చేస్తూ ఎన్నికల్లో ధన బాల కుల బలాలే ప్రావీణ్యంగా జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఒక సామాన్య యువకుడు రెండువేలకు పైచిలుకు ఉన్న ఓటర్లను ఆసంతం సగానికి పైగా ఓటర్లను తన వైపుకు మళ్ళించడంలో విజయం సాధించారు . ప్రజలు నాయకులను ఎప్పుడూ ఎంత మెజారిటీతో ఎలా గెలిపించాలో భారతదేశ స్వాతంత్రం నుండి వస్తుంది. అలాంటిది కేవలం అభ్యర్థి తాను ప్రజలకు ఎలా సహాయ పడతాడో ఎలా సహాయ పడనో ఇకముందు ఎలా సహాయం చేస్తానో అన్న మూడు విషయాలను ప్రజల ముందు ఉంచి అందరి అభిమానాన్ని చూరగొని ఆదర్శంగా నిలిచారు. ఆయన గెలుపును నేడు నియోజకవర్గంలో అన్ని పార్టీలు పునరా ఆలోచనలో పడ్డాయి. ప్రజా అభిమానం ముందు అన్నీ బలాదూర్ అంటూ కేవలం ఒక్కడే సాధించిన మెజారిటీని రేపటి అభివృద్ధి భవిష్యత్తుకు బాటలు వేస్తాయని విద్యావంతులు రాజకీయ నాయకులు మేధావులు విశ్వసిస్తున్నారు. ప్రజలు సైతం శభాష్ (వి)జయ్



అంటున్నారు.

# అదరగొట్టేసిన ఇద్దరు స్నేహితులు( క్లాస్మేట్స్ ) ఉపసర్పంచ్ పదవిని వరించిన క్లాస్మేట్స్ ఇద్దరు,

## - "నర్సింహులగూడెం గ్రామ ఉపసర్పంచ్ గా మొగిలిచర్ల సీతారాములు",

## - "రేపాల గ్రామ ఉపసర్పంచ్ గా తుమ్మ సతీష్"

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: డిసెంబర్ 18**

మునగాల:మండలపరిధిలోని నరసింహులగూడెం, జిల్లా పరిషత్ హై స్కూల్, నందు, చదువుకున్న ఇద్దరు స్నేహితులునరసింహులగూడెం, గ్రామానికి చెందిన మొగిలిచర్ల సీతారాములు, పక్క గ్రామం రేపాల గ్రామానికి చెందిన తుమ్మ సతీష్ ఇద్దరు క్లాస్ మెంట్, డిసెంబర్ 14వ తారీఖున ఆదివారం జరిగిన స్థానిక గ్రామపంచాయతీ సర్పంచ్ ఎన్నికల్లో పక్కపక్క గ్రామాలైన నర్సింహులగూడెం, రేపాల గ్రామంలో ,క్లాస్ మెంట్ ఒకే పార్టీ నుండి ఒకేరోజు గెలుపొంది ఉపసర్పంచ్, పదవిని దక్కించు కున్నారు, ఈసందర్భంగా చిన్ననాటి స్నేహితులు, మొగిలిచర్ల సీతారాములు,తుమ్మ సతీష్, లు మాట్లాడుతూ,గ్రామఅభివృద్ధి లక్ష్యంగా పోటీ చేయడం జరిగిందని జిల్లాలో ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దడానికి శ్రమిస్తామని అన్నారు,రాబోయే రోజుల్లో యువతకు అవకాశాలు కల్పించాలని వారు అన్నారు.



# కోటి రూపాయలతో ఖిలా వరంగల్ ఈద్గా అభివృద్ధి పనులకు

## - శంకుస్థాపన చేసిన మంత్రి కొండ సురేఖ

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

ముస్లింల ప్రార్థన స్థలాల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని అందులో భాగంగా ఖిలా వరంగల్ ఈద్గాను అభివృద్ధి చేస్తున్నట్లు అటవీ పర్యావరణ దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ స్పష్టం చేశారు. అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా గురువారం కోటి రూపాయలతో వరంగల్ తూర్పు నియోజకవర్గం లోని ఖిల వరంగల్ ఈద్గాలో చేపట్టుతున్న అభివృద్ధి పనులను మేయర్ గుండు సుధారాణి, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ చాహత్ బాజు పాయి తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలకు కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి పదాలను అందజేస్తుందని అన్ని మతాలకు సమ ప్రాధాన్యత ఇస్తూ ప్రార్థన స్థలాలను అభివృద్ధి చేస్తున్నట్లు పేర్కొన్నారు. కిల వరంగల్ ఈద్గా చాలా దారుణమైన పరిస్థితిలో ఉండగా 20 సంవత్సరాల క్రితం తాను ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో ముస్లిం సోదరులు ప్రార్థన చేసుకునే విధంగా చేశానని అలాగే ప్రస్తుతం కోటి రూపాయలతో మరింత సుందరంగా తీర్చిదిద్దేందుకు పనులను చేపట్టినట్లు ఆమె వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఈద్గా అధ్యక్షులు, తవక్కల్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు ఎంఏ జబ్బర్,ప్రధాన కార్యదర్శి చాంద్ పాషా, ఉప అధ్యక్షులు అల్లావుద్దీన్ సంజరీ, కార్యదర్శిలు, మీర్జా ఆసన్,



ముకాబీర్, సహాయ కార్యదర్శి, సభ్యులు సాదిక్, యాకూబ్, అష్రఫ్, సలీం, రబ్బాని, ఇబ్రహీం, జాకీర్,ఇతర సభ్యులు, కార్పొరేటర్లు, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎంపీటీసీ, జేడ్పీటీసీ, మున్సిపల్ ఎన్నికలపై త్వరలో నిర్ణయం

## - అందరితో చర్చించి ఓ నిర్ణయానికి వస్తాం

## - ఎన్నికలు సజావుగా నిర్వహించిన అధికారులకు కృతజ్ఞతలు

## - మీడియా సమావేశంలో సిఎం రేవంత్ వెల్లడి

**హైదరాబాద్,డిసెంబర్18 నీలగిరి వార్త**

రాష్ట్రంలో గ్రామ పంచాయతీ ఎన్నికలను ప్రశాంతమైన వాతావరణం లో, ప్రజాస్వామిక బద్ధంగా ఎక్కడా ఎలాంటి లోటుపాట్లు లేకుండా నిర్వహించినందుకు ఎన్నికల యంత్రాంగానికి, అధికారులకు ప్రభుత్వం తరఫున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభినందనలు తెలిపారు. బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లను సాధించడంపై శాసనసభ సమావేశాల్లో చర్చించి అన్ని పార్టీల అభిప్రాయం మేరకు ఎంపీటీసీ, జేడ్పీటీసీ, మున్సిపల్ ఎన్నికలపై నిర్ణయానికి వస్తామని చెప్పారు. రాష్ట్రంలో 12,728 పంచాయతీలకు గాను 12,702 గ్రామ పంచాయతీలకు మూడు విడతల్లో ఎన్నికలు జరగ్గా, ప్రజాస్వామిక బద్ధంగా స్వేచ్ఛాయుత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించడం, ప్రజలు స్వేచ్ఛగా తీర్పును ఇవ్వడం అభినందనీయమని అన్నారు. ఈ ఎన్నికల నిర్వహణలో అధికారులు స్వేచ్ఛగా పనిచేశారని అన్నారు. గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ప్రజా ప్రభుత్వాన్ని ఆశీర్వదించినందుకు ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేశారు.



# పెన్షనర్ల సమస్యలు పరిష్కరించాలి

**నీలగిరి వార్త, సూర్యాపేట:-**

పెన్షనర్ల సమస్యలను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పరిష్కరించాలని రాష్ట్ర రిటైర్డ్ ఉద్యోగుల సంఘం ఉపాధ్యక్షులు సీతారామయ్య అన్నారు. సూర్యపేట జిల్లా కేంద్రంలో గురువారం ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో జాతీయ పెన్షనర్ల దినోత్సవం సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడారు. మొన్నటి ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వానికి పెన్షనర్లు మద్దతు ఇచ్చి అధికారంలోకి రావడానికి సహకరించినప్పటికీ ప్రభుత్వం పెన్షన్ దారుల సమస్యలను పట్టించుకోవడంలేదని తెలిపారు. రిటైర్డ్ ఉద్యోగులందరికీ ఉచిత వైద్య సేవలు అందించాలన్నారు. గత ఏడాది ఉద్యోగ విరమణ చేసిన ఉద్యోగులకు బెనిఫిట్స్ అమలు చేయకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రిటైర్డ్ ఉద్యోగులందరూ సంఘటితంగా ఉండి హక్కులను సాధించుకోవాలని పిలుపునిచ్చారు. రిటైర్డ్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించని పక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ధర్నాలు, రాస్తారోకోలు చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ సమావేశంలో ఆ సంఘం జిల్లా అధ్యక్షులు రాంబాబు, ప్రధాన కార్యదర్శి శ్యాంసుందర్ రెడ్డి, అసోసియేట్ అధ్యక్షులు రవీందర్ రెడ్డి, లక్ష్మీకాంత్ రెడ్డి, ఫైనాన్స్ కార్యదర్శి హమీద్ ఖాన్ తో పాటు పెద్ద ఎత్తున రిటైర్డ్ ఉద్యోగులు పాల్గొన్నారు.



# కొండ భీమనపల్లి సర్పంచును సన్మానించిన మిత్రబృందం

## - సర్పంచ్ కొండ్రెడ్డి శ్రీనును సన్మానించి కేకు కోసి శాలువతో సన్మానం

**దేవరకొండ నీలగిరి వార్త**

ప్రజల కోసం ప్రజల చేత ఎన్నుకోబడి 5 సంవత్సరాలు ప్రజలకు సేవ చేయడానికి నియమితులైన తన స్నేహితుడు కొండ్రెడ్డి శ్రీను సంధ్య ను తన స్నేహితులు సన్మానించి కేకు కోసి శుభాకాంక్షలు తెలియజేసి మరింత ప్రజాదరణ సాధించి తమ స్నేహితుడినికి ప్రజలకు సేవలు చేసే అవకాశం కలిగినందుకు తామంతా సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నట్లు స్నేహితుడు చెరిపెల్లి రాజేష్ అన్నారు. గురువారం దేవరకొండ మండలంలోని కొండ భీమనపల్లి సర్పంచ్ శ్రీను నివాసంలో తనతో పాటు స్నేహితులంతా కలిసి శాలువ ఘనంగా సన్మానించి పూల బోకే అందించి కేకు కోసి శుభాకాంక్షలు తెలియజేశారు. మరింత అభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో చేరిపల్లి రాజేష్, చేరిపల్లి పరమేష్, మారోజు సైదాచారి కటికం ప్రవీణ్ చారి, కాసోజు లక్ష్మణ చారి, కొండ్రెడ్డి రాములు పద్మ,అందుగుల శ్రీకాంత్, ఉడుత సైదులు యాదవ్, ఎర్ర తిరుమలేష్, తదితరులు ఉన్నారు.



# మీడియా పట్ల ప్రభుత్వానికి వివక్ష తగదు

- సమస్యలపై తక్షణ నిర్ణయాలు తీసుకోవాలి
- అక్రిడేషన్ కార్డుల మంజూరులో తగు చర్యలు తీసుకోవాలి
- డి.పి.ఆర్.ఓ ఎమ్.ఏ.గౌస్ కు టిడబ్ల్యూజెఎఫ్ జిల్లా అధ్యక్షులు చక్రవర్తి వినతి

**ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి డిసెంబర్ 18:**

మీడియాను నిర్లక్ష్యం చేయరాదని, అర్హత కలిగిన జర్నలిస్టులకు అక్రిడిటేషన్ కార్డులు సకాలంలో మంజూరు చేయాలని, గతంలో అక్రిడిటేషన్ పొందినవారికి రెన్యూవల్ ప్రక్రియను సులభతరం చేయాలని, తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టిడబ్ల్యూ జెఎఫ్ హెచ్-2843) ఖమ్మం జిల్లా అధ్యక్షులు టి.ఎస్.చక్రవర్తి కోరారు. ఖమ్మం జిల్లా లో పనిచేస్తున్న జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ, టి.డబ్ల్యూ.జె.ఎఫ్ ( హెచ్-2843) ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా పౌర సంబంధాల అధికారి ఎమ్.ఏ.గౌస్ ను మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా టి.ఎస్. చక్రవర్తి మాట్లాడుతూ, ప్రజాస్వామ్యంలో నాలుగో స్థంభంగా ఉన్న జర్నలిస్టులు ప్రభుత్వం ప్రజల మధ్య కీలక వారధిగా పని చేస్తున్నారని తెలిపారు. అయితే అక్రిడిటేషన్, సంక్షేమ పథకాలు, ప్రభుత్వ ప్రకటనల విషయంలో జర్నలిస్టులు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా ప్రభుత్వ ప్రకటనల జారీలో చిన్న, మధ్య, పెద్ద పత్రికల మధ్య ఎలాంటి భేదభావం చూపకూడదని స్పష్టం చేశారు. చిన్న, మధ్యస్థాయి పత్రికలకు, ప్రభుత్వ ప్రకటనల పంపిణీలో న్యాయం చేయాలని, పెండింగ్‌లో ఉన్న ప్రకటన బిల్లులను వెంటనే చెల్లించాలని, డిమాండ్ చేశారు. జర్నలిస్టులకు హెల్త్ కార్డులు పూర్తిస్థాయిలో అమలు చేసి ఆరోగ్య భద్రత కల్పించాలని, విధి నిర్వహణలో మృతి చెందిన జర్నలిస్టుల కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియా, భరోసా చర్యలు అమలయ్యేలా ప్రభుత్వం దృష్టి సారించాలని కోరారు. గతంలో దరఖాస్తు చేసుకుని, పెండింగ్‌లో ఉన్న ఇండిపెండెంట్ జర్నలిస్టుల సైట్‌ను రీఓపెన్ చేసి,



సీనియారిటీ నష్టపోతున్న అర్హత కలిగిన జర్నలిస్టులకు అక్రెడిటేషన్ కమిటీతో సంబంధం లేకుండా ఇండిపెండెంట్ జర్నలిస్టు కార్డులు మంజూరు చేయాలని ప్రత్యేకంగా విజ్ఞప్తి చేశారు. జర్నలిస్టుల సమస్యలపై ప్రభుత్వం, సంబంధిత అధికారులు ఇకనైనా స్పష్టమైన నిర్ణయాలు తీసుకోకపోతే రాష్ట్ర స్థాయిలో ఉద్యమాలకు సిద్ధం కావాల్సి వస్తుందని టిడబ్ల్యూజెఎఫ్ హెచ్చరించింది. ఈ సందర్భంగా జిల్లా పౌర సంబంధాల అధికారి ఎమ్.ఏ. గౌస్ సానుకూలంగా స్పందిస్తూ, జర్నలిస్టుల సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చినట్లు నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడబ్ల్యూజెఎఫ్ ఖమ్మం జిల్లా సెక్రటరీ నానబాల రామకృష్ణ, కోశాధికారి అర్వపల్లి నాగేష్, జిల్లా ఉపాధ్యక్షులు అంతోటి శ్రీనివాస్, మందడపు మనోహర్, వేల్పుల నాగేశ్వర రావు, టీ.బీ.జే.ఏ జిల్లా అధ్యక్షులు వందనపు సామ్రాట్ గుప్తా, కార్యవర్గ సభ్యులు అమరబోయిన ఉపేందర్, కాసోజు శ్రీధర్, కప్పల మధు, కందరబోయిన నాగకృష్ణ, మామిడాల కిరణ్, పొదిలాపు సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలకు మంత్రి పొంగులేటి పరామర్శ

**ఖమ్మం, నీలగిరి వార్త డిసెంబర్ 18:**

తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు యడవల్లి రామిరెడ్డి మృతదేహాన్ని ఖమ్మం నగరంలోని మమత హాస్పిటల్‌లో గురువారం సందర్శించి నివాళులు అర్పించారు. అనంతరం పాలేరు నియోజకవర్గంలోని వారి స్వగ్రామానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్పు తెలిపారు. ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని కరుణగిరి ప్రాంతంలో యూత్ కాంగ్రెస్ నాయకుడు ఏనుగు మహేష్ తండ్రి ఏనుగు రాములు ఇటీవల మృతి చెందడంతో వారి కుటుంబాన్ని మంత్రి పొంగులేటి పరామర్శించారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబాలకు అన్ని విధాలుగా అండగా ఉంటానని హామీ ఇచ్చారు.



# సర్పంచ్ శీలం వెంకటలక్ష్మిని సన్మానిస్తున్న సిపిఎం శ్రేణులు

- నేలకొండపల్లి మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ శీలం వెంకటలక్ష్మికి ఘనసన్మానం

**నీలగిరి వార్త నేలకొండపల్లి మండలం**

ఈ నెల 14వ తేదీన జరిగిన రెండవ విడత గ్రామపంచాయతీ ఎన్నికల్లో నేలకొండపల్లి మేజర్ గ్రామపంచాయతీలో సిపిఐ(ఎం) బలపరిచిన బిఆర్ఎస్ పార్టీ సర్పంచి అభ్యర్థిగా పోటీ చేసి అత్యధిక మెజారిటీతో గెలుపొందిన శీలం వెంకటలక్ష్మిని స్థానిక సిపిఐ(ఎం) కార్యాలయం రావెళ్ళ సత్యనారాయణ భవనంలో శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సిపిఐ(ఎం) మండల కార్యదర్శి కెవి రామిరెడ్డి మాట్లాడుతూ నేలకొండపల్లి మేజర్ గ్రామపంచాయతీ ఎన్నికల్లో సిపిఐ(ఎం), బిఆర్ఎస్ పార్టీలు బలపరిచిన అభ్యర్థి శీలం వెంకటలక్ష్మి ఘన విజయం సాధించడం అభినందనీయమన్నారు. శీలం వెంకటలక్ష్మి గత రెండు దశాబ్దాలకు పైగా నేలకొండపల్లి మేజర్ పంచాయతీలో ప్రజల వెన్నంటే ఉంటూ వారి సమస్యల పరిష్కారం కోసం అనునిత్యం పనిచేసి ప్రజాసేవకురాలుగా ప్రజల మనసు గెలుచుకున్నారన్నారు. నేలకొండపల్లి ఎంపీటీసీగా ఎన్నికై ప్రజలు ఎదుర్కొంటున్న అనేక సమస్యల పరిష్కారానికి కృషి చేశారని ప్రశంసించారు. వారి సేవను గుర్తించి తిరిగి నేలకొండపల్లి గ్రామ సర్పంచిగా సిపిఐ(ఎం) మద్దతుతో గెలుపొందడం సంతోషకరమన్నారు. భవిష్యత్తులో నేలకొండపల్లి గ్రామపం చాయతీ అభివృద్ధిలో పాలకవర్గానికి తమ సంపూర్ణ మద్దతు సహకారం ఉంటుందన్నారు. గ్రామపంచాయతీలో ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలైనా పారిశుధ్యం, అంతర్గత రహదారుల నిర్మాణం, ఎస్సీ బీసీ కాలనీలో సైడ్ డ్రైన్ల నిర్మాణం, మంచినీటి సరఫరా, విద్యుత్ స్తంభాల ఏర్పాటు వంటి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. రాజకీయాలకతీతంగా ప్రజా సంక్షేమ పథకాలను అర్హులందరికీ అందించాలని, గ్రామపంచాయతీ కార్మికులకు ప్రతినెల వేతనాలు చెల్లించాలని అన్నారు. గ్రామ అభివృద్ధిలో ప్రజలందరినీ భాగస్వామ్యం చేసేలా ప్రతి ఒక్కరి సహాయ సహకారాలను తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు ఏటుకూరి రామారావు, రావెళ్ల సుదర్శన్ రావు, పగిడికత్తుల నాగేశ్వరరావు, కె.వి చారి, కూచిపూడి శ్రీదేవి, తెల్లమేకల శేషుబాబు, ఎడవల్లి సైదమ్మ, మున్నంగి లక్ష్మి, ఎస్ కే అబ్దుల్, సామల మల్లికార్జునరావు తదితరులు పాల్గొన్నారు.



# ప్రశాంతంగా ముగిసిన పంచాయతీ ఎన్నికలు

- విధులు సమర్థవంతంగా నిర్వహించిన సిబ్బందికి ప్రత్యేక అభినందనలు
- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

**ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి డిసెంబర్ 18:**



జిల్లా పరిధిలో మూడు విడతల్లో నిర్వహించిన గ్రామ పంచాయతీ ఎన్నికలు ప్రశాంతంగా ముగిసాయని జిల్లా కలె క్టర్ అనుదీప్ దురిశెట్టి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా పరిధిలో 566 గ్రామ పంచాయతీలకు 566 సర్ప ంచ్, 566 ఉప సర్పంచ్, 5168 వార్డు సభ్యులకు సంబంధించి ఎన్నికలు ప్రశా ంతంగా నిర్వహించామని కలెక్టర్ తెలి పారు. ఎన్నికల విధులలో పాల్గొన్న ప్రతి ఒక్కరు పూర్తి స్థాయిలో చిత్తశుద్ధితో సమర్థవంతంగా ఎన్నికలు నిర్వహించారని, ఎక్కడ ఎటువంటి పొరపాట్లు రాకుండా కట్టుదిట్టంగా ఎన్నికలను నిర్వహించిన అధికారులు, సిబ్బందిని ప్రత్యేకంగా అభినందిస్తున్నట్లు కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# ఖమ్మంలో రాష్ట్రస్థాయి బాల్ బ్యాడ్మింటన్ టోర్నీ

- 27, 28 తేదీలలో డే అండ్ నైట్ మ్యాచులు
- టోర్నమెంట్ కన్వీనర్ డాక్టర్ రాధాకృష్ణమూర్తి

**ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి డిసెంబర్ 18:**

తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాల స్థాయిలో డిసెంబర్ 27, 28 తేదీలలో ఖమ్మం సర్దార్ పటేల్ స్టేడియంలో జరిగే బాల్ బ్యాడ్మింటన్ పోటీలను విజయవంతం చేయాలని సర్దార్ పటేల్ స్టేడియం బాల్ బ్యాడ్మింటన్ ప్లేయర్స్ అసోసియేషన్, టోర్నమెంట్ కన్వీనర్ డాక్టర్ రాధాకృష్ణ మూర్తి అన్నారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో గురువారం ఏర్పాటు చేసిన విలే కరుల సమావేశంలో వారు మాట్లా డుతూ ... బాల్ బాడ్మింటన్ లెజెండర్ ప్లేయర్ అండ్ కోచ్ పులి రామస్వామి మెమోరియల్ ఆధ్వర్యంలో, ఖమ్మం జిల్లా బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ సహకారంతో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రెండు రాష్ట్రాల స్థాయి బాల్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్ పోటీలు బిబిఎఫ్ఐ అండ్ రెగ్యులేషన్స్ ప్రకారం డిసెంబర్ 27, 28 (శని, ఆదివారం)లలో స్థానిక సర్దార్ పటేల్ స్టేడియంలో డే అండ్ నైట్ మ్యాచ్ లను నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. రెండు రోజులు పాటు జరిగే బాల్ బ్యాడ్మింటన్ పోటీలలో పాల్గొనే క్రీడాకారులకు ఉచిత భోజన వసతి సదుపాయాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. క్రీడాకారులకు డ్రెస్ కోడ్ తప్పనిసరి అన్నారు. మ్యాచ్ లు లీగ్ అండ్ సూపర్ లీగ్ తరహాలో నిర్వహించడం జరుగుతుందన్నారు. టీముల నమోదుకు డిసెంబర్ 20 చివరి తేదీ అన్నారు. ప్రతి మ్యాచ్ కు 'మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్' అవార్డు ఇవ్వడం జరుగుతుందన్నారు. విజేతలకు మొదటి బహుమతిగా రూ. 30 వేలు, 2వ బహు మతి రూ.25వేలు, 3వ బాహుమతి రూ. 20వేలు, 4వ బహుమతి రూ. 15వేలు, 5వ బహుమతి రూ. 10వేలతో పాటు మెమొంటోలు ఇవ్వడం జరుగుతుందన్నారు. బాల్ బ్యాడ్మింటన్ అభిమానులు, క్రీడాకారులు టోర్నమెంట్ ను విజయవంతం చేయాలని కోరారు. ఈ విలేకరుల సమావేశంలో కో-కన్వీనర్ టి రామ చంద్రరాజు, కో-ఆర్డినేటర్ విజయ్ కలాం, ఇంచార్జ్ డాక్టర్ పులి మధు, ట్రెజరర్ మణిభూషణ చారి, అడ్వైజర్లు శంకర మూర్తి, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ తిరుపతి రెడ్డి, ఆర్గనైజింగ్ మెంబర్స్ బద్రి శ్రీకాంత్, తాజుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.



# అనారోగ్యంతో మరణించిన వ్యాపారి అంచూరి రమేష్ కుటుంబానికి

- ఆర్థిక సాయం అందించిన
- వరంగల్ కూరగాయలు మార్కెట్ వర్తక సంఘం .

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

వరంగల్ జిల్లా కూరగాయల మార్కెట్లో వ్యాపారం చేస్తూ మరణించిన అంచురి రమేష్ కుటుంబ సభ్యులకు మన వరంగల్ జిల్లా కూరగాయల మార్కెట్ వర్తక సంఘం అధ్యక్షుడు జారతి శ్రీనివాస్ ఆధ్వర్యంలో వారికి ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వర్తక సంఘం కార్యదర్శి గులాం సర్వర్ మున్నా, కోశాధికారి మల్లురి బాబురావు, స్థానిక కార్పొరేటర్ చింతాకుల అనిల్ కుమార్, సభ్యులు కాసర్ల రాజు, పొక్కుల రజనీకాంత్, పరుష వీరన్న, బబ్బురి నరేష్, అంచూరి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# పాల ఉత్పత్తులతో తెలంగాణ రాష్ట్రం దేశానికి ఆదర్శంగా నిలవాలి

- రాష్ట్ర డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు
- ప్రణాళికాబద్ధంగా ఇందిరా మహిళా డెయిరీ
- పాడి పశువుల కొనుగోలు ప్రక్రియ పర్యవేక్షణకు ప్రత్యేక అధికారుల నియామకం- ఇందిరా మహిళా డెయిరీపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లతో సమీక్షించిన డిప్యూటీ సిఎం

**ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి డిసెంబర్- 18:**

ఇందిరా మహిళా డెయిరీ ఏర్పాటుకు ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకోవాలని డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క మల్లు తెలిపారు. రాష్ట్ర డిప్యూటీ సీఎం, ఆర్థిక, ఇంధన, ప్రణాళికా శాఖల మంత్రి భట్టి విక్రమార్క మల్లు గురువారం హైదరాబాద్ నుంచి ఇందిరా మహిళా డెయిరీపై సెర్ఫ్ సీఈఓ దివ్య, ఎన్.ఆర్.ఎల్.ఎం. బృందం, ఇతర ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఖమ్మం, వరంగల్ హన్మకొండ జిల్లా కలెక్టర్లతో సమీక్షించారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ ఖమ్మం జిల్లా పరిధిలో ఉన్న పాల కొరతను తగ్గిస్తూ మహిళలు ఆర్థికంగా ఎదిగేలా ఇందిరా మహిళా డెయిరీ పని చేస్తుందని, రాబోయే 3 సంవత్సరాలలో 20 వేల మంది మహిళలు భాగస్వామ్యం అయ్యేలా ఇందిరా మహిళా డైయిరీ ప్రాజెక్టు ప్రణాళికను తయారు చేసామని అన్నారు. ఇందిరా మహిళా డెయిరీ ప్రాజెక్టు కోసం ప్రత్యేకంగా 27 కోట్లు మంజూరు చేయడం జరిగిందని అన్నారు. పాల ఉత్పత్తి, సేకరణ, చిల్లింగ్, సేల్స్, మార్కెటింగ్ రంగాల్లో బాగా పని జరిగేలా నిర్దిష్ట ప్రణాళిక సిద్ధం చేసినట్లు డిప్యూటీ సీఎం తెలిపారు. ఇందిరా మహిళా డెయిరీ ద్వారా మధిర పరిధిలో 200 పాల సేకరణ కేంద్రాలు ఏర్పాటు చేయనున్నట్లు మంత్రి తెలిపారు. ఇందిరా మహిళా డెయిరీ ద్వారా పాలు మాత్రమే కాకుండా పన్నీర్, కోవా, నెయ్యి, స్వీట్స్ వ్యాపారం చేసేలా ప్రణాళిక సిద్ధం చేసినట్లు తెలిపారు. మొదటి సంవత్సరం క్రింద 80 గ్రామాలలో 3200 మహిళలను ఎంపిక చేసి 80 పాల సేకరణ కేంద్రాలు ఏర్పాటు చేస్తామని, రోజుకు 16 వేల లీటర్ల పాల సేకరణ లక్ష్యంగా పెట్టుకున్నామని, 5 వేల లీటర్ల సామర్థ్యంతో చిల్లింగ్ సెంటర్ ఏర్పాటుకు చర్యలు చేపట్టాలని అన్నారు. 4 రిటేల్ కేంద్రాలతో పాలు, పాల ఉత్పత్తుల విక్రయం ప్రారంభించి, క్రమ పద్ధతిలో ఆ సంఖ్యను 10 కు పెంచాలని అన్నారు. లబ్దిదారులకు పాడి పశువుల పంపిణీ ప్రక్రియ వేగవంతం చేయాలని డిప్యూటీ సీఎం తెలిపారు. నాణ్యమైన పశువులను లబ్దిదారుల ఆమోదంతో కొనుగోలు చేయాలని, పాడి పశువుల కొనుగోలుకు ప్రత్యేక అధికారులను కేటాయించాలని అన్నారు. జిల్లాలో ఇప్పటివరకు 125 మంది లబ్ధిదారులకు 2 పాడి పశువుల చొప్పున పంపిణీ చేసామని, రోజుకు ఒక పశువు సరాసరి 6 లీటర్ల మేర పాలు ఇస్తున్నట్టు కలెక్టర్ తెలిపారు. ఈ వీడియో సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి సన్యాసయ్య, ఎస్సి కార్పొరేషన్ ఇడి నవీన్ బాబు, బిసి సంక్షేమ శాఖ అధికారిణి జ్యోతి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణ గ్రూప్-3 ఫలితాలు విడుదల

**హైదరాబాద్,డిసెంబర్18 నీలగిరి వార్త**

తెలంగాణ గ్రూప్-3 అభ్యర్థుల ఫలితాలు గురువారం విడుదల య్యాయి. సెలక్షన్ లిస్ట్‌ను తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ విడుదల చేసింది. గ్రూప్-3కి 1,370 మంది అభ్యర్థులు ఎంపికయ్యారు. గతేడాది నవంబర్ 17, 18 తేదీల్లో జరిగిన గ్రూప్-3 పరీక్ష జరిగిన విషయం తెలిసిందే. జూనియర్ అసిస్టెంట్, ఎల్‌డి స్టెనో, టైపిస్ట్, జూనియర్ స్టెనోగ్రాఫర్ తదితర పోస్టులను భర్తీ చేసేందుకు నిర్వహించిన పరీక్షకు సుమారు 2.5 లక్షల మంది అభ్యర్థులు హాజరయ్యారు.గ్రూప్ 3 పోస్టులకు ఎంపికైన అభ్యర్థుల హాల్ టికెట్ నంబర్లు అధికారిక వెబ్‌సైట్ లో అందుబాటులో ఉంచింది. కోర్టులో ఉన్న పెండింగ్ కేసుల తుది తీర్పుకు లోబడి ఈ ఫలితాల ఎంపిక ఉంటుందని టీజీపీఎస్సీ స్పష్టం చేసింది. ఒక్క ఖాళీని ప్రస్తుతం విత్‌హెల్డ్ లో ఉంచింది కమిషన్. తప్పుడు వివరాలు సమర్పించినట్లు తేలితే ఎంపికను రద్దు చేస్తామని కమిషన్ హెచ్చరించింది. గత ఏడాది నవంబర్ 17, 18 తేదీల్లో గ్రూప్-3 పరీక్షలు జరిగిన విషయం తెలిసిందే.

# గాంధీభవన్లో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న

- వరంగల్ గ్రేటర్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాజనాల శ్రీహరి

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

హైదరాబాద్ గాంధీ భవనంలో ఎరాల్డ్ కేసులో సోనియా గాంధీ రాహుల్ గాంధీ పై బిజెపి కక్ష పూరిత కేసును ఢిల్లీ హైకోర్టు కోటివేయడం జరిగింది తెలంగాణ పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ తక్షణమే నరేందర్ మోడీ సోనియా రాహుల్ గాంధీకి బహిరంగ క్షమాపణ చెప్పాలని తెలంగాణ పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ డిమాండ్ చేశారు గ్రేటర్ వరంగల్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాజనాల శ్రీహరి వరంగల్ జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి పోలేపాక ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



# సామాజికవేత్త బిజెపి సీనియర్ నాయకుడు గురు స్వామి

- కొల్లూరి యోగానంద్ జన్మదినం సందర్భంగా.
- జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన అయ్యప్ప సేవా పరపతి సంఘం సభ్యులు.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

గురువారం వరంగల్ రంగసాయిపేట 42వ డివిజన్ ప్రముఖ సామాజికవేత్త బిజెపి సీనియర్ నాయకుడు రిషి నందు ట్రస్టు వ్యవస్థాపకులు అయ్యప్ప గురుస్వామి అయిన కొల్లూరి యోగానంద్ జన్మదిన సందర్భంగా రామాలయంలో అయ్యప్ప సేవ పరపతి సంఘం సభ్యులు శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో గురుస్వామి కత్తి ఎల్లయ్య గౌడ్, రంజిత్ స్వామి, బొమ్మ గాని సతీష్ స్వామి, రామాలయం అర్చకుడు శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.



# ఖమ్మం జిల్లా ప్రజలకు హృదయపూర్వక ధన్యవాదాలు

- జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్

**ఖమ్మం నీలగిరి వార్త ప్రతినిధి డిసెంబర్ 18:**



గ్రామపంచాయతీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీకి ఘన విజయం అందించిన ఖమ్మం జిల్లా ప్రజలందరికీ నా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈ ఘన విజయానికి కారణమైన పార్టీ తరపున అహర్నిశలు శ్రమించి పని చేసిన ప్రతి నాయకుడు, కార్యకర్త, అభిమానులకు నా ప్రత్యేక అభినందనలు అని అన్నారు. మీ అంకితభావం, నిబద్ధత, కృషి వలననే ఈ ఫలితం సాధ్యమైందని పేర్కొన్నారు ఈ ఎన్నికలలో గెలుపొందిన ప్రతి సర్పంచ్ గారికి నా హృదయపూర్వక శుభాకాంక్షలు. గ్రామాల అభివృద్ధి, ప్రజల సంక్షేమమే లక్ష్యంగా మీరు సమర్థవంతంగా పనిచేస్తారని ఆశిస్తున్నానన్నారు ఈ ఎన్నికల ఫలితాలు నాపై, కాంగ్రెస్ పార్టీపై ప్రజలు ఉంచిన విశ్వాసానికి స్పష్టమైన నిదర్శనం. మీ ఆశయాలను, నమ్మకాన్ని ఎప్పటికీ వమ్ము చేయకుండా ఖమ్మం జిల్లా సమగ్ర అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానని ఈ సందర్భంగా హామీ ఇస్తున్నానని తెలిపారు.

# గ్రామ పంచాయతీ ఎన్నికల్లో విజయం సాధించిన కాంగ్రెస్ సర్పంచ్ లకు,ఉపసర్పంచులకు, వార్డు సభ్యులకు శుభాకాంక్షలు తెలిపిన

- టి.పి.సి.సి,మైనార్టీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రఫీయొద్దీన్.

**నీలగిరి వార్త ఎల్లారెడ్డి ప్రతినిధి**



మూడు విడతలుగా జరిగిన గ్రామ పంచా యతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేసి విజయం సాధించిన సర్పంచులకు శుభాకాంక్షలు ప్రజా పాలనపై ప్రజల నమ్మ కానికి స్థానిక ఎన్నికల ఫలితాలే నిదర్శనం అభివృద్ధి, సంక్షేమాలకే జై కొట్టిన జనం ఈ తీర్పుతో మా బాధ్యత మరింత పెంచిన పల్లె జనం సామాజిక న్యాయం నినాదానికి పట్టం కట్టిన జనం.ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి మద్ద తుగా నిలిచిన జిల్లా ప్రజలకు ప్రత్యేక కృతజ్ఞ తలు తెలియజేశారు. ప్రజల విశ్వాసమే కాంగ్రెస్ పార్టీ బలమని, గ్రామ స్థాయిలో పార్టీకి వచ్చిన ఆదరణ భవిష్యత్తులో మరింత ప్రజాసేవకు ప్రేరణగా నిలుస్తుందని అన్నారు.పార్టీ గెలుపు కోసం అహర్నిశలు శ్రమించి ఈ విజయంలో భాగస్వాములైన, నాయకులు, కార్యకర్తలు, కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల నాయకులకు రఫీయొద్దీన్ హృదయపూర్వక ధన్య వాదాలు తెలిపారు. గ్రామాల అభివృద్ధి, ప్రజల సంక్షేమం కోసం ఎన్నికైన ప్రజాప్రతినిధులు నిబద్ధతతో పనిచేయాలని పిలుపునిచ్చారు.

# గ్రామ స్వరాజ్యానికి కాంగ్రెస్ పునాది - మంత్రి పొంగులేటి

- కొత్తగూడెంలో ఐదు నియోజకవర్గాల ప్రజాప్రతినిధుల అభినందన సభ
- జిల్లాలో 70 శాతం పంచాయతీలు క్లీన్ స్వీప్
- కాంగ్రెస్ శ్రేణుల్లో ఉత్సాహం



**కొత్తగూడెం, నీలగిరి వార్త డిసెంబర్ 18:**

రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ప్రభంజనం సృష్టించిందని, ఇది ఇందిరమ్మ పాలనపై ప్రజలకున్న నమ్మకానికి నిదర్శనమని తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. కొత్తగూడెం నియోజకవర్గం చుంచుపల్లి మండలం విద్యానగర్ కాలనీలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని ఐదు నియోజకవర్గాలకు చెందిన నూతన సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యుల అభినందన సభ గురువారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా గెలుపొందిన 400 మందికి పైగా సర్పంచులను, వేలాది మంది వార్డు సభ్యులను మంత్రి శాలువాలతో సత్కరించి అభినందించారు.సభలో మంత్రి పొంగులేటి మాట్లాడుతూ రాజకీయాల్లో ఏ పార్టీ జెండా ఎగరాలన్నా, ఏ నాయకుడి భవిష్యత్తు మారాలన్నా దానికి గ్రామ స్థాయి కార్యకర్తలే పునాది అని కొనియాడారు. గత పదేళ్లలో మునుపటి ప్రభుత్వం అప్రజాస్వామికంగా, కుట్రలతో వ్యవహరించిందని, కానీ తమ ప్రభుత్వం రాజ్యాంగబద్ధంగా ఎన్నికలు నిర్వహించి గ్రామ స్థాయి నాయకత్వాన్ని బలపరి చిందని పేర్కొన్నారు. "భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 70 శాతానికి పైగా స్థానాల్లో మూడు రంగుల జెండాను రెపరెప లాడించిన ఘనత మీదే" అని ఆయన ప్రజా ప్రతినిధులను ఉద్దేశించి అన్నారు.

**ప్రతిపక్షాలవి మసిపూసి మారేడుకాయ చేసే రాజకీయాలు**

పంచాయతీ ఫలితాలపై ప్రతిపక్షాలు చేస్తున్న విమర్శలను మంత్రి తీవ్రంగా ఖండించారు. ఓటమిని జీర్ణించుకోలేక గులాబీ పార్టీ పత్రికల్లో అంకెల గారడీ చేస్తూ ప్రజలను మసిపూసి మారేడుకాయ చేయాలని చూస్తోందని ఎద్దేవా చేశారు. నిజాయితీగా గ్రామీణ ప్రజలు కాంగ్రెస్ వైపు ఉన్నారని, రాబోయే ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల్లోనూ ఇదే ఫలితం పునరావృతమవుతుందని ధీమా వ్యక్తం చేశారు. ఇటీవల జరిగిన ఉప ఎన్నికల ఫలితమే ప్రభుత్వ పనితీరుకు నిదర్శనమన్నారు.

**కార్యకర్తలకు భరోసా.. 'నేనున్నానంటూ' హామీ**

కొత్తగూడెం నియోజకవర్గంలో మిత్రపక్షం ఎమ్మెల్యే ఉన్నప్పటికీ, కాంగ్రెస్ కార్యకర్తలు ఎవరూ నిరాశ చెందాల్సిన అవసరం లేదని పొంగులేటి స్పష్టం చేశారు. "మీ శీనన్నగా నేను ఉన్నాను.. ఏ ఒక్క కార్యకర్తకు చిన్న నొప్పి తగిలినా అండగా ఉంటా" అని భరోసానిచ్చారు. తృటిలో ఓడిపోయిన అభ్యర్థులను కూడా ఆదుకుంటామని, క్రిస్మస్ పండుగ లోపే ప్రతి నియోజకవర్గంలో విస్తృత స్థాయి సమావేశాలు ఏర్పాటు చేసి గెలిచిన వారిని గౌరవించుకుంటామని ప్రకటించారు.

**హామీల అమలుకు ప్రభుత్వం కట్టుబడి ఉంది**

రాష్ట్ర ఆర్థిక పరిస్థితి క్లిష్టంగా ఉన్నప్పటికీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఇచ్చిన ప్రతి మాటను నిలబెట్టుకుంటామని మంత్రి పునరుద్ఘాటించారు. గడిచిన రెండేళ్లలో చేసిన సంక్షేమ కార్యక్రమాలే ఈ విజయానికి సోపానాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు తోట ప్రసన్న, ఎమ్మెల్యేలు డాక్టర్ తెల్లం వెంకట్రావ్ (భద్రాచలం), పాయం వెంకటేశ్వర్లు (పినపాక), కోరం కనకయ్య (ఇల్లందు), ఆదినారాయణ (అశ్వా రావుపేట), రాంరెడ్డి గోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులు

- రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వర రావు

## ఖమ్మం అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి తుమ్మల

**ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి డిసెంబర్ 18:**

ప్రజల అవసరాలకు అనుగుణంగా ఖమ్మం నగర పరిధిలో అభివృద్ధి పనులు చేపట్టామని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు తెలిపారు. గురువారం ఖమ్మం నగరం 14వ డివిజన్ గోపాలపురం నందు 2 కోట్ల 25 లక్షల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టిన బీటి, సిసి రోడ్లు, డ్రైన్ ల అభివృద్ధి పనులకు, ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ అభిషేక్ అగస్త్య తో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ ఖమ్మం నగరంలో ప్రజలకు అవసరమైన మౌళిక వసతుల కల్పన కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి సంపూర్ణంగా సహకరిస్తున్నారని తెలిపారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన మాట ప్రకారం భూ కబ్జాదారులు, రౌడీలను నగరానికి దూరంగా పెట్టడం జరిగిందని అన్నారు. ప్రస్తుత పాలనలో అక్రమ కేసులు, భూ కబ్జాలు, మట్కా, గంజాయి ఎట్టి పరిస్థితుల్లో ఉండవని మంత్రి స్పష్టం చేశారు. గంజాయి వల్ల మన బిడ్డలు నాశనం అవుతారని, దౌర్భాగ్యులు సంపాదన కోసం చిన్న పిల్లలకు గంజాయి చాక్లెట్లు అలవాటు చేసే దుస్థితి వచ్చిందని, దీనిని నియంత్రించడానికి ప్రజలు సంపూర్ణంగా సహకారం అందించాలని మంత్రి కోరారు. ఖమ్మం నగర అభివృద్ధికి ప్రభుత్వం 50 కోట్ల నిధులు మంజూరు చేసిందని, జనవరి నెలలో మరో 50 కోట్లు ప్రభుత్వం మంజూరు చేసేలా కృషి చేస్తున్నామని మంత్రి తెలిపారు. ప్రజలకు ఉపయోగకరమైన పనులు నగరంలో చేపడు తున్నామని, ఈ పనులను స్థానిక నాయకులు, అధికారులు ప్రత్యేకంగా పర్యవేక్షించి నాణ్యతతో, త్వరితగతిన పూర్తయ్యేలా చూడాలని మంత్రి ఆదేశించారు. గోపాలపురంలో శంకుస్థాపన చేసిన అభివృద్ధి పనులు మూడు నెలల లోగా పూర్తి చేయాలని, అభివృద్ధి పనులు పూర్తి కాని పక్షంలో మరిన్ని నిధులు మంజూరు కావని, చేసే పనిలో కూడా నాణ్యత ప్రమాణాలు పాటించాలని, పది కాలాల పాటు చేసిన పని ప్రజలకు ఉపయోగపడే విధంగా ఉండాలని మంత్రి తెలిపారు. ఖమ్మం నగర జనాభా 5 లక్షలకు చేరిందని, రోజురోజుకు పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా త్రాగునీటి సరఫరా, నూతన డ్రెయిన్ లు,



రోడ్డు సౌకర్యం, పేదలకు ఇండ్లు వంటి అనేక కార్యక్రమాలను చేయాలని, దీనికి ప్రభుత్వం మంజూరు చేస్తున్న నిధులను పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని మంత్రి సూచించారు. డివిజన్ లో చేపట్టిన అభివృద్ధి పనులను వెంట పడి నాణ్యతతో ఎవరు పూర్తి చేయిస్తారో, ప్రజలలో వారికి ప్రాబల్యం పెరుగు తుందని, రాబోయే ఎన్నికల్లో అటువంటి వారు విజయం సాధిస్తారని మంత్రి తెలిపారు. ప్రజల ఇబ్బందులను అధికారులతో సమన్వయం చేసుకుంటూ పరిష్కరించే దిశగా నాయకత్వం పని చేయాలని, రాజకీయాలకతీతంగా ప్రతి ఒక్కరు పని చేయాలని అన్నారు. ప్రజల అవసరాలకు అను గుణంగా అభివృద్ధి కార్యక్రమాలు మంజూరు చేయాలని, రాజకీయంగా ఎటువంటి వివక్ష చూపాల్సిన అవసరం లేదని మంత్రి అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం మున్సిపల్ కమీషనర్ అభిషేక, ఖమ్మం వ్యవసాయ మార్కెట్ చైర్మన్ హనుమంత రావు, కార్పొరేటర్లు, ఖమ్మం ఆర్డీఓ నరసింహా రావు, ఇర్రిగేషన్ ఇఇ అనన్య, ఖమ్మం అర్బన్ మండల తహసీల్దార్ సైదులు, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యం లో - బిజెపి కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమం

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

నేషనల్ హెరాల్డ్ కేసులో భారతీయ జనతా పార్టీ ఉద్దేశపూర్వకంగా ఎఐసిసి నాయకులు సోనియా గాంధీ రాహుల్ గాంధీ పేరు ను చేర్చడంపై బీజేపీ కార్యాలయం ముందు కాంగ్రెస్ పార్టీ చేపట్టిన ఆందోళన ఉధృతంగా మారింది.వరంగల్ జిల్లా భారతీయ జనతా పార్టీ కార్యాలయం ముందు వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అయుబ్ ఆధ్వర్యంలో చేపట్టిన ఆందోళన ఉధృతంగా మారింది. కాంగ్రెస్ చేపట్టిన ఆందోళనతో బిజెపి కార్యాలయానికి వెళ్లే దారి కార్యకర్తలతో నిండిపోవడంతో అటుగా వచ్చిన బిజెపి నాయకుడు రాణా ప్రతాప్ రెడ్డి వాహనాన్ని అడ్డుకోవడంతో బిజెపి కాంగ్రెస్ కార్యకర్తల మధ్య తోపులాట జరిగింది ఇరు వర్గాలను శాంతింప చేసిన పోలీసులు. అనంతరం ధర్నా స్థలానికి చేరుకున్న వర్ధన్నపేట శాసనసభ్యులు నాగరాజు పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి మరియు ఎమ్మెల్సీ బసవరాజు సారయ్య నిసరన స్థలానికి చేరుకోవడంతో కార్యకర్తలు పెద్ద ఎత్తున బిజెపి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. బిజెపి కార్యకర్తపై జరిగిన ఆందోళనను తెలుసుకున్న బిజెపి నాయకులు ఒక్కొక్కరిగా అక్కడికి చేరుకోవడన్నీ గమనించిన పోలీసులు జిల్లా అధ్యక్షులు అయూబ్. ఎమ్మెల్యేలు నాగరాజు రేవూరి ప్రకాష్ రెడ్డి తో పాటు ఎమ్మెల్సీ బస్వరాజ్ సారయ్య ను కాంగ్రెస్ కార్యకర్తలను అరెస్టు చేసి గీసుకొండ పోలీస్ స్టేషన్ తరలించారు. బిజెపి ప్రభుత్వం ఉద్దేశ పూర్వకంగానే హెరాల్డ్ కేసులో సుప్రీంకోర్టు తప్పు పట్టిన సోనియా గాంధీ మరియు రాహుల్ గాంధీ పేర్లను చేర్చడం అన్యాయమని, స్వాతంత్రం పూర్వం నేషనల్ హెరాల్డ్ అనే పత్రికను స్థాపించి దేశ స్వాతంత్రం కోసం పోరాడిన యోధుల గురించి ఆ పత్రికలో ప్రజలకు తెలియజేయడం జరిగిందని. కానీ బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక సోనియా గాంధీ మరియు రాహుల్ గాంధీ పై అక్రమమైన కేసులు పెట్టీ గంటలు తరబడి ఈ. డి ఆఫీస్ లో కూర్చో బెట్టి శూనకాందాం. పొందారు. కానీ నిన్న సుప్రీం కోర్ట్ అక్రమంగా పేరు చేర్చారాణి కొట్టి వేసినారు. ఈ అక్రమ కేసులను పెట్టినా బిజెపి పార్టీ ని నీలధియాలని రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు నిరసన కార్యక్రమం చెప్పాట్టడం జరిగినది బిజెపి మున్ముందు ఇలాంటి తప్పుడు కేసులు పెట్టుకోవడం మానాలని పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి హెచ్చరించినారు అదేవిధంగా నిరసన శాంతియుత వాతావరణం లో తెలపడం కోసం కాంగ్రెస్ పార్టీ నాయకులు శాసనసభ్యులమైన మేము వస్తే



కర్రలతో రాళ్లతో బిజెపి కార్యకర్తలు సిద్ధంగా ఉండడం రౌడీయిజానికి నిదర్శనమని వర్ధన్నపేట శాసనసభ్యులు నాగరాజు తెలపడం జరిగినది ఇది రాజకీయ పార్టీలలో మంచి పరిణామం కాదని వారు తెలిపినారు కార్యక్రమంలో పాల్గొన్న మరొక నేత ఎమ్మెల్సీ బసవరాజ్ మాట్లాడుతూ ఈడీల పేరు ఇలా అక్రమ కేసులు పెట్టి ఆనందపడడం మోడీకి తగు తగదని రానున్న రోజుల్లో మూల్యం చెల్లించుకోక తప్పదని జోష్యం చెప్పినారు ఈ కార్యక్రమంలో నల్లగొండ రమేష్ కొమరా రెడ్డి బాబురావు కార్పొరేటర్ గుండేటి నరేందర్ కార్పొరేటర్ బసవరాజు శ్రీమాన్ పిసిసి కార్యదర్శి సౌజన్య మహిళా అధ్యక్షురాలు నాగపురి నారగోని స్వప్న కరాట ప్రభాకర్ జన్ను రవి వరంగల్ డివిజన్ అధ్యక్షులు జన్ను వివేకు కుసుమ సతీష్ సందీప్ కర్ణాకర్ బొబ్బిలి సూచన రవీందర్ గోరంట్ల రాజు. మాజీ కార్పొరేటర్ జన్ను రవి కాంటెస్టెడ్ కార్పొరేటర్ ప్రవీణ్ . హుద్దూస్ ఆజం 17వ డివిజన్ అధ్యక్షులు సంఘం. మండలం, గీసుకొండ మండల సర్పంచులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మండల అధ్యక్షులు ముఖ్య నాయకులు అందరూ పాల్గొని కార్యక్రమంలో విజయవంతం చేశారు.

Printed, Published and Owned by GUNTOJ VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana. Published at V.M. PUBLICATIONS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana State. Pin:501505, Editor, GUNTOJ VISHNU MURTHY, RNI NO: APTEL/31957/2009:Cell No: 9676549223.

# అక్యుప్రేషర్ సుజోక్ అయస్కాంత వైబ్రేషన్ థెరపీ ఉచిత చికిత్స హెల్త్ క్యాంపు

- మున్నూరు కాపు సత్రం వేములవాడలో జనవరి 1 నుండి 6 వరకు
- శరీరంపై ఒత్తిడి కలిగించి అయస్కాంత పద్ధతుల్లో మందులు లేకుండ జబ్బులకు చికిత్స

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లాలోని వేములవాడలో జనవరి 1 నుండి 6 వరకు వేములవాడ మున్నూరు కాపు నిత్యాన్నదాన సత్ర భవనంలో జరుగు ఉచిత ఆరోగ్య క్యాంప్ లో వ.ముకేష్ చౌదరి అక్యుప్రేషర్లో డిఏటీ గురుప్రీత్ సింగ్ అక్యుప్రెషర్లో డి.ఏటీ పాల్గొని మోకాలి నొప్పులు ఉభకాయం రక్తపోటు మధుమేహం గ్యాస్ - మలబద్ధకం గర్భాశయ నొప్పి వెన్ను కీళ్ళ నొప్పులు దీర్ఘకాలిక తలనొప్పి సయాటికా కంటి ముక్కు గొంతు చెవి సమస్యలు ఎత్తు పెరగడం పక్షవాతం ఫైల్స్ మలవ్యాధి డిప్రెషన్ మానసిక ఒత్తిడి చేతుల్లోపాదాల్లో తిమ్మిరి జలదరింపు వంటి వ్యాధుల నయం కొరకు చికిత్య పూర్తిగా ఉచితంగా చేయుదురు ఇట్టి అవకాశాన్ని అవసరం ఉన్నవారందరు తప్పని సరిగా సకాలంలో చికిత్సను వినియోగించుకోవాలని నిర్వాహకులు డా.కొండ దేవయ్య పటేల్ అధ్యక్షులు రాష్ట్ర మున్నూరు కాపు సంఘం, గౌరవ అధ్యక్షులు రాష్ట్ర బీసీ సాధికారిత సంఘం, పొలాస నరేందర్ అధ్యక్షులు బీసీ సాధికారిత సంఘం ఉమ్మడి కరీంనగర్-ఉత్తర తెలంగాణ,మారం కుమార్ జిల్లా అధికార ప్రతినిధి, ఇల్లందుల వెంకటేష్ పట్టణ బీసీ సాధికారిత సంఘము ప్రధాన కార్యదర్శి కోరారు జబ్బులు ఉన్నవారికి చికిత్స పూర్తిగా ఉచితమని,ఒకే సారి రిజిస్ట్రేషన్ ఫీజు 100 రూపాయలు మాత్రం చెల్లించాలని,వ్యాధులకు మందులు లేకుండా చికిత్స పూర్తిగా ఉచితంగా చేస్తారని,జనవరి 1 నుండి జనవరి 6 వరకు ఉదయం 8.00 గంటలనుండి 2.00 గంటల వరకు సాయంత్రం 4.00 గంటల నుండి రాత్రి 8.00 గంటల వరకు చికిత్స చేస్తారని నిర్వాహకులు కొండ దేవయ్య, పొలాస నరేందర్,మారం కుమార్, ఇల్లందుల వెంకటేష్ లు తెలిపారు.



# ఆలయ విస్తరణ అభివృద్ధి పనులపై ప్రభుత్వవిప్ ఆది శ్రీనివాస్ సమావేశం

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి దేవస్థానంలో కొనసాగుతున్న ఆలయ విస్తరణ, అభివృద్ధి పనులపై ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ సమావేశం దేవస్థానం అతిథి గృహంలో నిర్వహించారు. ప్రధాన ఆలయ రాజగోపురం నిర్మాణం, ఆలయ విస్తరణ పనులు, శ్రీ బద్ది పోచమ్మ ఆలయం నిర్మాణం, రాజగోపుర అభివృద్ధి పనుల పురోగతిపై సంబంధిత అధికారులతో విపులంగా చర్చించారు నిర్మాణ పనులు నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా నిర్ణీత కాలపరిమితిలో పూర్తి చేయాలని అధికారులకు సూచనలు జారీ చేశారు భక్తుల సౌకర్యార్థం చేపడుతున్న నిత్య అన్నదానం భవనం, ఇతర అనుబంధ నిర్మాణాలపై ప్రత్యేక దృష్టి సారించాలని, అలాగే కొత్తగా నిర్మించబడుతున్న భవనాల వద్ద భక్తులకు సరిపడా పార్కింగ్ సౌకర్యాలు కల్పించాలని ఆదేశించారు. నిర్మాణ భద్రత, డిజైన్, సాంకేతిక అంశాలపై నిపుణుల సూచనలు తప్పనిసరిగా అమలు చేయాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో కె. రాము సెక్షనల్ ఇంజనీర్ ఎస్ఈ అర్ అండ్ బి కరీంనగర్ వి.నరసింహ చారి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఈఈ ఆర్ అండ్ బి సిరిసిల్ల శ్రీధర్ రెడ్డి స్ట్రక్చరల్ కన్సల్టెంట్ రవీందర్ రెడ్డి స్పెషల్ ఆఫీసర్ భవన విభాగం ఈఎన్ సీ .డీఈఈ శాంతయ్య అర్అండ్ బి విభాగం భవనాల కాంట్రాక్టర్లు ఈ సమావేశంలో దేవస్థానం ఈవో ఎల్. రమాదేవి, ఈఈ రాజేష్, డీఈలు రఘునందన్, మైపాల్ రెడ్డి, ఏఈఓలు బ్రహ్మన్నగారి శ్రీనివాస్, జి. అశోక్ , ఆలయ సిబ్బంది పాల్గొన్నారు ఆలయ అభివృద్ధి పనులు భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా, సంప్రదాయ శైలిని కాపాడుతూ పూర్తి చేయాలని ఎమ్మెల్యే శ్రీ ఆది శ్రీనివాస్ అధికారులను ఆదేశించారు.







# కాంగ్రెస్ పార్టీలో చేరిన మామిడిపల్లి సర్పంచ్ పన్నాల లక్ష్మారెడ్డి ఉప సర్పంచ్ కాసర్ల పవిత్ర

- కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించిన
- రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం మామిడిపల్లి గ్రామానికి నూతంగా ఎన్నికైన సర్పంచ్ పన్నాల లక్ష్మారెడ్డి,ఉప సర్పంచ్ కాసర్ల పవిత్ర వార్డు సభ్యులు బెదిరే మహిపాల్,కులేరి రవి,నంద్యాడపు రజిత లోకుర్తి శంకర్ లు రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ చేరారు.. ఈ సందర్భంగా వారికి రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు నూతన పాలకవర్గానికి శుభాకాంక్షలు తెలియజేశీ వారిని ఘనంగా సత్కరించారు గ్రామాలతోనే రాష్ట్రం అభివృద్ధి చెందుతోందని తెలిపారు నూతన పాలకవర్గానికి తన వంతు సహాయ సహకారలు అందిస్తామని తెలిపారు.





# పుష్కర ఏర్పాట్లు సమర్థవంతంగా నిర్వహించాలి - కలెక్టర్ కుమార్ దీపక్

**నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి :**

గోదావరి, కృష్ణా పుష్కరాలను పురస్కరించుకొని నది తీర ప్రాంతాలలో భక్తులకు, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్త కుండా సమర్థవంతంగా ఏర్పాట్లు చేయా లని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కలెక్టర్ కార్యాలయం వేదికగా పుష్కరాల నిర్వహణ పై రాష్ట్ర దేవాదాయ శాఖ, ఎర్నెస్ట్ యంగ్ సంస్థ ప్రతినిధులతో వీడియో కాన్ఫరెన్స్ సమావేశం జరిగింది. ఉమ్మడి జిల్లా దేవాదాయ శాఖ అధికారి నవీన్ కుమార్, మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాస్ రావు ఇతర అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ పుష్కరాల నిర్వహణపై రాష్ట్ర అధికారులు పలు సూచనలు చేశారని, ఏర్పాట్లు, సమన్వయ చర్యల పై సమీక్షించారని తెలిపారు. గోదావరి పుష్కరాలు 2027, కృష్ణా పుష్కరాలు%-%2028 లను సురక్షితంగా, సవ్యంగా, భక్తులకు అనుకూలంగా నిర్వహించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ముందస్తు చర్యలు చేపట్టడం జరిగిందని తెలిపారు. ఈ క్రమంలో పుష్కరాల ప్రణాళిక, సమన్వయం, అమలు బాధ్యతలను ఎర్నెస్ట్ అండ్ యంగ్ సంస్థకు అప్పగించినట్లు తెలిపారు. దేవాదాయ శాఖకు అవసరమైన సమగ్ర వివరాలను అందిస్తామని, పుష్కర ఘాట్ల పై క్షేత్ర స్థాయి పరిశీలనలు ఇప్పటికే నిర్వహించామని తెలిపారు. పుష్కరాల ఏర్పాట్లను సమర్థవంతంగా అమలు చేసేందుకు జిల్లా స్థాయిలో చర్యలు చేపట్టడం జరిగిందని, పుష్కరాల ఏర్పాట్లకు సంబంధించి రెవెన్యూ డివిజనల్ అధికారులను, జిల్లా నోడల్ అధికారిగా నియమించడం జరిగిందని తెలిపారు. జిల్లాలో మొత్తం 11 ప్రాంతాల్లో పుష్కర ఘాట్లు ఉన్నాయని, భక్తుల సందర్శన సంఖ్య ఆధారంగా ఈ ఘాట్లను విభజించడం జరిగిందని తెలిపారు. ఆయా ఘాట్ల అభివృద్ధి పనులు, మౌలిక సదుపాయాల కల్పనను పుణ్యక్షేత్రాల అభివృద్ధి, ఆలయాల పునరుద్ధరణ, స్నాన ఘాట్ల అభివృద్ధి, రోడ్లు, త్రాగునీరు, పారిశుధ్యం, విద్యుత్, ఆరోగ్యం, భద్రత వంటి అంశాల పై సంబంధిత శాఖలు సమన్వయంతో పని చేయాలని తెలిపారు.




# మాగి సర్పంచ్ సుమిత్ర శ్రీనివాస్‌కు ఘన సన్మానం

**నీలగిరి వార్త ఎల్లారెడ్డి ప్రతినిధి**

కామారెడ్డి జిల్లాలోని మాగి గ్రామ పంచాయతీకి ఎన్నికైన సర్పంచ్ సుమిత్ర శ్రీనివాస్‌ను, మాజీ జడ్పీటీసీల ఫోరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉమ్మన్నగారి మనోహర్ రెడ్డి శాలువాలతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా మనోహర్ రెడ్డి మాట్లాడుతూప్రజలు ఇచ్చిన బాధ్యతను నిబద్ధతతో నిర్వహిస్తూ గ్రామాభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. సమిష్టి కృషితో మెల్లకుంట తండా గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపించాలని ఆకాంక్షించారు. ఈ సన్మాన కార్యక్రమంలో గ్రామస్తులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# బచ్‌పన్ అప్‌పర్ ప్రైమరీ స్కూల్ విద్యార్థులు అనుభవాత్మక విద్యలో భాగంగా కూరగాయల మార్కెట్‌ను సందర్శించారు

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలో కరస్పాండెంట్ నేదూరి అనిల్ కుమార్ మార్గదర్శకత్వంలో ఉపాధ్యాయుల సహకారంతో నిర్వహించబడింది.ఈ సందర్శన ద్వారా విద్యార్థులు కూరగాయల గురించి, ధరలు మరియు మార్కెట్ కార్యకలాపాలపై ప్రాయోగిక అవగాహన పొందారు కరస్పాండెంట్ ఉపాధ్యాయులు విద్యార్థులు బచ్‌పన్ అప్‌పర్ ప్రైమరీ స్కూల్ పిల్లలు తదితరులు పాల్గొన్నారు.








# సాధారణ పరిశీలకులను శాలువాతో సన్మానించి జ్ఞాపికను అందజేసిన కలెక్టర్

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

గ్రామ పంచాయతీ ఎన్నికల సందర్భంగా జిల్లాకు కేటాయించబడిన సాధారణ పరిశీలకులు సత్యనారాయణరెడ్డి, జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ పర్యవేక్షణలో ఎన్నికలు సజావుగా, ప్రశాంతంగా ముగిశాయి. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ గురువారం తన ఛాంబర్ లో సాధారణ పరిశీలకులను శాలువాతో సన్మానించి జ్ఞాపికను అందజేశారు. ఎన్నికల నిర్వహణలో జిల్లా యంత్రాంగం సమన్వయంతో పని చేయడం వల్ల ఎన్నికలు పారదర్శకంగా, సజావుగా జరిగాయని కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా సాధారణ పరిశీలకులు సత్యనారాయణరెడ్డి జిల్లా అధికారులు, ఎన్నికల సిబ్బందిని అభినందించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లు విక్టర్, మధుమోహన్, మురళీ పాల్గొన్నారు.



# బీసీ సాధికారిత సంఘం ఆధ్వర్యంలో జిల్లాలోని సర్పంచులకు ఘన సన్మానం

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

ఈ నెల 28 న నూతనంగా ఎన్నికైన రాజన్న సిరిసిల్లా జిల్లాలోని సర్పంచులకు ఘన సన్మానం.

**- కొండ దేవయ్య పటేల్ - గౌరవ అధ్యక్షులు - రాష్ట్ర బీసీ సాధికారిత సంఘం - పొలాస నరేందర్ ఇంచార్జీ - బీసీ సాధికారిత సంఘం - ఉత్తర తెలంగాణ జిల్లాలు**

పంచాయతీ ఎన్నికల్లో నూతనంగా ఎన్నికైన రాజన్న సిరిసిల్లా జిల్లాలోని సర్పంచులకు ఈ నెల 28 న ఉదయం 11.00 గంటలకు వేములవాడ బీసీ సాధికారిత సంఘం కార్యాలయంలో ఘనంగా ఆత్మీయ సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని,ఇట్టి సన్మాన కార్యక్రమానికి నూతనంగా ఎన్నికైన గౌరవ సర్పంచులంధరు హాజరై సన్మాన కార్యక్రమంను విజయవంతం చేయగలరని కొండ దేవయ్య పటేల్ రాష్ట్ర బీసీ సాధికారిత సంఘం గౌరవ అధ్యక్షులు, పొలాస నరేందర్ బీసీ సాధికారిత సంఘం ఉత్తర తెలంగాణ జిల్లాల ఇంచార్జీ లు కోరారు.



# కామారెడ్డి మున్సిపల్ పరిధిలో ఎల్ ఓ సి చెక్కు అందజేసిన టిపిసిసి స్టేట్ జనరల్ సెక్రెటరీ

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

కామారెడ్డి మున్సిపల్ పరిధిలో 1వ వార్డు వడ్లూరు గ్రామానికి చెందిన షేక్,వన్నూర్ గత మూడు నెలలుగా గుండె నొప్పితో బాధపడుతున్నాడు ఆ విషయం మాజీ కౌన్సిలర్ మహేష్ కుటుంబానికి టీపీసీసీ స్టేట్ జనరల్ సెక్రెటరీ గడ్డం చంద్రశేఖర్ రెడ్డి దృష్టికి తేవగా వెంటనే స్పందించి ఆపరేషన్ నిమిత్తం కోసం 2,50,000 చెక్ ఎల్ ఓ సి అందజేసిన టిపిసిసి స్టేట్ జనరల్ సెక్రెటరీ గడ్డం చంద్రశేఖర్ రెడ్డి 1వ వార్డ్ మాజీ తాజా కౌన్సిలర్ గడ్డ మీది మహేష్ ఆధ్వర్యంలో లబ్ధిదారులకు చెక్కు పంపిణీ చేయడం జరిగింది., ఈ కార్యక్రమంలో, తాజా మాజీ కౌన్సిలర్,పంపరి శ్రీనివాస్, జూలూరి సుధాకర్, పండు శ్రీకాంత్, ఉన్నారు.



# గర్భిణులు పౌష్టికాహారం తీసుకోవాలి

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి, నీలగిరి వార్త :**

గర్భిణులు పౌష్టికాహారం తీసుకోవాలని రాజంపేట పీహెచ్?సీ వైద్యురాలు విజయ మహాలక్ష్మి పేర్కొన్నారు. రాజంపేట మండల కేంద్రంలో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గురువారం అమ్మఒడి కార్యక్రమం నిర్వహించారు. మండలంలోని నాలుగు ఉపకేంద్రాల నుండి గర్భిణులను ఆశాకార్యకర్తలు తీసుకువచ్చి వారికి రక్త పరీక్షలు, ఎత్తు, బరువు, అధిక రక్తపోటు పరీక్షలు నిర్వహించారు.ప్రభుత్వం అమ్మఒడి కార కార్యక్రమాన్ని చేపడుతోందన్నారు. ఈఅనంతరం వైద్యురాలు మాట్లాడుతూ.. గర్భిణులకు పోషకాహారం అందించడంతో పాటు వారి ఆరోగ్య సంరక్షణ కోసం ప్రభుత్వం అమ్మఒడి కార్యక్రమాన్ని చేపడుతోందన్నారు. ఈ కార్యక్రమం ద్వారా గర్భిణులకు తగు జాగ్రత్తలను వివరిస్తున్నామన్నారు. బిడ్డ ఎదుగుదలకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ఏ సమస్య ఉన్నా వెంటనే గ్రామాల్లో ఉన్న ఆశాకార్యకర్తల ద్వారా వైద్యులను సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్?హెచ్?పీ సంగీత, సూపర్?వైజర్? మహమ్మద్ మంజూర్, స్టాఫ్ నర్స్ ఇందిర, ల్యాబ్ టెక్నీషియన్ సంతోష్, ఏఎన్ఎం, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



# బాధితుల కుటుంబాలను పరామర్శించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపిన నాయకులు

**- బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి**

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లాలోని వేములవాడ నియోజక వర్గంలోని వేములవాడ అర్బన్ మండలం చీర్లవంచ గ్రామ మాజీ ఉప సర్పంచ్ సందనాల శ్రీనివాస్ తండ్రి గారైన సందనాల రాజయ్య మరణించగా, వారి భౌతిక కాయానికి నివాళులర్పించి మరియు వేములవాడ పట్టణంలో మరణించిన"రైకనపాట భూమయ్య" కుటుంబాలను పరామర్శించి, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి మాజీ సర్పంచ్ రంగు రాములు, గ్రామ శాఖ అధ్యక్షుడు లక్ష్మణ్,అంజయ్య, వెంకటేష్, సత్యం, రంగు రాములు, శ్రీనివాస్, నవీన్ రావు, గణేష్, వేణు మాజీ కౌన్సిలర్ నరాల శేఖర్ నీలం శేఖర్, కూరగాయల శేఖర్, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.





# పోలీస్ సేవలు అభినందనీయం - సి.పి అంబర్ కిషోర్ ఝా

**నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి :**

క్రమశిక్షణ, అప్రమత్తతతో సమర్థవంతమైన పోలీస్ బందోబస్తు కారణంగా గ్రామ పంచాయతీ ఎన్నికలు విజయ వంతంగా నిర్వహించడం జరిగిందని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా తెలిపారు. పెద్దపల్లి, మంచిర్యాల జోన్ల పరిధిలో మూడు విడతలుగా జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికలు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పూర్తిగా శాంతియుత వాతావరణంలో ముగిశాయి అని గురువారం ప్రకటన ద్వారా వెల్లడించారు. ఎన్నికల నిర్వహణలో సమర్థవంతమైన మార్గదర్శనం, ప్రోత్సాహం అందించి పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు డీ.సీ.పీ.లు భూక్యా రామ్ రెడ్డి, ఏ. భాస్కర్ ల సారథ్యంలో, అదనపు డీ.సీ.పీ కే.శ్రీనివాస్, స్పెషల్ బ్రాంచ్ ఏ.సీ.పీ.లు నాగేందర్ గౌడ్, జి. కృష్ణ, ఎం. రమేష్, ఆర్.ప్రకాష్, ఆర్. వెంకటేశ్వర్లు, రవి కుమార్, ఏ.ఆర్ ఏ.సీ.పీ ప్రతాప్ ఆధ్వర్యంలో అధికారులు మరియు సిబ్బంది పకడ్బందీగా విధులు నిర్వహిఒంచారని సి.పి తెలిపారు. ఇతర ప్రభుత్వ శాఖల సమన్వయంతో, దూరదృష్టి, సమర్థవంతమైన నాయకత్వం, కట్టుదిట్టమైన పర్యవేక్షణతో ఎన్నికల ప్రక్రియ పూర్తిగా స్వేచ్ఛాయుతంగా, నిష్పాక్షికంగా, శాంతియుతంగా సాగిందని పేర్కొన్నారు. ఎన్నికలకు ముందు సమగ్ర ప్రణాళికలు రూపొందించి, పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ అధికారులకు స్పష్టమైన ఆదేశాలు, మార్గదర్శక సూచనలు ఇవ్వడం ద్వారా ప్రతి పోలింగ్ కేంద్రంలో భద్రతా ఏర్పాట్లు సజావుగా కొనసాగాయని కమిషనర్ వివరించారు. క్షేత్రస్థాయిలో అధికారులతో నిరంతరం సంప్రదింపులు కొనసాగిస్తూ, చిన్న సమస్యలకే ముందస్తు చర్యలు తీసుకోవడం వల్ల ఏవైనా అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిరోధి ంచగలిగామని చెప్పారు. డీ.సీ.పీ.లు స్వయంగా గ్రామాలను సందర్శించి అభ్యర్థులు, ప్రజలకు ఎన్నికల నియమ నిబంధనలు, చేయవలసిన మరియు చేయకూడని అంశాల పై అవగాహన కల్పించారని అన్నారు. నామినేషన్ నుండి ఫలితాల వెల్లడి వరకు ప్రతి దశలో పోలీసులు అత్యంత అప్రమత్తతతో పనిచేశారని తెలిపారు. చలినీ లెక్కచేయకుండా విధి నిర్వహణలో పాల్గొని ప్రజలు తమ ఓటు హక్కును స్వేచ్ఛగా



వినియోగించుకునేలా సహకరించిన ప్రతి పోలీస్ అధికారి మరియు సిబ్బందికి కమిషనర్ హృదయపూర్వక శుభాకాంక్షలు, అభినందనలు తెలిపారు.

# పెండింగ్ డబ్బులు చెల్లిస్తేనే లెప్రసి సర్వే కొనసాగిస్తాం

**- సిఐటియు జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్**

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా వైద్యరంగంలో పనిచేస్తున్న ఆశ వర్కర్లకు గతంలో నిర్వహించిన లెప్రసీ సర్వేకు డబ్బులు చెల్లించకుండా మళ్ళీ సర్వే నిర్వహించాలని అధికారులు ఒత్తిడి చేయడం సరైన నిర్ణయం కాదని డబ్బులు చెల్లిస్తేనే సర్వే కొనసాగిస్తామని తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్ జిల్లా వైద్య అధికారి డి ఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ విద్య మేడం కి సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని ఇవ్వడం జరిగిందిలి ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమాన్ని ఉద్దేశించి సిఐటియు జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్ మాట్లాడుతూ కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా పనిచేస్తున్న ఆశా వర్కర్లకు గతంలో నిర్వహించిన లెప్రసీ డబ్బులు చెల్లించకుండా మళ్లీ సర్వే కొనసాగించాలని అధికారులు ఒత్తిడి చేయడం అధికారులు మాట తప్పడమేనని ఆయన సందర్భంగా అన్నారు.. గత సంవత్సరం నిర్వహించిన లెప్రసీ సర్వేకు ఇప్పటివరకు డబ్బులు చెల్లించకుండా అధికారులు మళ్లీ సర్వే నిర్వ హించాలని పీహెచ్ సి ల వారీగా ఆశాలపై ఒత్తిడి చేయడం సరైన నిర్ణయం కాదని డబ్బులు చెల్లిస్తేనే సర్వే కొనసాగిస్తామని ఆయన అన్నారు. గతంలో అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా డ్యూటీలు నిర్వహిస్తే ఇంతవరకు డబ్బులు చెల్లించకుండా అధికారులు కాలయాపన చేస్తున్నారని ఈ నెలలో 11, 14, 17 తేదీలలో జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో కూడా ఆశ వర్కర్లు విధులు నిర్వహిస్తే ఇప్పటివరకు ఒక రూపాయి చెల్లించలేదని ఆయన అన్నారు.. అదేవిధంగా గతంలో నిర్వహించిన పల్స్ పోలియో డబ్బులు కూడా చెల్లించ లేదని ఆయన అన్నారు. అదేవిధంగా ఏఎన్సి టీబీ టార్గెట్ రద్దు చేయాలని సబ్ సెంటర్లో



ఓపి డ్యూటీలను రద్దు చేసి ప్రతినెల ఆశ బిల్ పేపర్స్ కు సర్వేకు సంబంధించిన సామాగ్రి అధికారులు ఇవ్వాలని ప్రతి నెల ఆశా బిల్ పేపర్స్ అధికారులు ఇవ్వకుండా ఆశలతో తెప్పిస్తున్నారని క్వాలిటీతో కూడిన యూనిఫామ్స్ ఇవ్వాలని ఆశా డే సందర్భంగా ఆశలకు ఇచ్చే వ్యాక్సిన్ను సబ్ సెంటర్లు వారిగా డోర్ డెలివరీ చేయాలని ఆయన సందర్భంగా డిమాండ్ చేశారు. ఇప్ప టికైనా అధికారులు వెంటనే స్పందించి డబ్బులు చెల్లిస్తేనే సర్వే కొనసాగిస్తామని లేదంటే సర్వేను పూర్తిగా బహిష్కరిస్తామని ఈ సందర్భంగా అధికారులకు విన్నవించారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు కీసరి ఇందిరా లతా మంజుల మమత రాజమణి తదితరులు పాల్గొన్నారు.

# లింగంపేట్ అయ్యప్ప ఆలయ నిర్మాణానికి మాజీ ఎమ్మెల్యే భారీ విరాళం

**- రావిగౌడ్ సమక్షంలో రూ. 3 లక్షల చెక్కు అందజేత.**

**నీలగిరి వార్త ఎల్లారెడ్డి ప్రతినిధి**

ఎల్లారెడ్డి నియోజకవర్గం లింగంపేట్ మండల కేంద్రంలో భక్తుల ఆరాధ్య దైవంగా వెలుస్తున్న శబరిమల అయ్యప్ప స్వామి దేవాలయ నిర్మాణ పనులు శరవేగంగా చివరి దశలో కోనసాగుతున్నాయి. ఈ మహత్కార్యానికి అండగా నిలుస్తూ ఎల్లారెడ్డి మాజీ ఎమ్మెల్యే బీ. జనార్దన్ గౌడ్ రూ. 3 లక్షల రూపాయల విరాళాన్ని అందజేశారు.ఆధ్యాత్మిక వేదికపై విరాళం అందజేత గురువారం ఎల్లారెడ్డి పట్టణంలోని శ్రీ సాయిబాబా ఆలయంలో ఆధ్యాత్మిక వాతావరణం మధ్య ఈ కార్యక్రమం జరిగింది. సాయిబాబా ఆలయ ధర్మకర్త, ప్రముఖ ఆధ్యాత్మిక వేత్త రావిగౌడ్ ఈ విరాళం అందజేతలో కీలక భూమిక పోషించారు. జనార్దన్ గౌడ్ స్వయంగా విచ్చేసి, రావిగౌడ్ సమక్షంలో ఆలయ నిర్మాణ కమిటీకి 3 లక్షల రూపాయల చెక్కును అందజేశారు. రావిగౌడ్ చొరవకు ప్రశంసలుఆలయాల అభివృద్ధిలో మరియు సేవా కార్యక్రమాల్లో ఎల్లప్పుడూ ముందుండే రావిగౌడ్, ఈ విరాళం అందజేత కార్యక్రమంలో ప్రధాన ఆకర్షణగా నిలిచారు. లింగంపేట్ అయ్యప్ప ఆలయ నిర్మాణానికి దాతలను ప్రోత్సహించడంలో మరియు కమిటీని సమన్వయ పరచడంలో ఆయన చూపుతున్న చొరవను మాజీ ఎమ్మెల్యే మరియు స్థానికులు కొనియాడారు. భక్తి మార్గంలో రావిగౌడ్ చేస్తున్న కృషి ఆలయ నిర్మాణానికి కొండంత అండగా నిలుస్తోందని ఈ సందర్భంగా భక్తులు చర్చించు కున్నారు.ఏకశిల పదునెట్టాంబడితో అద్భుత నిర్మాణంశబరిమల క్షేత్రాన్ని తలపించేలా లింగంపేట్లో నిర్మిస్తున్న ఈ ఆలయంలో ఏకశిల పదునెట్టాంబడి (18 మెట్లు)



ప్రధాన ఆకర్షణగా నిలవనుంది. ఇంతటి పవిత్రమైన ఆలయ నిర్మాణానికి భారీ ఆర్థిక సాయం అందించిన జనార్దన్ గౌడ్ ని, ఇందుకు సహకరించిన రావిగౌడ్ ని గ్రామస్తులు ఘనంగా సన్మానించారు.

# ఎల్లారెడ్డి అయ్యప్ప ఆలయంలో వైభవంగా గణపతి హెూమం-భక్తిశ్రద్ధలతో పాల్గొన్న భక్తులు

**ఎల్లారెడ్డి, నీలగిరివార్త ప్రతినిధి:**

కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి డివిజన్ కేంద్రంలోని శ్రీశ్రీశ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప దేవాలయం గురువారం ఆధ్యాత్మిక శోభతో విరాజిల్లింది. అయ్యప్ప మహాపడి పూజ వేడుకలను పురస్కరించుకుని, ఆలయ కమిటీ ఆధ్వర్యంలో గణపతి హెూమం అత్యంత వైభవంగా నిర్వహించారు.వేద మంత్రోచ్ఛారణల మధ్య హెూమ క్రతువుఉదయాన్నే ప్రారంభమైన ఈ హెూమ క్రతువును బ్రహ్మణోత్తములు శ్రీనివాస్ రావు గురుస్వామి, ప్రణయ్ పంతులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. గణపతి అనుగ్రహం కోసం, తలపెట్టిన పడి పూజ కార్యక్రమాలు నిర్విఘ్నంగా సాగాలని ఆకాంక్షిస్తూ ప్రత్యేక పూజలు చేశారు. వేద మంత్రాల ఉచ్ఛారణలతో ఆలయ ప్రాంగణం మారుమోగింది.పాల్గొన్న ప్రముఖులుఈ హెూమ కార్యక్రమంలో ఆలయ పూజారి శ్రీనివాస్ గురుస్వామి దంపతులు, ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి రాజేందర్ నాథ్ గురుస్వామి దంపతులు పాల్గొని ప్రత్యేక ఆహుతులు సమర్పించారు. మాలధారణ చేసిన పలువురు అయ్యప్ప స్వాములు కూడా హెూమంలో కూర్చుని భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. పర్యవేక్షణ మరియు ఏర్పాట్లుకార్యక్రమం విజయవంతం కావడానికి ఆలయ కమిటీ అధ్యక్షులు పద్మ శ్రీకాంత్, ఉపాధ్యక్షులు కృష్ణారెడ్డి , సీనియర్ స్వామి ఓరా భీము గుప్తా,ఓరా శ్రీనివాసు గుప్తా దగ్గరుండి ఏర్పాట్లను పర్యవేక్షించారు. పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.



# సింగరేణిలో రక్షణ వారోత్సవాలు

**నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి :**

మందమర్రి ఏరియా వర్క్ షాప్ లో గురువారం రక్షణ వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్. దామోదర్ రావు మాట్లాడుతూ సింగరేణి సంస్థలో పనిచేస్తున్న ప్రతి ఉద్యోగి రక్షణలో భాగస్వామి కావాలని అన్నారు. అధికారులు ఇచ్చిన సేఫ్టీ ఆపరేషన్ ప్రొసీజర్స్ పాటించడం వల్ల ఎటువంటి ప్రమాదాలు జరగకుండా ఉంటాయని, తద్వార సంస్థకి, దేశ భవిష్యత్తుకి మంచి పేరు వస్తుందని అన్నారు. సంస్థ మనుగడ ఉండాలి అంటే వందశాతం పని గంటలను ప్రతి ఉద్యోగి సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఏరియా జనరల్ మేనేజర్ రాధాకృష్ణ మాట్లాడుతూ రక్షణ కోసం ఉద్యోగులు రక్షణ పరికరాలను పనిముట్లను వాడాలని, రక్షణతో కూడిన ఉత్పత్తి సాధించాలని అన్నారు. అందుకు ప్రతి ఒక్కరు తమ వంతు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఓ.టు జి.ఎం జి.ఎల్ ప్రసాద్, ఏ.ఐ.టీ.యూ.సి బ్రాంచ్ సెక్రటరీ సలేంద్ర సత్యనారాయణ, బెల్లంపల్లి రీజినల్ సేఫ్టీ జి.ఎం రఘు కుమార్, ఏరియా రక్షణ అధికారి భూ శంకరయ్య, కె వెల్దారి, జి.దామోదర్, కె నాగేశ్వరరావు, కె.సుధాకర్, జి. నాగసాయి సందీప్, ఎం.బాలాజీ భగవతి జా పాల్గొన్నారు.



# క్రీడలలో ప్రతిభ చాటి మైదానంలో మెరిసిన డా:సామ్యూయెల్ జార్జ్ ఇనిస్టిట్యూట్ అఫ్ ఫార్మాస్యూటికల్ సైన్సెస్

## - (ఎస్ జి ఐపిఎస్ ) విద్యార్థులు





**మార్కాపురం డిసెంబర్ 18**
**నీలగిరి వార్తా ప్రతినిధి**

కర్నూలు మైపర్ ఫార్మసీ కళాశాలలో ఈ నెల 16, 17 తేదీల్లో నిర్వహించిన "స్పోర్ట్స్ ఉద్భావ 2025 : ఆన్ ఉల్టిమేట్ డిస్ప్లే అఫ్ స్పిరిండ్ స్టైల్ " అంతర్ కళాశాల క్రీడోత్స వాల్లో రాష్ట్రంలోని వివిధ కళాశాలల నుండి దాదాపు 44 జట్లు పాల్గొన్నారు. ఈ పోటీల్లోపాల్గొన్న మార్కాపురం డా. సామ్యూయెల్ జార్జ్ ఫార్మసీ కళాశాల విద్యార్థులు కఠిన పోటీల మధ్య అద్భుత ప్రదర్శన కనబరచి క్రికెట్ మరియు వాలీబాల్ విభాగాల్లో రన్నరప్ స్థానాల్లో నిలిచారు. జట్టు సమన్వయం, క్రమశిక్షణ, క్రీడాస్ఫూర్తితో విద్యార్థులు కళాశాలకు మంచి పేరుతీసుకొచ్చారని నిర్వాహకులు అభినందించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డా. డి. ప్రసన్నకుమార్ మాట్లాడుతూ "విద్యతో పాటు క్రీడలు విద్యార్థుల సమగ్ర వ్యక్తిత్వ వికాసానికి ఎంతో అవసరం. ఈ విజయం విద్యార్థుల కృషి, పట్టుదల, జట్టు ఆత్మవిశ్వాసానికి నిదర్శనం. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షిస్తు న్నాను" అని తెలిపారు. కళాశాల డైరెక్టర్ డా. ఆదిమూలపు సతీష్ మాట్లాడుతూ,"క్రీడలు నాయకత్వ లక్షణాలు, క్రమశిక్షణ, ఒత్తిడిని ఎదుర్కొనే శక్తిని పెంపొందిస్తాయి. ఎస్ జి ఐ పి ఎస్ విద్యార్థులు రాష్ట్ర స్థాయి వేదికపై రన్నరప్‌గా నిలవడం గర్వకారణం. విద్యార్థులకు అన్ని విధాలుగా ప్రోత్సాహం అందిస్తాము" అని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొని విజేతలను అభినందించారు.

# విజేతలకు బహుమతులు అందజేస్తున్న టిడిపి నాయకులు

**మంత్రాలయం డిసెంబర్ 18 (నీలగిరి వార్త)**

మంత్రాలయం నియోజకవర్గ కేంద్రంలో మంచాలమ్మ, మారికాంభ దేవర మహోత్సవం సందర్భంగా టీడీపీ ఇంచార్జ్ రాఘవేంద్ర రెడ్డి ఆదేశాలు మేరకు టీడీపీ నాయకులు ఆధ్వర్యంలో వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహించడం జరిగింది. ఈటోర్నిలో చెన్నై కు చెందిన క్రీడాకారులు మొదటి విజేత గా కర్ణాటక లోని గిల్లేసుగూర్ గ్రామానికి చెందిన క్రీడాకారులు రెండవ విజేతగా నిలిచారు. విజేతలకు టీడీపీ టౌన్ ఇంచార్జ్ వరదరాజులు రూ. 20 వేలు, ఎంపీటీసీ వెంకటేష్ లు రూ.10 వేలు చొప్పున ప్రోత్సాహక బహుమతులను అందజేశారు. ఈకార్యక్రమంలో టీడీపీ మండల సెక్రెటరీ కమ్మరి నరసింహులు, రఘు, టైగర్ రఘు, గుడిసె రాజన్న, మద్రి శివ, జగదీష్, టీబీ నరసింహ తదితరులు పాల్గొన్నారు.



# చంద్రబాబు సహకారాన్ని ఎప్పటికీ మరచిపోము కందుల రామిరెడ్డి





**మార్కాపురం, డిసెంబరు 18,**
**నీలగిరి వార్తా ప్రతినిధి**

మార్కాపురాన్ని ప్రత్యేక జిల్లాగా ప్రకటించిన నేపథ్యంలో నియోజకవర్గ వ్యాప్తంగా ప్రజలు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా తర్లుపాడు మండలం బుడ్డపల్లి గ్రామంలో ఎన్డీఏ కూటమి నాయకులు, ప్రజలు, మహిళలు కలిసి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కి మరియు నియోజకవర్గ శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి కి పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నియోజకవర్గ పోల్ మేనేజ్‌మెంట్ క్లస్టర్ ఇంచార్జి కందుల రామిరెడ్డి మాట్లాడుతూ, అత్యంత వెనుకబడిన ఈ ప్రాంతాన్ని జిల్లాగా ప్రకటించాలని ప్రజలు ఎన్నాళ్లుగానో కోరుతున్నారని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో జిల్లాల పునర్విభజన జరిగినప్పటికీ మార్కాపురం ప్రాంతాన్ని వివక్షతో విస్మరించారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీని నిలబెట్టుకుని మార్కాపురాన్ని జిల్లాగా ప్రకటించిన చంద్రబాబు నాయుడు కి ఈ ప్రాంత ప్రజలు ఎప్పటికీ రుణపడి ఉంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఎన్డీఏ నాయకులు, కార్యకర్తలు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆంజినేయ్య స్వామి దేవాలయం కు వంట పాత్రలు విరాళం

**మంత్రాలయం, డిసెంబర్ 18 (నీలగిరి వార్త)**

మంత్రాలయం మండల కేంద్రంలోని ఆంజనేయ స్వామి దేవాలయంకు ఆడిటర్ శంకర్, శ్రీశైలం ట్రస్ట్ బోర్డు మాజీ సభ్యురాలు జంగం సుజాత దాదాపు లక్షన్నర విలువ చేసే వంట సామాగ్రి ని విరాళంగా ఇచ్చారు. గురువారం టీటీడీ మాజీ పాలక మండలి సభ్యులు వై. సీతారామిరెడ్డి చేతుల మీదుగా సామాగ్రి కి ప్రత్యేక పూజలు నిర్వహించి దేవాలయం అర్చకులకు అప్పగించారు. అంతకు ముందు ఆంజినేయ్య స్వామి కి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కలు తీర్చుకున్నారు.వై. సీతారామిరెడ్డి కి దేవాలయం అర్చకులు భీమయ్య, సూరి, భాస్కర్ శాలువ కప్పి తీర్థ ప్రసాదాలను అందజేసి ఆశీర్వాదించారు. అనంతరం ఆడిటర్ శంకర్ స్వామి కుటుంబ సభ్యులు సీతారామిరెడ్డి ని శాలువ కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తెల్లబండ్ల భీమయ్య, గోరుకల్లు కృష్ణ స్వామి, జనార్దన్ రెడ్డి, వీకేసీ రాఘవేంద్ర, చంద్రశేఖర్ గౌడ్, నరసింహయ్య శెట్టి తదితరులు పాల్గొన్నారు.



# పల్స్ పోలియో కార్యక్రమం పై ప్రజలలో చైతన్యం



**మార్కాపురం డిసెంబర్ 18**
**నీలగిరి వార్త ప్రతినిధి.**

తర్లుపాడు మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు డాక్టర్ డి హరీష్ మరియు డాక్టర్ వి. సోని ఆధ్వర్యంలో ఆషా కార్యకర్తలకు ,అంగన్వాడీ కార్యకర్తలకు మరియు సిబ్బందికి పల్స్ పోలియో కార్యక్రమంనకు సంబంధించిన ట్రైనింగ్ ప్రోగ్రాం జరిగింది. డిసెంబర్ 21. జరగబోవు పల్స్ పోలియో ప్రోగ్రాం నందు ఐదు సంవత్సరముల పిల్లల వరకు పోలియోచుక్కలు వేయవలసినదిగా కోరడమైనది.. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ పి. మంత్రు నాయక్ మాట్లాడుతూ 21 డిసెంబర్ న బూత్ ఆక్టివిటి నందు,22, 23 గృహ దర్శనాల సందర్భంగా చేయవలసిన కార్యక్రమంను గురించి సవినయంగా వివరించటం జరిగింది. కార్యక్రమంలోమండల పరిధిలో 26 బూతులు,ఒక మొబైల్ యూనిట్, మరియు రైల్వేస్టేషన్ నందు ట్రాన్సిట్ పాయింట్ ను ఏర్పాటు చేసి మండలంలో మొదటగా గుర్తించిన 2735 మంది పిల్లలను ఈ 26 బూతు లద్వారా పోలియో చుక్కలు అందించటం జరుగుతుంది. మరియు బూత్ ల యందు మిస్ అయిన పిల్లలకు 6345 గృహ దర్శనాల ద్వారా పోలియో వ్యాక్సిన్ అందించటం జరుగుతుంది.. తదనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుండి బస్టాండ్ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించి మానవహారం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ డి. హరీష్ , డాక్టర్ వి. సోని, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ పి. మంత్రు నాయక్ , హెచ్ వి ఏ నాగేశ్వరమ్మా గ, హెల్త్ అసిస్టెంట్ కరీం , ఎం.ఎల్.హెచ్.పి లు,ఆషా కార్యకర్తలు, మరియు అంగన్వాడీ కార్యకర్తలు మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.



# రూ.150 కోట్లతో చక చకా అభివృద్ధి పనులు

## -భీమిలీ ఎమ్మెల్యే గంటా

**విశాఖ/మధురవాడ నీలగిరి వార్త ప్రతినిధి. డిసెంబర్ 18:**

భీమిలి నియోజకవర్గ పరిధిలోని జీవీఎంసీ వార్డుల్లో రూ.150 కోట్లకు పైగా వ్యయంతో అభివృద్ధి పనులు వేగంగా జరుగుతున్నాయని ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు తెలిపారు. గురువారం ఎండాడ, సాగర్ నగర్, రుషికొండ తదితర ప్రాంతాల్లో రూ.7.74 కోట్లతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపన చేశారు.సాగర్ నగర్ ప్రాంతం అభివృద్ధికి రూ.16 కోట్లతో బీచ్ బ్యూటిఫికేషన్, రూ.2.5 కోట్లతో నైట్ ఫుడ్ కోర్టు ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు. రూ.500 కోట్లతో మంచినీటి ప్రాజెక్టు, రూ.465 కోట్లతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు త్వరలోనే ప్రారంభం కానున్నాయన్నారు.ఇటీవల 9 ఐటీ కంపెనీలకు శంకుస్థాపన జరిగిందని, ఇన్ఫోసిస్, యాక్సెంచర్ వంటి సంస్థలు వస్తే సుమారు 2 లక్షల మంది యువతకు ఉపాధి లభిస్తుందని గంటా పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో కాలుష్య నియంత్రణ మండలి సభ్యుడు పంచకర్ల సందీప్, కార్పొరేటర్ లొడగల అప్పారావు, కూటమి నాయకులు పాల్గొన్నారు.



# హుద్ హుద్ కోలనీలో మంచి నీటి కొళాయిలు వేయండి

## - ఎమ్మెల్యే గంటాకు 5,7 వార్డు బీజేపీ అధ్యక్షుడు వినతి పత్రం

**విశాఖ/మధురవాడ**
**నీలగిరి వార్త ప్రతినిధి.**
**డిసెంబర్ 18 :**

గ్రేటర్ విశాఖ రెండవ జోన్ ఐదవ వార్డులో హుద్ హుద్ కాలనీలో మంచినీటి కొళాయిలు మంజూరు చేయాలని జీవీఎంసీ ఐదు, ఏడవ వార్డు బీజేపీ అధ్యక్షుడు ఎండ అప్పారావు భీమిలీ ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావుకు వినతిపత్రం సమర్పించారు. జోన్ 2 కార్యాలయంలో గురువారం నిర్వహించిన స్పెషల్ పిజిఆర్ఎస్ కార్యక్రమంలో భీమిలి ఎమ్మెల్యే గంటా పాల్గొన్నారు. ఐదవ వార్డు స్వతంత్ర నగర్ ఎన్ టి ఆర్ హుద్ హుద్ కోలనీలో మంచినీటి సమస్య తీవ్రతను వివరించారు. కోలనీ లోగల పది బ్లాకుల్లో 324 కుటుంబాలు జీవిస్తున్నాయని,ఇందులో ఐదు బోర్లు ఉన్నాయని, కానీ బోర్లలో వస్తున్న సుద్దనీరు వల్ల కోలనీ వాసులు అనారోగ్యం పాలు అవుతున్నారని అన్నారు. అధికారులకు పలుమార్లు అభ్యర్థించినా సమస్య తీరలేదన్నారు. ప్రభుత్వం తక్షణమే సమస్యను పరిస్కారం చూపి ప్రతీ ఇంటికి త్రాగునీటి కొళాయి ఏర్పాటు చెయ్యాలని, కనీసం వీధి కుళాయిలు అయినా మంజూరు చెయ్యాలని కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు బీజేపీ ప్రధాన కార్యదర్శి పి శివ కుమార్,ఉపాధ్యక్షులు దుర్గా రాము,గొట్టి పల్లి అప్పారావు పాల్గొన్నారు. పరిధిలో కొండవాలు ప్రాంతం అయిన శారద నగర్ కాలనీలో కొండ ఎగువ భాగంలో త్రాగునీటి నిల్వ ట్యాంకు నిర్మాణం చేపట్టాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. కొండ దిగువ ప్రాంతంలో నీటి సంపు నిర్మాణం చేపట్టి అక్కడినుండి నుండి పైపులైన్ ద్వారా ఎగువ భాగంలో ఉన్న త్రాగునీటి నిల్వ ట్యాంకుకు నీటిని



పంపింగ్ చేసి కొండవాలు ప్రాంతాల్లో ఉన్న గృహాలకు త్రాగునీరు అందించాలని గంటాకు అభ్యర్థించారు. అలాగే స్వతంత్రనగర్, మారికవలస,ఓజోన్ వ్యాలీ కాలనీలలో ప్రభుత్వం నిర్మించిన ఎన్టీఆర్ హుదూద్ ఇళ్లకు త్రాగునీరు అందించడానికి పైప్ లైన్లు వేయాలని, స్వతంత్ర నగర్ కాలనీలో త్రాగునీటి పైప్ లైన్ పాడైపోయి తరచూ మరమ్మతుల గురౌతుందని, కొత్త పైపులైన్ వేయవలసిన అవసరం ఉందని తెలిపారు. దీనితో గంటా సంబంధిత అధికారులకు వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర పీసీ సెల్ ప్రధాన కార్యదర్శి మొల్లి లక్ష్మణరావు పాల్గొన్నారు.

# వల్లభనేని వంశీపై మరో కేసు నమోదు

**విజయవాడ,డిసెంబరు18 నీలగిరి వార్త ప్రతినిధి**

వైసీపీ కీలక నేత, గన్నవరం మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీకి ఊహించని షాక్ తగిలింది. మాచవరం పోలీస్ స్టేషన్‌లో వల్లభనేని వంశీపై గురువారం కేసు నమోదైంది. సునీల్ అనే వ్యక్తి ఇచ్చిన ఫిర్యాదుతో వంశీపై కేసు నమోదు చేశారు. 2024లో జులైలో తనపై వంశీ ఆయన అనుచరులు దాడికి పాల్పడినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. వంశీతో సహా మరో ఎనిమిది మందిపై మాచవరం పోలీసులు కేసు నమోదు చేశారు. కాగా, సత్యవర్ధన్‌ను వంశీ అండ్ కో కిడ్నాప్ చేసి దాడి చేశారని పోలీసులు గుర్తించారు. ఈ కేసులో వల్లభనేని వంశీ జైల్లో ఉండి బెయిల్‌పై బయటకు వచ్చిన విషయం తెలిసిందే. 2023లో గన్నవరం తెలుగుదేశం పార్టీ కార్యాలయంపై దాడి జరిగింది. అయితే ఈ దాడిలో ప్రధాన సాక్షిగా సత్యవర్ధన్ ఉన్నారు. ఈ ఘటనలో ఆయన ఇచ్చిన ఫిర్యాదే కీలకంగా మారింది.



# అల్లు అర్జున్ సిస్టర్‌గా మృణాల్ ఠాకూర్?



ఐకాన్ స్టార్ అల్లు అర్జున్, స్టార్ దర్శకుడు అట్లీ కాంబినేషన్‌లో తెరకెక్కబోయే భారీ చిత్రంపై బన్నీ ఫ్యాన్స్‌తో పాటు సినీ ఇండస్ట్రీలోనూ భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ ప్రాజెక్ట్ అనౌన్స్‌మెంట్ వచ్చినప్పటి నుంచే అధికారిక అప్‌డేట్స్ కోసం అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈ క్రమంలో తాజాగా ఈ సినిమాకు సంబంధించిన మరో క్రేజీ టాక్ సోషల్ మీడియాలో హల్‌చల్ చేస్తోంది. ఈ మూవీలో బాలీవుడ్ నటి మృణాల్ ఠాకూర్ కీలక పాత్రలో కనిపించనున్నట్లు ఇప్పటికే వార్తలు వచ్చాయి. అయితే తాజాగా వినిపిస్తున్న సమాచారం ప్రకారం, మృణాల్ ఠాకూర్ ఈ సినిమాలో అల్లు అర్జున్‌కు సిస్టర్ రోల్‌లో నటించబోతున్నారట. ఈ పాత్ర కథలో చాలా కీలకమైనదిగా, బలమైన ఎమోషనల్ టోన్‌తో సాగుతుందని టాక్. అన్న-చె÷-లలెల మధ్య బంధం, భావోద్వేగాలను అట్లీ తన మార్క్ స్టైల్‌లో చూపించబోతున్నాడని, ఈ పాత్ర ప్రేక్షకులను బాగా కనెక్ట్ చేస్తుందని అంటున్నారు. అయితే ఇది అధికారికంగా ధృవీకరించాల్సి ఉంది. నిజంగా మృణాల్ సిస్టర్ రోల్‌లో కనిపిస్తారా? లేక మరో షేడ్స్ ఉన్న క్యారెక్టర్‌లో వస్తారా? అన్నది వేచి చూడాల్సిందే.ఇక ఈ సినిమాకు సంబంధించిన మరో హైలైట్ ఏమిటంటే.. బాలీవుడ్ స్టార్ హీరోయిన్ దీపికా పదుకోణె ఇందులో మెయిన్ హీరోయిన్‌గా నటించనుండగా, జాన్వీ కపూర్ మరో కీలక హీరోయిన్ పాత్రలో కనిపించనుంది. ఒకే సినిమాలో ఇంతమంది స్టార్ హీరోయిన్లు ఉండటం వల్ల ఈ ప్రాజెక్ట్‌పై మరింత క్రేజ్ పెరుగుతోంది.కథ విషయానికి వస్తే.. మాఫియా బ్యాక్‌డ్రాప్‌లో ఓ డాన్ చుట్టూ తిరిగే పవర్‌ఫుల్ కథను అట్లీ సిద్ధం చేశాడట. యాక్షన్, ఎమోషన్, డ్రామా అన్నీ సమపాళ్లలో ఉండేలా స్క్రిప్ట్‌ను రూపొందించినట్టు సమాచారం. అల్లు అర్జున్‌ను ఇప్పటివరకు ఎప్పుడూ చూడని విధంగా, ఒక కొత్త షేడ్స్ ఉన్న పాత్రలో చూపించేందుకు అట్లీ ప్రత్యేక శ్రద్ధ పెట్టినట్టు తెలుస్తోంది. ఈ భారీ ప్రాజెక్ట్‌ను సన్ పిక్చర్స్ బ్యానర్‌పై నిర్మిస్తున్నారు. ప్రొడక్షన్ వ్యాల్యూస్ విషయంలో ఏ మాత్రం రాజీ పడకుండా, హాలీవుడ్ రేంజ్‌లో సినిమాను తెరకెక్కించేందుకు ఎ÷-లాన్ చేస్తున్నారట. అంతేకాదు, ఈ సినిమాలో కొన్ని ప్రత్యేక గెస్ట్ రోల్స్ కూడా ఉండబోతున్నాయని టాక్. వాటి కోసం అట్లీ పలువురు స్టార్ నటులను సంప్రదించనున్నారని సమాచారం. ఆ గెస్ట్ రోల్స్‌లో ఎవరు కనిపిస్తారన్నది మరో ఆసక్తికర అంశంగా మారింది.



# రవితేజ మూవీకి చిరు వాయిస్ ఓవర్

మాస్ మహారాజా రవితేజ హీరోగా ఇటీవల చాలా చిత్రాలు ప్రేక్షకుల ముందుకు వచ్చాయి. అందులో ఏ చిత్రం కూడా పెద్దగా ప్రేక్షకులని అలరించలేకపోయింది. ఇప్పుడు ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌లకు కేరాఫ్ అడ్రస్‌గా నిలిచిన దర్శకుడు కిశోర్ తిరుమల దర్శకత్వంలో చేస్తున్న తాజా చిత్రం 'భర్త మహాశయులకు విజ్ఞప్తి'. ఇప్పటికే ఈ సినిమా అనౌన్స్‌మెంట్ నుంచే ప్రేక్షకుల్లో మంచి ఆసక్తిని రేపుతోంది. ఈ చిత్రంలో రవితేజ సరసన ఆషికా రంగనాథ్, డింపుల్ హయాతి హీరోయిన్లుగా నటిస్తుండగా, ఫుల్ లెంగ్త్ ఎంటర్‌టైన్‌మెంట్‌తో పాటు బలమైన ఎమోషన్ కూడా ఉంటుందని టాక్ వినిపిస్తోంది. తాజా సమాచారం ప్రకారం, ఈ సినిమాలో రవితేజ పాత్రను ప్రత్యేకంగా పరిచయం చేస్తూ మెగాస్టార్ చిరంజీవి తన స్వరంతో వాయిస్ ఓవర్ ఇవ్వబోతున్నారని తెలుస్తోంది. సినిమాలో కీలకమైన సందర్భాల్లో రవితేజ పాత్ర గురించి వచ్చే వాయిస్ ఓవర్‌ను చిరంజీవి చెప్పనున్నారని, ఇది కథకు మరింత వెయిట్ పెంచడమే కాకుండా సినిమాపై బలమైన ముద్ర వేయబోతుందని ఫిల్మ్ నగర్ వర్గాలు చెబుతున్నాయి. చిరంజీవి వాయిస్ ఓవర్ ఉండటం వల్లే సినిమాపై అంచనాలు మరో స్థాయికి చేరుకున్నాయన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. మరోవైపు ఈ చిత్రానికి సంబంధించిన డిజిటల్, శాటిలైట్ హక్కుల డీల్స్ కూడా భారీ ధరకు పూర్తయ్యాయి. ప్రముఖ జీ గ్రూప్ ఈ సినిమా హక్కులను భారీ మొత్తానికి సొంతం చేసుకున్నట్లు సమాచారం. థియేట్రికల్ రిలీజ్ తర్వాత జీ5 ఓటీటీ ఎ÷-లాట్‌ఫామ్‌లో ఈ సినిమా స్ట్రీమింగ్‌కు రానుండగా, శాటిలైట్ ప్రసారాన్ని జీ తెలుగు మరియు జీ సినిమా ఛానల్స్ నిర్వహించనున్నాయి. జీ స్టూడియోస్ సమర్పణలో తెరకెక్కుతున్న ఈ చిత్రానికి భీమ్స్ సిసిరోలియో సంగీతం అందిస్తున్నారు. ఇప్పటికే భీమ్స్ మ్యూజిక్‌పై ఉన్న క్రేజ్‌కు తోడు రవితేజ ఎనర్జీ, కిశోర్ తిరుమల కథనం కలిసి ఈ సినిమాను హిట్ ట్రాక్‌లో నిలబెడతాయనే నమ్మకం వ్యక్తమవుతోంది. ఫ్యామిలీ ఆడియన్స్‌తో పాటు మాస్ ప్రేక్షకులను కూడా ఆకట్టుకునే అంశాలతో 'భర్త మహాశయులకు విజ్ఞప్తి' సిద్ధమవుతోందని, రిలీజ్ దగ్గరపడే కొద్దీ ఈ సినిమాపై అంచనాలు మరింత పెరుగుతున్నాయని ట్రేడ్ వర్గాలు విశ్లేషిస్తున్నాయి.



# హద్దుమీరిన అభిమానం నిధి అగర్వాల్‌కు చేదు అనుభవం

కొన్నిసార్లు అభిమానం హద్దులు దాటితే అది అభిమానంగా కాకుండా వేధింపుగా మారుతుంది. ముఖ్యంగా హీరోయిన్ల విషయంలో కొంతమంది అభిమానుల ప్రవర్తనపై ఇప్పటికే తీవ్ర విమర్శలు వస్తున్నాయి. తాజాగా ప్రభాస్ నటిస్తున్న 'రాజాసాబ్' హీరోయిన్ నిధి అగర్వాల్‌కు ఇలాంటి షాకింగ్ అనుభవమే ఎదురైంది. ఆమెను చుట్టుముట్టిన అభిమానులు తోసేసుకుంటూ హీరోయిన్‌పైకి ఎగబడిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. ప్రభాస్ హీరోగా నటిస్తున్న హారర్ కామెడీ థ్రిల్లర్ 'రాజాసాబ్'లో ముగ్గురు హీరోయిన్లలో నిధి అగర్వాల్ ఒకరు. ఈ చిత్రంలోని 'సహన సహన' పాటను బుధవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా హైదరాబాద్‌లోని లూలూ మాల్‌లో సాంగ్ లాంచ్ ఈవెంట్ నిర్వహించారు. ఈ ఈవెంట్‌కు నిధి అగర్వాల్‌తో పాటు మరో హీరోయిన్ రిధి కుమార్ కూడా హాజరయ్యారు. సాంగ్ లాంచ్ కార్యక్రమానికి భారీగా అభిమానులు తరలివచ్చారు. ఈవెంట్ జరుగుతున్నంతసేపూ స్టేజ్ ముందు గుమిగూడిన అభిమానులు తోసుకుంటూనే కనిపించారు. అయితే ఈవెంట్ ముగిసిన తర్వాత పరిస్థితి మరింత దారుణంగా మారింది. నిధి అగర్వాల్ బయటకు వెళ్లే సమయంలో ఒక్కసారిగా అభిమానులు ఆమెపైకి ఎగబడారు. తోసుకుంటూ ముందుకు రావడం, చేతులు వేయడం వంటి ఘటనలు చోటు చేసుకున్నాయి. సెక్యూరిటీ సిబ్బంది తీవ్రంగా శ్రమించడంతో చివరికి నిధి అగర్వాల్ కారులోకి ఎక్కగలిగింది. కారులో కూర్చోగానే ఆమె 'ఓ మై గాడ్' అంటూ షాక్‌కు గురైన దృశ్యాలు వీడియోల్లో కనిపిస్తున్నాయి. ఇదిలా ఉండగా, ప్రభాస్ నటిస్తున్న 'రాజాసాబ్' సినిమా 2026 సంక్రాంతికి విడుదల కానుంది. జనవరి 9న థియేటర్లలో ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమవుతోంది.